A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS

IN THE

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

BY

SYED MUHAMMAD FAZLULLAH SAHIB BAHADUR, M.A., L.T.,

Ex-Curator, Government Oriental Manuscripts Library, Madras

AND

SRI T. CHANDRASEKHARAN, M.A., L.T.,

Curator, Government Oriental Manuscripts Library, Madras

(*Prepared under the orders of the Government of Madras*)

Volume XI—Medicine

(D. Nos. 2400 to 2481)

PRINTED BY THE SUPERINTENDENT
GOVERNMENT PRESS
MADRAS
1948

INTRODUCTION

This is the 11th Volume in the series of Descriptive Catalogue of Telugu Manuscripts. It is prepared as a continuation of the 10th Volume, both in pagination and plan of work. This volume contains Descriptive Notes on 82 works on Indian Medical Literature, belonging to the Āyurvedic System. Some of them are very important and famous works like Aṣṭāṅga Hṛdayamu (Bāhaṭamu), Vaidyacintāmaṇi, Basavarājīyamu, etc. There are certain works in Sanskrit with word to word meaning. Though many of them are printed from time to time, there are still some books of high value which are yet to be printed. Some of the unpublished works are mentioned below.

Among the Sanskrit books described, some contain very rare information under the heading "Some Medical Specifics and their ingredients," in which the names of the diseases, and their treatment are given.

The medical specifics, their preparations and regulations of diet during treatment are also given in detail.

From these we gather that people used to record useful medical information to serve as a guide, by noting the indigenous specifics for certain diseases, some of the symptoms for the proper diagonosis of the disease and the best method of preparing some of the remedies for them.

There are many books in Telugu on this topic. Some of them are in Colloquial Language and some are written in metric composition.

It seems that it will be a great asset to the Literature of Indigenous System of Indian Medicine if these works are edited and published by some experienced Doctors of Āyurvedic System.

Specimens of Descriptive Notes to some volumes are given below.

Auṣadhayōgamulu, D. No. 2407 : Deals with different medicines and the method of their preparations. Most of the medicines dealt with herein are for increasing vitality.

Kāyacikitsalu, D. No. 2442 : A metrical work describing several valuable medicines. Vīra Kṛṣna is probably the name of the author.

Vaidyacintāmaṇi, D. No. 2458 : This is a Telugu rendering of the work with the same title in Sanskrit by Indrakaṇṭi Vallabhārya. The author of the Telugu version is Dhēnuvakoṇḍa Kēśava Kavi.

Vaidyasāramu (Navanātha Siddha Pradīpika), D. No. 2468 : This is written in metric composition. This work is said to have been written on the lines of the " Siddha Kriyas " written by Navanātha Siddhas. The author is Irlapāṭi Pēraya. The work has been dedicated to Śrī Rāma worshipped at Bhadrādri.

T. CHANDRASEKHARAN,
Curator.

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY,
MADRAS, *dated* 15*th July* 1948.

CONTENTS

Name of the work.	Number.
Aśvacikitsayōgamulu	2400
Aśva Śāstramu	2401
Aśvaparīkṣa	2402
Aṣṭāṅgahṛdayamu (Śārīramu) ..	2403
Do. (with meaning).	2404
Ayurvedōpadēśamu	2405
Āndhracintāmaṇi	2406
Auṣadhayōgamulu	2407 to 2441
Kāyacikitsalu	2442
Gadanigrahamu (Satīkamu) ..	2443
Cikitsāsāra saṅgrahamu (Satīkamu).	2444 2445
Dūtādhyāyamu	2446
Prayōgaratnāvaḷi ṭīka	2447
Prasaṅgaratnākaramu	2448
Basavarājīyamu (Satīkamu) ..	2449
Bālagrahacikitsa	2450 2451
Bāhaṭasāradikamu	2452
Rasapradīpika	2453 to 2456
Vastuguṇapadyamulu	2457
Vaidyacintāmaṇī	2458 2459
Do. (Satīkamu) ..	2460 to 2462
Vaidyanighanṭuvu	2463 2464
Vaidyaviṣayamulu	2465 to 2467
Vaidyasāramu (Navanātha Siddha) Pradīpika.	2468
Vaīdyasāramu	2469 to 2471
Vaidyahāsyamu	2472
Śataślōki	2473
Śālihōtrīyamu	2474
Sahadēvapaśuśāstramu	2475 to 2478
Hayalakṣaṇavilāsamu	2479 to 2481

AUTHOR INDEX

Name of the author.	D. Number.
Aruṇācala Paṇḍita	2469
Dēvulapalli—Vēṅkaṭanarasakavi..	2406
Dhēnuvukoṇḍa—Kēśava Kavi ..	2458
Hējību—Rāmanna	2448
Irlapāṭi—Pēraiya	2468 2470, 2471
Manumañci Bhaṭṭa	2479 to 2481
Muḍumbi Vēṅkaṭācārya	2453 to 2456
Nāraya and Manumañci Bhaṭṭa ..	2474
Nārayamantri	2475 to 2478
Śrīkanṭha Śivapaṇḍita	2447
Sūraya Kavi	2452
Vīrakṛṣṇa	2442

GENERAL INDEX

TO THE

DESCRIPTIVE CATALOGUE OF MANUSCRIPTS

Volume XI

[NOTE.—The names in *italics* are those of the works described in this volume.]

PAGE

Andhracintāmaṇi 2683

Aruṇācalapaṇḍita 2739, 2740

Aṣṭāṅgahṛdayama (*Sarīramu*) .. 2681

Do. (Satīkamu). 2681, 2682

Aśvacikitsayogamulu 2679

Aśvaparīkṣa 2681

Aśvaśāstramu 2680, 2746

Auṣadhayōgamulu .. .. .. 2683 to 2685, 2687 to 2698, 2700 to 2704, 2706 to 2714, 2723, 2731, 2732, 2744

Āyurvēdōpadēśamu 2682

Bāhaṭasārādikamu 2723, 2724

Balagrahacikitsa 2721, 2723

Basavarājīyamu (Satīkamu) .. 2721

Bhadrācala 2737

Bhadrādri .. .., 2736, 2737, 2739

Bhaṭṭaru Narasiṁhācārya .. 2726

Bhēṣajakalpamu 2683

Bhīmamantri 2737

Bhīmanna 2738

Bhīmarājēndra 2738

Cikitsāsārasaṅgrahamu (Satīkamu). 2704, 2706, 2716, 2717, 2732, 2737

Cinamallana 2737

Cinavīranna 2738

Cintāmaṇi 2710, 2711

PAGE

Dēvulapalli—Cinanarasannamantri. 2683

Dhēnuvukoṇḍa—Kēśava Kavi .. 2729

Dūtādhāyamu 2704, 2706, 2718, 2732

Ellāmba 2737

Gadanighramu (Saṭīkamu) .. 2716

Gaṅganārya 2724, 2725

Hayalakṣaṇavilāsamu 2679, 2680, 2743, 2745, 2746

Hējību—Rāmanna 2720, 2721

Indrakanṭi—Vallabhārya 2729

Irlapāḍu 2738

Irlapāṭi—Bhīmaya 2737

Irlapāṭi—Pēraiya 2736, 2739

Kāḷahasti 2737

Kalyāṇa Kārikamu 2746

Kañci 2737

Kāyacikitsalu 2714, 2729

Koṇḍavīḍu 2738

Liṅganāmātyudu 2738

Mājēṭi—Sarvēśaliṅgam 2683, 2695, 2739

Mallana 2737

Mallanāmātya 2737

Mallāripaṇḍita 2724, 2725

Maṇikēśvaramu 2738

Manumañci Bhaṭṭu 2743, 2746

Marla—Veṅkaiya 2718

Muḍumbi Vēdāntācārya 2726

Muḍumbi Veṅkaṭācārya 2726

Nāmaliṅgānu Śāsanamu 2712

Nāraya 2743

Navanātha Siddha 2736

Navanātha Siddhakriyalu .. 2739

PAGE
Navanāthasiddhapradīpika .. 2736
Navanātha Siddhulu 2739
Pāladugupaṭṭaṇa 2737
Pañcakrṣṇapuramu 2742, 2743
Paṭṭisa 2737
Pēraiya—Irlapāti 2737, 2738
Pōrūri—Kēsana 2738
Prasaṅgaratnā Karamu 2719
Prayōgaratnāvaḷi Tīka 2719
Pulichery 2739
Raṅgarāṭchaddassu 2697, 2698
Rasapradīpika 2692, 2693, 2701, 2702, 2710, 2711, 2726, 2727
Ṣaḍrasanighaṇṭuvu 2707, 2708
Sahadēvapaśu Śāstramu 2694, 2695, 2707, 2708, 2744, 2745
Śakunaviṣayamu 2723
Śālihōtrīyamu 2743, 2746
Śata Ślōki 2739, 2742
Śikhinarasimha Śatakamu .. 2739
Simhādri 2680
Śrīkaṇṭha Śivapaṇḍita 2719
Śrīnivāsamantri 2683

PAGE
Sūraya Kavi 2724, 2725
Tirumala 2737
Tiruvaṇṇāmalai 2740
Vaidyacintāmaṇi .. .. .. 2683, 2704, 2706 to 2708, 2728, 2730
Do. (*Satīkamu*) 2731, 2732
Vaidyahāsyamu 2741
Vaidyakalpataru 2724, 2725
Vaidyanighaṇṭuvu 2682, 2732, 2733
Vaidya Sāramu (*Navanāthasiddha*) 2736
pradipika. 2739, 2740
Vaidyaviṣayamulu .. .. .. 2734 to 2736
Vallabhācārya 2683
Vastuguṇapadyamulu 2728
Veṅkaṭanarasa 2683
Vīrakṛṣṇuḍu 2714, 2715
Vīramantri 2737, 2738
Vīrana 2738
Vīranamantri 2738
Vīrappa 2738
Vīraiya 2738

A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS.

VOLUME XI.

MEDICINE.

No. 2400. అశ్వచికిత్సాయోగములు.

AŚVACIKITSĀYŌGAMULU.

Substance, palm-leaf. Size, 17½ × 1½ inches. Pages, 18. Lines, 8 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Begins on fol. 14*b*. The other work herein is 1*a*. Hayalakṣaṇavilāsamu.
Incomplete.
Deals with horses, their diseases and their treatment.

Beginning :

శృంగీఫలత్రయ కటుత్రయకంటకారి, భార్గ్జీ చ పుష్కరజటాలవణాని తేషాం
చూర్ణం పిబేదశిశిరేణ జలేన హిక్కా, శ్వాసాద్యవాతకఫకోఽరుచిపేసితేషు ?

*   *   *   *

గుఱ్ఱాన్ని పట్టే ఆయాలు — చెవి, మెడ, ముంచు, మూర, యీ ఆయాలు పట్టేది.

End :

వాత నేత్రాలు తెల్లనైయుండును. శ్లేష్మ నేత్రాలు . . . . నై నీరు గమ్ముతా వుండును. పైత్య నేత్రం యెఱ్ఱనై రక్తబిందువువలె వుండును జ్వర నేత్రం పచ్చనై కీరపూవ్వులవలె వుండును. మంచి నేత్రాలు తెల్లతామెరపద్మంవలె వుండును. గుఱ్ఱాలకు ఈ లక్షణాల నిదానించి, వ్యాధిలక్షణం నిదానించి, ఔషధాలు కూర్చి పెట్టేది. ఈ ప్రకారాన ఔషధాలు యిస్తేను సకల రోగాలున్ను గుణమవును పచ్చి బియ్యం రెండు అడ్డలు యిగరబెట్టించుకొని దించుకొన్న ఆ క్షణమందే పక్కియాకు కమికెడు కొక్కి అముద్ద ఆవంటకం నట్టుడుమ గుంటచేసి ఆయాకు ముద్ద అందులో పెట్టి వుడికిన వెనక చల్లారనిచ్చి ఆయాకున్ను ఆవంటకమున్ను పిసికి గ్రాసించేది. ఈ ప్రకారం మూన్నాళ్లు చేస్తేను, అతిసారాలు నిలుచును.

పచ్చినల్లేరు వీశెడు, వుడికిన నల్లేరు వీశెడు, వోమం అడ్డెడు, వస తొమ్మిది పలాలు, నూనె శేరు, ఇవి అన్నిన్ని మెత్తగా కొట్టి యిస్తే అశ్వానుకు వాత పైత్యం పురుగులు పడేది, అన్నిన్ని గుణమౌను. ఒక మండలం యియ్యవలెను.

క. ప్రతిఁజూచి వ్రాసినాఁడను, అతిశబ్దలు వ్రాలు చూడనన్నియుఁ దప్పుల్
యతిగణనియమము లెఱుఁగను, మతిమంతులు తప్పు దిద్ది మన్నింపర నా?

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత యొక విధముగనున్నది. తప్పులు చాలఁగలవు. శైథిల్య గ్రంథ పాతములు చాలనున్నవి.

అశ్వస్వరూపమును, వాని రోగస్వరూపమును, దచ్చికిత్సలును, నిందుఁ దెనుఁగున వ్రాయఁబడినవి. అచటనచట, ప్రాచీనాశ్వచికిత్సాయోగ శ్లోకములను గానవచ్చుచున్నవి. కొన్నింటికి టీక గలదు. కొన్నింటికిఁ గానరాదు.

ఇందలి గ్రంథాంతరము.—1a హయలక్షణ విలాసము.

No. 2401. అశ్వశాస్త్రము.

AŚVAŚĀSTRAMU.

Substance, palm-leaf. Size, 14 × 1⅜ inches. Pages, 10. Lines, 4 or 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Incomplete.

Deals with different kinds of horses, their characteristics, etc. The author is not known. The work has been dedicated to God Narasimha worshipped at Simhādri.

Beginning :

శా. శ్రీవాణి అహీశాది సేవితవచ శ్రీకాంత సద్భారతీ
లావణ్యాంగి విధాత రాణి నిను నే లక్ష్యంబుగా నమ్మితిన్
వివేకం బరిపూర్ణ చిత్తమున నీవింపొంది నా జిహ్వపై
రీవిన్నిళ్ళు వసించి యుండు కలకంఠీ చంద్ర బింబాననా.

క. తురగముల నొసల జాడఁగ, బరికింపగ రెండుధ్రువలు ప్రభువుకు శుభముల్
నరనుత విలువగవలయును, సిరివర సింహాద్రి నిలయ శ్రీనరసింహా.

End :

చ. మసవాక యింత లేక శశిమండలిమీద ఽనీలరోమముల్
ఽసవిసనైన నీలమణినిల్చిన జాడ్పున దెల్లజాయతో
మసలిన మేనన వెనుగుమస్తకముం దనరారుచుండగా
దిసరి యనంగఁ బేరగు నధీశ్వర సర్వధనాప హారిద్దియ?

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత యొక విధముగ నున్నది. తప్పులు చాలఁగలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు గుఱ్ఱముల సుళ్లు, రంగు, రూపు గుణదోషములు మున్నగువానిఁగూర్చి చెప్పఁబడినది. గ్రంథకర్త పేరు తెలియదు. సింహాద్రి నృసింహస్వామి కిది యంకితము.

No. 2402. అశ్వపరీక్ష.

AŚVAPARĪKṢA.

Substance, palm-leaf. Size, $12\frac{7}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 4. Lines, 6 or 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Incomplete.

Similar to the work described under D. No. 2401 ante.

(వి-వి.)—

ఆసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు చాలఁగలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు. ఇది డి. నెం 2401 రున వర్ణితమయిన గ్రంథమును బోలినదే.

No. 2403. అష్టాంగహృదయము (శారీరము).

AṢṬĀṄGAHṚDAYAMU (ŚĀRĪRAMU).

Substance, palm-leaf. Size, $18 \times 1\frac{1}{4}$ inches. Pages, 66. Lines, 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Same work as that described under R. No. 1029.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత చిన్నదిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు. ఇది ఆర్. నెం 1029 రున వర్ణితమైనదే.

No. 2404. అష్టాంగహృదయము (సటీకము).

AṢṬĀṄGAHṚDAYAMU (WITH MEANING).

Substance, palm-leaf. Size, $14\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 360. Lines, 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Contains the first seven adhyāyas of Aṣṭāṅgahṛdaya, Nidānasthāna with Telugu meaning.

Beginning :

శ్లో. రోగః పాప్మా జ్వరో వ్యాధి ర్వికారో దుఃఖమామయః ।
యక్ష్మాతంక గదాబాధాశ్శబ్దాః పర్యాయవాచకాః ॥

మనుష్యున్ని పీడించేది కాంగాను రోగమనిపించును. పాపానకు ఫలంకాంగాను పాప్మా అనిపించును. మనుష్యుని తపింపఁజేసేది కాంగాను జ్వరమనిపించును. మనస్సుకు వ్యథను చేసేది కాగాను వ్యాధి అనిపించును. మనసును వికారంచేసేది కాగాను వికారమనిపించును మనసుకు దుఃఖంచేసేది కాగాను దుఃఖమనిపించును. మనుష్యున్ని పీడించేది కాగాను ఆమయమనిపించును. ఉపద్రవాలతోఁ గూడగాను యక్ష్మా అనిపించును. మనుష్యున్ని ఆతంకంపెట్టగాను ఆతంకమని

పించును. మనుష్యున్ని కష్టపడజేసేది కాగాను కద అనిపించును. శరీరమును బాధపెట్టగాను బాధ అనిపించును. ఇవి పర్యాయ వాచకాలు.

End :

అర్శసాం ప్రశమే యత్నమాశు కుర్వీత బుద్ధిమాన్ ।
తాన్యాశు హి గుదం బద్ధ్వా కుర్యుర్బద్ధగుదోదరం ॥

అర్శస్సులయొక్క శాంతియందు యత్నమును వేగిరమే బుద్ధిగలవాడు చేసేది. ఇది కారణాన పట్టుండి ఆయనానేమి అర్శస్సులు వేగిరమే గుదద్వారమును [illegible]బెట్టి కష్టవుదేషువంటి గుదాభ్యంతరమును జేయును.

ఇతి నిదానే సప్తమోఽధ్యాయః.

అథాతోఽతిసారగ్రహణీ నిదానం వ్యాఖ్యాస్యామః

(వి-వి.)—

అసమగ్రము. ప్రాఁతమంచిదిగాదు. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు గలవు.

అష్టాంగహృదయ నిదానస్థానమందలి మొదటి నేడధ్యాయములు మాత్ర మిందుఁగలవు. దానికిఁ దెనుగు టీకయుఁ గలదు.

No. 24[illegible]5. ఆయుర్వేదోపదేశము.

ĀYURVĒDŌPADĒŚAMU.

Substance, palm-leaf. Size, 20 × 1¼ inches. Pages, 15. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Begins on fol. 37*a*. The other work herein is 1*a* Vaidyanighaṇṭuvu.

Incomplete.

Explains the medicinal properties of certain drugs.

Beginning :

మతాంతరం.

శ్లో. ఘృతతుల్యం ఘృతం లోహం లోహపాత్రగతం పచేత్ ।
జీర్ణే ఘృతం సమాదాయ యోగవాహేషు యోజయేత్ ॥

End :

శ్లో. రసం సమూర్ఛితం స్థూలపాత్రమాపూర్య కాంచికైః
ద్వియామం స్వేదయేదేవం రసోత్థాపనహేతవే ।
తత్పా[illegible]తుల్యా యంత్రం రససాద్గుణ్యకారకం॥

(వి-వి.)—

అసమగ్రము. ప్రాఁతముచిదిగాదు. తప్పులు చాలఁగలవు. అతి శిథిలము. గ్రంథ పాతములు గలవు.

ఇది యాద్యంతములులేని గ్రంథము. అభ్రకాదిరస లక్షణములును, మూషాదియంత్ర లక్షణములు నిందుఁ జెప్పఁబడినవి.

ఇందలి గ్రంథాంతరము—1 a వైద్య నిఘంటువు.

No. 2406. ఆంధ్రచింతామణి.

ĀNDHRACINTĀMAṆI.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 133. Lines, 6 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Contains only three Āśvāsās.

Similar to the work described under R. No. 293.

The author states that this is a Telugu version of Vaidyacintāmaṇi by Vallabhā-çārya.

Beginning :

ఆంధ్రచింతామణి అను వైద్యశాస్త్రము.

శా. శ్రీరఁజిల్లగ వెంకటాద్రిశిఖరిన్ శ్రీమంగనాంచారుతో
తోరంపుంజిలిముచ్చటల్గలిపి సంతోషింపగాఁ జేయు స
త్కారుణ్యాంబుధి వేదవేద్యుఁడు జగత్కళ్యాణ సంధాయి యా
శౌరిం గోరి భజింతు నేననిశముల్ సంతోషచిత్తుండనై.

* * *

శా. శ్రీశైలాన్వయవార్ధిచంద్రుని బుధశ్రేష్ఠున్ సువిద్యాఘనున్
శ్రీశప్రాభవు తత్త్వగోష్ఠినిపుణున్ శ్రీవైష్ణవోద్ధారకున్
ధీశు న్వేంకటతాతదేశికసుతుం దేజోనిధిన్ మద్గురు
న్నే శేవింతు ననంతదేశికగురు న్నేకాగ్రచిత్తుండనై.

వ. అని మఱియు భగవద్భాగవత ప్రార్థనంబును స్వాచార్య ప్రణామంబును గావించి తత్ప్రసాదంబు వడసి వేదవేద్యుండైన వైద్యనారాయణునకు నంజలి గావించి తదభిమతానుసారంబుగా మున్ను శ్రీవత్సగోత్రజుండైన వల్లభాచార్యవిరచితంబైన చింతామణియను వైద్యశాస్త్రంబు సకలజనంబులకు ప్రకటంబగునట్లు మఱుంగు తెఱంగు లెఱుంగ దెనుంగు సేయంగడంగి గద్యపద్యంబులు చోద్యంబుగా వైద్యంబు సేయువారకు సాధ్యంబుగా వివరించెద.

End :

గీ. ఎలుక వెంటిక నొకరుత్తు యట్లు దోస, విత్తులును పల్లేరుకాయొత్తు పరగ మూఁడు
సమము నూరియు నాభికిఁ జమరగాను, నీరుతోఁడను కల్లూరు నిజముగాను ?

Colophon :

ఇది శ్రీరంగనాయక ప్రసాదలబ్ధవిభవ కాశ్యపగోత్రపవిత్ర దేవులపల్లి చిన నర్సన్న మంత్రి పౌత్ర శ్రీనివాసమంత్రి వరతనూభవ శ్రీమహాభాగవతదాసానుదాస వేంకటనర్స ప్రణీతంబైన యాంధ్రచింతామణియను వైద్యశాస్త్రంబునందు . . . .
భేషజకల్పంబునందలరు సర్వంబును తృతీయాశ్వాసము.

(వి.వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నెం 293 రున వర్ణితమగు గ్రంథమును బోలినదే. ఇది వల్లభాచార్య విరచిత వైద్య చింతామణికి తెలుగుసేత యని గ్రంథకర్త గ్రంథారంభమున చెప్పికొనినాడు. ఇందు మూఁడాశ్వాసములు మాత్రమే గలవు.

గ్రంథాంతమున నీక్రింది వ్రాఁత గలదు—

"రుధిరోద్గారినామ సంవత్సర మాఘ బ॥ ౧౨ శుక్రవారం సర్కా ప్రతినున్నక్రమాన మా చేటి సర్వేశలింగం వ్రాసెను." చివర నారాకులలో నౌషధయోగములు కొన్ని గలవు.

No. 2407. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 9 × 1⅜ inches. Pages, 206. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Complete.

Deals with different medicines, and the method of their preparation. Most of the medicines dealt with herein are for increasing vitality.

Beginning :

సీ. వసనాభి గంధక రస హేమమాక్షికల్-సమము గూర్చియు వాటిసమము వుక్కు-
భస్మంబు నిడి తామ్రభస్మంబు నొకపాలు-హంసపాదియుఁ దమలపాకు రసము
గూర్చి మర్దనచేసి గుళికలు గావించి-చీరమన్నులు లెస్సచేసినట్టి
కుప్పెఁ బోసియు యిసుక కుండకు ముప్పాలు-నించి కుప్పెయు మీద నుంచి యిసుక
బోసియు మూకుడు పొసగంగ మూసియు-గాఢాగ్ని మూన్నాళ్లు కలయ వేసి
చల్లనైనను నాభిచతురంశ మొసఁగియు-మరిచముల్ నంతటి సరియు వేసి
ఆర్ద్రికస్వరసాన యహమెల్ల మర్దించి-గుంజెత్తు పూటకుఁ గొనిరయనేని

గీ. కామిలా పాండు హృద్రోగకంఠరోగ-పార్శ్వహృన్నాభిశూలలఁ బరిహరించు
దారుణ జ్వరసన్నిపాతముల నణఁచు-భూపతిని నెన్న గదములు పొడవ వెరచు.

End :

మాజుం లఘుయోగం.

గంజాయి. ఇవి 4. తొమ్మిది డబ్బులయెత్తు సోలెడు నేతిలోవేసి కాంచి పిసికి ఆపిప్పి తీసివేసి ఆ నెయ్యి దించివుంచేది. టంకం యెత్తు పంచదారపాకంపట్టి యీ పాకంలో ఆనెయ్యి కల్పేది. ఇందులో కలిసే కల్కద్రవ్యాలు జాజికాయ, జాపత్రి, లవంగాలు, దాల్చిని, నల్లజీలకఱ్ఱ, శొంఠి, సముద్రపాలగింజలు, గొబ్బివిత్తులు, మరాటిమొగ్గలు, కురంజివాము, మిరియాలు, పిప్పళ్లు, వాము, ఈ దినుసులు-దినుసు ఒకటింటికి నాలుగు చిన్నాలు చొప్పున చూర్ణంచేసి అంతా అందులో కలిపేది. ఇది రాత్రి కుంకుడు గింజంత తినేది.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది గాదు. తప్పులున్నవి శైథిల్యము చాలఁ గలదు. గ్రంథపాతములు గలవు.

ఇది యొక యానుపూర్విగల గ్రంథముగాదు. ఇందనేకౌషధయోగములు గలవు. మఱి వీర్యవృద్ధి వీర్యస్తంభనాదుల కుపయోగించు నౌషధములే యనేక విధములవి యత్యధికముగాఁగలవు.

No. 2408. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 8⅝ × 1⅛ inches. Pages, 488. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, bad and contains mistakes.

Complete.

Experiences of doctors regarding the efficacy of certain medicines have been recorded in this work. Sanskrit verses from old works on medicine are also quoted and their meaning is given in Telugu.

Beginning:

ఖాసాను వ్రాసిన పొస్తకం. జ్వరాలకు ఔషధం:—కర్పూరం తులం ౧।, రససింధూరం తులం, శుద్ధిచేసిన గంధకం అర తులం, శుద్ధిచేసిన నాభి పావు తులం, పిప్పళ్లు తులం, చిత్రమూలం, నిమ్మకాయ ఆంతమున యీగా వస్తువులు కలియనూరి నీళ్లుపోసి కలియనూరి, జాము సేపు నూరి, గులివిందగింజ లంతేసి మాత్రలు చేసేది. నీడను యెండించి గట్టిబెల్లంతో మాత్రలు నూరి యిచ్చేది. జ్వరము కొలది రెండేసి పుంజీలు మూడు పుంజీలు యిచ్చేది. ఈ ఔషధంపేరు భేదిజ్వరాంకుశము.

End:

కాటుక యోగం:—నల్ల జీడిగింజలు 3, నల్లగా బొగ్గులాగున మాడ్చి మాడిన బొగ్గులు కంచం మీద వేసి రాగిముంతతో మెత్తగా నూరి అందులో పట్కి చిన్నం పొంగించి దానిమీద వేసి బాగా మర్దించి నిమ్మకాయంత వెన్న వేసి బాగామర్దించి కరాటాన వుంచి వాయకున్న కన్నులకు పెట్టితే కల్కలు, దురదలు, పుసులు, నీళ్లుగారేది, మానును, యిదిచేసిన్ని క్రియ.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది పలువురు వైద్యులయనుభవసిద్ధ యోగముల సంగ్రహణముగా దోచుచున్నది. కొన్ని ప్రాచీన సంస్కృత గ్రంథములలోని యౌషధయోగశ్లోకములు నున్నవి. వానికిఁ దెలుఁగు టీకయుఁ గలదు. అక్కడక్కడఁగొన్ని మంత్రములుకూడఁ గలవు

పుస్తకము ముఖపత్రముపై నీక్రింది వ్రాఁతగలదు.

"మాదేటి సర్వేశలింగం వైద్యశాస్త్రిము".

No. 2409. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 11⅜ × 1¼ inches. Pages, 325. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Complete.

Similar to the work described under D. No. 2408 ante. Sanskrit verses with Telugu meaning taken from different works on medicine are included in this. The principles of mesmerism, jugglery, etc., are also explained in this.

Beginning:

సవాయిరోగాలకు—

పాదరసంమాడ, మణిశిలమాడ, మస్తకిమాడ, యాలక్కులుమాడ, తెల్లంగాను అరపలిమెడు, శరకడం పలిమెడు, కండమణిశిలమాడ, యింతవట్టున్ను కల్వానంబెట్టి మెత్తంగా నూరి నీళ్లను పదను యిచ్చి నూరేది. ఇది వుండలుశేసి పదారు దినాలు రేపు వాకటి మాపు వాకటి తినేది. కంతులున్నూ పుండ్లున్నూ మానును. పత్యంచేసేది.

పాసనానకు—

ముదురు నారికడపు కాయలో నీళ్లువుంచి అందులోను బ్రహ్మచెముడుపాలుపోశి, అరంధ్రం గప్పి, శీరమన్నులు యేడుశేసి, పదును అరశేసి, పుటంపెట్టేది. వుచ్చింత గింజలంతలు తును

కలు శేశేది. బెల్లంతో వక తునుక యిస్తేను పది-మార్లు పాసనాలు అవును. పత్యం చల్లా వంటకముస్న పెట్టేది కట్టును.

* * * *

కట్టుబోతును పట్టే లక్షణం . . . . బ్రహ్మదండి వేరున్ను, కూడాను కొత్తకుండలోవేశి అవురిన్ని వేసి నీళ్లు పోశేది, వాశన గట్టి ఆదివారం నాండు పూరివారినిం బిళిచి కొట్టము, మీదికిం ఫీలించి, ఆనాన వేశినది పుచ్చి, కొట్టము కంబానను, ఆపులికోంటు వేస్తేను, వేశినపులి పెరికితేను, కట్టుంపోతు కదుపుతూంటుపోవును. నీళ్లుగారును రోగికి వుబ్బసమును మానును?

* * * *

ఆదిత్యవారం అస్తమానంవేళ వుత్తరంబారిన నిర్గుండివేరుదెచ్చి పారేనీళ్లను ముంచితీసి సంకెళ్ల జమిరితేను వూడిపడును.

* * * *

పొన్నగంటివేరు నోట్లో వేసుకుంటే కంటిలో యినుకపోనుకోవచ్చును.

* * * *

ఈగను నీళ్లలో వేసి చంపి బూడిదలో వేస్తేను బ్రదుకును.

* * * *

కత్తికి ప్రత్తిపువ్వు రాచి నిమ్మకాయ కోస్తేను వుల్సు రక్తంవలె కారును.

* * * *

గురివెందాకు తిని పేండ దింటేను తియ్యనౌను.

* * * *

గచ్చకాయలు ఆవంలో వేస్తేను కుండపగులును.

* * * *

కలివిందాకు పసరు లోనికి త్రాగి గడపారదుయ్యవచ్చును.

* * *

తేలుకుట్టితే గలిజేరు ఆకు తింటే మానును. నల్లచిత్రమూలం కరిచిన దిక్కున పెట్టితే మానును. ఈశ్వరివేరు విడెంలో వేసుకుంటే మానును.

End :

పారిశపు నొప్పికి—

ఆవునెయ్యి ముద్దగాబోశి వాడ్పి తీసిబెట్టి తుడ్పి జిల్లేడుపాలుపోసి నురునురుమన్న తరువాత వాడ్పేది. ఎడమవైపు అయితే కుడి చెవిలో బోశేది. కుడివైపు అయితే ఎడమ చెవిలో పోశేది. పత్యం కందికట్టు అన్నం బెట్టేది. ఆవునేతిలో తల అంటి రాండ్రడ చిన పల్కుజితో తల రుద్దుకొని స్నానం చేశేది. ఈ చొప్పున చేసితే పారిశపు నొప్పి యెన్నటికి పుట్టదు.

(బి-బి.)—

సమగ్రము. వ్రాంత మంచిదే కాని తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది డి. నెం 2408 రున వర్ణించిన గ్రంథము వంటిదే. ఇందు ప్రాచీన సంస్కృత గ్రంథములలోని యాదుధయోగ శ్లోకములు పలుతావుల నున్నవి. వానికి తెలుఁగు టీకయుఁ గలదు. వశీకరణయోగములు మంత్రములును గలవు. కనుకట్టు, గారడీ వీనికి సంబంధించిన వినోదయోగములు చాల నుడువఁబడినవి నిధుల గనుగొను నంజనాది యోగములును గలవు.

No. 2410. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 7¾ × 1⅓ inches. Pages, 236. Lines, 6 or 7 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Complete.

Deals with different kinds of diseases and their treatment.

Beginning :

అత్తిమోని తెచ్చి చూర్ణం చేసి, సాలువెట్టున్న చూర్ణంచేసి యీ రెండు సమం. సాలు పెట్టు అనగా సూరాకారం తు. 3, అత్తిమోని అనగా నీలాంజనం, తు 1. ఈ రెండు వేరే వేరే చూర్ణం చేసి కొత్తపెంకు అయినా ప్రమిదలు అయినా తెచ్చి యీ సూరేకారంపొడి సగం పోసి దానిమీద నీలాంజనం పొడిపోసి ఆ పైని సూరేకారం పొడి పోసి పెంకుమూసి నుంచి నిప్పులమీదవుంచి దానిమీద కొంచెం నిప్పు తగిలించితే భస్మం అవును. అది గడ్డకట్టేను ఆ నీళ్లుపోసి వూరనిచ్చేది. ఈ నలుభై యొంభైమార్లు నీళ్లుపోసి వూరనిచ్చి వాడిచి వేసేది. ఆవెనక పొడి నూరి సీసాలో దాంచేది. ఈ మందు ఒక సీసా నీళ్లకు మూడు గ్రాంన్నులు వేసేది. అది బాగా గిల్కరించి పాతిక బుడ్డియిచ్చేది. వాంతి అవకపోతే మళ్లీ యిస్తినీళ్లు యిచ్చేది. వాంతులు అయితే మానేది. ఇందుకు పత్యం పొంగునీళ్లు అన్నంగంజి యిచ్చేది. ఇది మొత్తికూ॥ యెప్పికా? అనగా కుక్కపాలవేళ్లు సీమవేళ్లు నలుపు. ఈ దేశంలో తెల్పు సీమ సురేకారం 3 పాళ్లు నీలాంజనం 1 పాలు.

End :

తెల్లపాషాణం శాకరాకు వుల్లిగడ్డ కొట్టి ముద్దచేసి పాషాణముంచి తుమ్మి ఆకులో పెట్టి తుమ్మి ఆకు చట్టిలోపెట్టి గడియ మంటబెట్టి ఆ నీళ్లుపోసి నూఱి అది నిమ్మవుప్పు అప్పళాకారం కవచం చేసి చవుడుమన్ను కిందామీదా వుంచి రెండు జాములు మంటపెట్టను పాషాణంకట్టు.

దగ్గులకు ఉబ్బసాలకు—

మిరపగండ్రవేరి రసం పలం, ఆవుపాలు పలం కల్పుకుని రేపు మాపు పది రోజులు పుచ్చుకొంటే దగ్గు వుబ్బసం మానును. ఇందుకుత్సప్పిడిపత్యం.

మరివకటి—

జీడిగింజలు నల్లవి తొడిమెలు కత్తిరించి ఒక రాత్రి సున్నపునీళ్లలో నానవేసి మరునాడు తీసి యెండనిచ్చి దానియెత్తున వాపుంపెట్టి తేనెతో మర్దించి గచ్చకాయలంత మాత్రలుచేసి రేపు వకటి మాపు వకటి రెండు అయిన యిచ్చేది. ఈలాగున పది రోజులు యిస్తే వుబ్బసం మానును. ఇందుకు ఇశాన్ పత్యం. అన్నం తినవచ్చును.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

అనేక వ్యాధులకు విలువగల యౌషధయోగములు పెక్కిందు గలవు. ఇవి పలువురు వైద్యులు అనుభవపూర్వకముగాఁ గుర్తించినవిగాఁగానవచ్చుచున్నవి.

No. 2411. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 15⅝ × 1½ inches. Pages, 38. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

Begins on fol. 1*a*. The other work herein is Vaidyaviṣayamu 20*a*.

Deals with medicines such as Pūrṇacandrōdayamu, Vasantakusumākaramu. The description of some of the medicines given in this work is taken from old Sanskrit works.

Beginning :

శ్లో॥ పలం మృదుస్వర్ణదళం రసేంద్రం, పలాష్టకం షోడశగంధకం చ।
శో ణాన్నుకార్పాసభవైః ప్రసూనైః. తత్కాచకుంభే నిహితం సుగాఢం।
మృత్కర్పటైస్తద్దివసత్రయంచ పచేత్క్రమాగ్నౌ సికతాఖ్య యంత్రే।
తతోరజః పల్లవరాగరమ్యమ్.
సౌవర్ణ . . . . గోగేషు చ యోజనీయమ్।
నిగృహ్య చేతస్యఫలం పలాని చత్వారి కర్పూర రజస్తథైవ।
జాతీఫలం చోషణ మింద్రపుష్పం కస్తూరికాయా . . . .
చంద్రోదయోఽయం కథితస్సమాసో, భుక్తోఽపి వల్లీదళమధ్యవర్తీ।
మదోన్నతానాం ప్రమదాశతానాం గర్వాధికత్వం శ్లథయత్యకాండే॥
శ్రుతం ఘనీభూతమతీవ . . . . సమంటపాని,

నవాన్నమృష్టాన్న మతీవపథ్యమ్.

* * * *

End:

శ్లో॥ వార్తాకం కోమలం పథ్యం కూష్మాండం కోమలం విషమ్।
కపిత్థం సర్వథా పథ్యం కదళీ న కదాచన॥

నేపాళం ౧ పాలు. పొంగించిన వెలిగారం ౧ పాలు. లవంగాలు ౧ పాలు యివి నీళ్లతో మర్దించి పెసలంతలేసి మాత్రలు చేసేది. మాత్రలు రెండు విరేచనాలు అవును.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతము లంతగా లేవు.

ఇందు పూర్ణచంద్రోదయము వసంతకుసుమాకరము మున్నగు నౌషధముల యోగములు గలవు. ఇందుగల యోగములు కొన్ని ప్రాచీన సంస్కృతగ్రంథములందలివి. కొన్ని లోకవాడుకలోనివి.

ఇందలి గ్రంథాంతరము 20 a, వైద్య విషయము.

No. 2412. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 10¼ × 1½ inches. Pages, 83. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Incomplete.

Begins on fol. 141*a* of the Ms. described under Sanskrit D. No. 13372.

Similar to the work described under D. No. 2408 ante.

Beginning :

కన్నులకాటికె.

జీడివిత్తులు కాల్చినమసి, తు. 3, చాయపన్ను కాల్చినమసి, తు. 3, కరక్కాయ కాల్చిన మసి, తు. 3, పాత నల్లమందు, తు.॥ పొంగించిన మైలతుత్తం, తు. ౧, పాలతుత్తం, తు. ౧, పటికె, తు. ౧, లవంగాలు, తు. ౧.

యివి నూరి వస్త్రఘాళితం చేసి అన్ని కంచుకంచంమీద వేసి ఆవువెన్న వేసి రెండు జాములు మర్దనచేసి రాగికరాటాన వుంచి వాయువున పుట్టిన నేత్రరోగాలుకు కన్నులబెట్చేది.

* * * *

పాము కరిచిన మనిషికి ఔషధం—భ్రమరమారి వేరు కలిసి నూరి మిరియపుగింజదీసి కలికం పెట్టి తర్వాత కంటిని పట్టించేది.

* * * *

తేలుకుట్టినందుకు ఔషధం—నీరువుల్లిపాయ పంటను ముక్కలు గాను కొరికి ఆ ముక్కలు కుట్టిన దిక్కున రాస్తే నొప్పిపోవును.

* * * *

తామరకు ఔషధం—మైనం అర్ధశేరు. మైలతుత్తం తు ౪ పాలతుత్తం తు. ౪ ఆవునెయ్యి కామోసినంతాను పోసేది. ఇత్తడి తప్పెలలోను పోసి, రాగిముంతతోను మర్దన చేసేది. గుడ్డను పట్టించి వేసేది.

End :

సవాయికి—రసకర్పూరం, మురుదారుశింగ్గి, గంధకం, యివి నూరి కుంకుడు గింజలంతేసి మాత్రలుచేసి రేపు మాపు అయిదు రోజులు యిచ్చేది. ఇందుకు పథ్యం—ఆవ పుల్సు చల్లా గుమ్మడి కాయ వర్జ్యం.

(వి-వి.).—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది డి. నెం 2408 రున వర్ణించిన గ్రంథము వంటిదే. అందందు పాముకట్టు, తేలుకట్టు, మంత్రములు ఖడ్గస్తంభన జలస్తంభన మంత్రములును గలవు.

ఇందలి గ్రంథాంతరములను సంస్కృతం. డి. నెం 13372 రున జూచునది.

No. 2413. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 9 × $1\frac{1}{4}$ inches. Pages, 164. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, very bad and full of mistakes.

Complete.

Deals with many kinds of diseases and the medicines for their treatment.

Beginning :

రసశుద్ధి.—ఊడిగ చెక్కరసాన జాము, చిత్రమూలపురసాన జాము, కలుబందరసాన జాము, మరిన్ని పన్ను పొడుమున జాము, ఉమ్మెత్తాకు పసరున ఆ వెనక మర్దించేది.

నాభిశుద్ధి — మీకపంచితానగాని అవుపట్ట సంచితానగాని రాత్రి పూరినిచ్చి తెల్లవారి కదుట గుచ్చి యెంకించి అవి మూటగట్టి గేదనేడ పలాసంగా కల్పి అందులో నాభిమూటు అంతరాన వుండేట్లుగా వుంచి రెండు జాంగుల రానిచ్చి . . . . . చిన్నం యెత్తున ఔషధాలంగా చేసే ఇతి నాభిశుద్ధి.

* * * *

పసుపున పుట్టపొదరువేరు కలియనూరి ఒంటను బూసుకునేది. పథ్యంచేసి వరిగెలును జావాను త్రాగేది. పాలు పడును.

* * * *

End :

తంటెపు గింజలు తిరగటను విసిరి చిక్క చల్లలో నానవేసి అందులో పుప్పపోసి మూన్నాళ్ల మరగనిచ్చి అది అంజలివలెనే మెత్తంగా నూరి ఒక చిప్పలో పదిలం చేసి చినంపట్టు తామర అయిన చోట మోటమంగలికత్తిని దాని పొప్పరసోను గీసి అమందు అరనారంగా పట్టించి మాపటికి రెండు మూడు కడవల నీళ్ల పోసుకుంచూను ఈలాగు ఏడు దినాలు మందు పట్టింస్తేను, ఎంత తామర అయినా మానును. నీరువస పుల్లని చల్లతో నూరి అర సోలెడు లెక్కను మూడు ఆదివారాలు తాగేది. తామర అయిన దిక్కు గోకి పట్టించితేను మానును. ఇందుకు పథ్యం చప్పిడి చల్లా అన్నము.

(వి-వి.)—

అసమగ్రము. ప్రాంత ప్రాంత ప్రతి ప్రాంత నుంచిదిగాదు. తప్పులు గలవు. శైథిల్యము చాలఁగలదు. గ్రంథపాతములు గలవు.

అనేక వ్యాధులకు అనేక విధములయిన యౌషధయోగములిందుఁ గలవు.

No. 2414. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $9\frac{7}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 70. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

This is a collection of Sanskrit verses taken from earlier works on medicine together with their meaning in Telugu. Certain incantations believed to be effective in removing the suffering from snake bite, scorpion sting, etc., are also included in this work.

Beginning :

ముట్టుకుట్టు నొప్పికి పావుశేరు దిగుదాయనూనె రెండు డబ్బులయెత్తు మిరియాలు, . . . జీలకర్ర ఆరు డబ్బులయెత్తు, యెల్లవిల్లు? వుత్తరేణి ఆకు నూరిన ముద్ద నిమ్మకాయంత ఈ నాలుగు వస . . . . అనుపానం బెట్టి యిస్తే ముట్టుకుట్టు నొప్పిమానును.

End :

విలేయకరసాయనం :—

విలేయక తులాం పక్వం జలద్రోణాష్ట శేషితే।
శతావరీ భిదారీక్షు రసత్రైరాఢ కాన్వితమ్॥
శర్కరార్ధతులాం పక్వం ద్రాక్షామధుక పిప్పలీ।
త్రిజాతకం చ ఖర్జూరం చందనం శారిబాద్వయమ్॥

ముస్తాపద్మక హ్రీబేరధాత్రీ చోత్పలచోరకైః ।
ఏతేషాం ఫలమాదాయ సర్పిషశ్చ చతుష్పలం ।
ప్రస్థం క్షీరస్య సంయుక్తం లేహయేత్ప్రాతరుత్థితః ।
పిత్తోన్మాద వికారేషు శిరోభ్రమణ మూర్ఛయోః ॥
హస్తపాదాంగదాహేషు రక్తపిత్తామయేషు చ ।
ఛర్దిః శ్వాసక్షయాః పాండు కామిలా జ్వరనాశనం ॥
ఇదం రసాయనం శ్రేష్ఠం చంద్రధాక్ చంద్రభాషితం ॥

టీక. నూగుదోసనమూలం నూరు పలాలు తెచ్చి కుండలో వేసి యెనమండుం నీళ్లుపోసి తూమెడుగా కాచి వడికట్టుకుని . . . . మంచి గంధం సుగంధి పాలవేళ్లు, మామెన, తుంగముస్తలు, తామర కేసరాలు, నెల్లిపప్పు, కలువగడ్డ, తవటీరి, జిలకఱ్ఱ, సన్నకచోరాలు వక వక్క యింటికి నాలుగు వరహాల యెత్తు.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు గలవు.

ఇందు ప్రాచీన వైద్యగ్రంథములయందలి శ్లోకములును, వాని తెనుగు టీకయు, తేలు మంత్రము పాము మంత్రము గరుడమంత్రము మున్నగు మంత్రములును వాడుకలోని కొన్ని యౌషధయోగములును గలవు.

No. 2415. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $7\frac{3}{4} \times \frac{7}{8}$ inches. Pages, 172. Lines, 4 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, not good and not free from mistakes.

Incomplete, some leaves in the middle are wanting.

Popular medicines, probably according to Drāviḍa Siddha Vaidya system are described in this work.

Beginning :

పాదరసం పెంకులోఁ బోసి జిల్లేడుపాలు చురుకు యియ్యను భస్మం అవును. ఇది సకల రోగాలకు యియ్యవచ్చును. ఆ భస్మంతోటి వీరమున్ను నవాక్షారమున్ను కూర్చి నూరను బాలరస మౌను.

గంధకానకు—నెల్లికాయ గంధకము చట్టిలోఁబెట్టి నీలి ఆకురసం చురుకు యిచ్చి యెత్తుకునేది. అది యెనక కరగను పూస అవును. ఇది సకల వ్యాధులు మానును. ఈ గంధకమున్ను, బాలరసమున్ను, కూర్చుకొనను యేవేళకు అక్కరకు వచ్చును.

రసకట్టు.— కల్లుప్పు పడిన్నర, పెట్లుప్పు పడిన్నర, ఒక దుత్తలోఁబెట్టి దానిలో కుక్క తులసి రసం పోసి మంటచేసేది. ఆమీద పుప్పుకులోపల గుంటచేసి ఈ రసం విడిచి పుప్పచేతనే మూసి యెనిమిది దినాలుకు ఒక్కచోట పెట్టిపెట్టను వెనకయెత్తి నల్ల ఉమ్మెత్తరసం పోసి అముత్తకమూసి చీర మన్నులు 3 ఇచ్చి ఆర్చి ఒకగుంట త్రవ్వి, అందులో కిందామీదా పిడకలు వుంచి గజపుటం వెయ్యను చల్లారిన వెనక తియ్యను అది కట్టును. కరిగి సాగించను కమ్మివలె సాగును.

End :

కల్లుప్పు పలం జిల్లేడాకురసం పోసి జామునూరి అది బిళ్లలుచేసి యెండలో ఆర్చి కావలసినంత యీ రసానను నూరి బిళ్లలుచేసి బాగాయెండించి ఆ బిళ్లలు పెంకులోవుంచి కిందామీదా మనిషి

అశుద్ధం వేసి ఆ బిళ్ల అగపడకుండా కప్పి పైని పెంకు కప్పి చీలమన్నుఉ చేసి మంచిపుటం వేసేది. అది చున్నం అవును. అది అనేక రోగాలకు శూలలకు సన్నిపాతాలకు జ్వరాలకు వాయువులకు శ్లేష్మాలకు అజీర్ణాలకు ఇవ్వవచ్చును. ఇది వీర్యవృద్ధి.

మహిసాక్షి శే 1 తెచ్చి వుండవామిటి చెట్టున్న యాపాకు కుండలో వేసి కుండకు వాసెన కట్టుకట్టి వాసెనమీద యీ మహిసాక్షి పొడుముచేసి ఆ వాసెనమీద పలాచగాపెట్టి వానిమీద మూకుడు కప్పి పొయిమీదపెట్టి మెత్తగా పాకంగా ఉడకనిచ్చి ఇందులకలసే గ్రంధేణం శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, కరక్కాయ, తాడికాయ, ఉసిరికపప్పు, వాయువిళంగాలు, నాగకేసరాలు, చిత్రమూలం, పిప్పలికట్టి చెవ్యం; అక్కలకర్ర, దుంపరాష్ట్రిం, వట్టివేళ్లు, యింగువ నల్లజీలకర్ర, తెల్లజీలకర్ర (అణేలువావు) ఇవి అన్నీ దినును ౧ కి ప. యెత్తు చొప్పున చూర్ణంచేసి ఇది దగ్గిరవుంచుకొని నెయ్యి తవ్వెడు తేనె తవ్వెడు మహిసాక్షిపాకం అయినది, రోట్లో వేసి యీ చూర్ణం కొంచెం కొంచెం పొడిపోసూ, ఈ నెయ్యి, తేనె కొంచెం, కొంచెం పొడిపోస్తునూ . . . . యివి అంతా బాగా కలియకుమ్మి ఇది ఒక గాజు చిప్పలో వుంచి ప్రొద్దున్నే గెచ్చగాయంత సాయంత్రం గెచ్చగాయంత తేనెతోనయినా ఆవు నెయ్యితోనయినా పుచ్చుకునేది. ఇది మండలం పుచ్చుకుంటే సమస్తమయిన వాయువులు కుదురును. ఇందుకు ఇచ్ఛాపథ్యం.

(వి-వి.)—

అసమగ్రము. నడుమ పెక్కు పత్రములు పోయినవి. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గలదు. చాల గ్రంథపాతములు గలవు.

నానావిధములైన యౌషధయోగములిందుఁగలవు. ఇవి ప్రాయికముగా సామాన్య జనవ్యవహారమునఁగలవి. ద్రావిడ సిద్ధవైద్య సంప్రదాయము ననుసరించినవై యుండును.

No. 2416. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 14½ × 1⅜ inches. Pages, 41. Lines, 6 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, fair but contains mistakes.

Begins on fol. 16*a*. The other work herein is 1*a* Rasapradīpika.

Incomplete.

Similar to the work described under D. No. 2408 ante.

Beginning :

తామ్రభస్మము.

తామ్రం రేకులుచేసి తెల్లవుప్పిపళ్లరసం తీసి రేకులుకాంచి యీ రసములో ముంచేది. నాలుగుమార్లు యీ చొప్పున చేసేది. మళ్లీ తాజారసంచేత నూరి బిళ్లచేసి తెల్లవుప్పివెక్క మూస చేసి మూసలో వుంచేది. ఈ బిళ్ల మూస ఆరిన తరువాత అయిదు ఆరు పిడకల పుటం వేసేది. ఇది తెల్లగా వుండును. ఇది భస్మం అయిన తరువాత పాతిక యెత్తు వెన్నతో యిచ్చేది.

End :

సత్తుభస్మం.

సత్తు పెంకులోబెట్టి కొలిమిలోబెట్టి వూదేది. అంటుమామిడాకురసం అందులో పిడిచి తొక్కినతొక్కు కొంచెం అందులోవేసి కలియబెట్టితే భస్మం అవును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత యొకమాదిరిగ నున్నది. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇందుఁ బెక్కు విధములగు నౌషధయోగములు గలవు.

ఇదియును డి. నెం 2408 రున వర్ణితమయిన గ్రంథమువంటిదే.

ఇంకలి గ్రంథాంతరము—1 a రసప్రదీపిక.

No. 2417. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, plam-leaf. Size, $8\frac{1}{8} \times \frac{3}{4}$ inches. Pages, 54. Lines, 4 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance old. Mode of writing, good and free from mistakes.

Incomplete.

The application of medicines in popular usage most of which are for the increase of vitality is described in this work.

Beginning :

ఆదివారంనాడు పాదరసమున్ను యిష్ణుకాంతానున్ను కలియమర్దించి అరచేతుల జమురుకుంటే స్త్రీలు ద్రవింతురు. హంసపాదియాకు రసమున్ను, పాదరసమున్ను యీ రెండు దోయాలు ఖ్యాతపట్టించుకొని, ఆమీద నిమ్మపండ్ల పలును పట్టించుకొని అరిచేత స్త్రీల పట్టించుకుంటే స్త్రీలు వలుసుదురు.

End :

నవలోహచింతామణి—

కర్పూరం ౧ పాలు, సింధూరం ౧ పాలు, పాదరసం ౧ పాలు, గంధకం ౧ పాలు, తాళకం ౧ పాలు, లోహరావడి ౧ పాలు, వెండి పాతికె పాలు, బంగారం పాతికె పాలు, మణిశిల ౧ పాలు ఇవి నూరి కుప్పెలో వండేది. పక్వం అయిన తర్వాత తీసేది. ఇందున సన్నిపాతాలు క్షయలు నూనును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

లోకవాడుకలోనున్న యౌషధయోగములిందున్నవి. వీర్యవృద్ధికరములగు యోగములే చాలఁ గలవు.

No. 2418. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $14 \times 1\frac{1}{2}$ inches. Pages, 18. Lines, 9—12. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair and free from mistakes.

Incomplete.

Similar to the work described under D. No. 2408 ante.

Beginning :

రక్తపైత్త్యానకు—

వెదురుటాకు, వట్టివేళ్లు, తుంగముస్తెలు, కురువేళ్లు, దాడిమమొగ్గలు, కొంతురు బుడను, శొంఠి యివి సమాంశాలు, కషాయంతో యిస్తేను రక్తపైత్త్యాలు మానును.

మూర్ఛశోషలకు—

పల్లేరు, నల్లేరు, దూలదానువిత్తులు, పిల్లిపీచరవేళ్లు, శొంఠి, జీలకర్ర యివి సమాంశాలు కషాయం పెట్టి ఇస్తేను మూర్ఛాశోషలు మానును.

End :

మరిన్ని పోని బిళ్లకు—

మొగలిదుడ్డు బిళ్లయెలుపునా కోశి కోశిన బిళ్లను పటికిస్ని వెలిగారం నల్లమందు కట్టించి ఆబిళ్ల బి.........దచేసి మూడు దినాలు గట్టితే మానును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులు లేవు. అతి శిథిలము. గ్రంథపాతములు లేవు. ఇదిగూడ డి. నెం 2408 రున వర్ణితమయిన గ్రంథమువంటిదే.

No. 2419. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $13\frac{1}{2} \times 1\frac{1}{8}$ inches. Pages, 12. Lines, 3—5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 10*a*. The other work herein is Śahadēvapaśuśāstramu 1*a*.

Incomplete.

The application of certain medicines is described in this work.

Beginning :

పుష్యే పుష్యేణ సంగ్రాహ్యం భరణ్యాం తు ఫలం తథా ।
శాఖాం చైవ విశాఖాయాం హస్తే పత్రం తథైవ చ ॥

* * * *

తాంబూలత్రయయోగేన పతిర్దాసో భవిష్యతి.

క. చిరతొండశాఖవాండను, గురులింగము జంగములగురు తెలిసియు నే
వరభక్తిసేయువాడను, గురుతరసర్వేశనామకుండ నిజగతిని.

సీ. సర్వశాస్త్రార్థ సంగ్రహ సారమెఱింగి
పద్యములు చెప్పి చదివెద బాగుమీఱ
విద్వత్పూర్ణులు మెచ్చంగ విధము దెలిసి
ముద్దు కులగోత్ర మాజేటి వర్ధనుండ
సాల అంకయ్య పుత్రుండ సామిహితుండ?

* * * *

క. అతులితసాహసవితరణ, చతురుడవని రాజసభల సత్కవివరులే
నుతి నేయంగ ప్రబలితినా, సతతము మాజేటికులజ సర్వయలింగా

వంగభస్మం—

వంగం రేకులు...... .... చ్చిపంగ సమూలం యెండబెట్టి చూర్ణం యే సంచిలోను బోసి వండేది. అర్కాదిగును . . . . గూడూరు పరాణిపురంలోను రస్నూలు సాబు ఖాదరి అల్లుడు అగుబరుస సాహేబు పూజె కట్టివుండును.

End :

శ్లో. పక్షమేకం శీతగాత్రే పంచవింశతితాంద్రకే।
అథవా వాసరార్క సప్త కంఠకుబ్జే త్రయోదశ॥
త్రిమాసా కర్ణికాచైవ దినాష్టం భగ్న నేత్రకే।

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులు మెండు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇందు పలువిధములగు ఔషధయోగములు గలవు. నడుమ మాజేటి సర్వేశలింగనుమీఁద 8 పద్యములు వ్రాయఁబడియున్నవి.

ఇందలి గ్రంథాంతరము 1a. సహదేవపశుశాస్త్రము.

No. 2420. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 182. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

Describes the method of applying certain medicines taken from ancient works on the subject.

Beginning :

పార్శ్వవాయికి ఔషధం—

వెలుతురు వేరుగాని వెలగివేరుగాని పాలతో నూరి మిరియపుముద్ద కలుపుకొని త్రాగను వాయువ మానును. పథ్యం చప్పిడి . . . . కపును పుల్ల స్త్రీ గోష్ఠి కూడదు.

* * * *

మిరియాలు, మారేడు వేరు, గలిజేరు వేరు, చిత్రమూలం, కరక్కాయచెక్కలు, పిప్పళ్లు, సొంఠి ఇవి సమాంశాలు కషాయంపెట్టి ఇస్తే దానికి సైంధవలవణంతో యిస్తే శూలగుల్మాలు మానును.

విషమ శీతలానకు కషాయం—

శ్లో. చిత్రకంఠీ బలాపాఠా ఈశ్వరీ నాగరంపరా।
తులసీ పద్మకం క్వాథం . . . . . శీతకమ్॥

చిత్రమూలం, పెద్దముత్తవపులగం, పిన్నముత్తవపులగం, పాఠా, ఈశ్వరివేళ్లు, సొంఠి, మనబాల, తులసి, ఆలవంద ఇవి సమాంశలు కషాయం ఇస్తేను విషమశీతలం మానును.

End :

అదృశ్యకారిణి :-కాకినిపట్టి కాకినోట్లో కర్పూరంపెట్టి ఇది కుండలోపెట్టి మసిడికోనలు, తుమ్మికకోనలు సమభాగం కింబామీద ఈ కోనలుకప్పి ఆ కుండకు నలవూసంత బెజ్జంచేసి కింద

చిన్న పిడతవుంచి భూయంత్రాన తైలం తీసేది. ఆ తైలం తిలకంబెట్టుకుంటే అదృశ్యుడవును. పరులకు కానరాడు.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు చాలఁ గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

అనేకవిధముల యౌషధయోగములు ఇందులో గలవు. అందుఁ గొన్ని ప్రాచీన గ్రంథముల లోనివి.

No. 2421. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $14\frac{7}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 13. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

The method of preparing certain medicines and of using them is described in this.

Beginning :

రసకర్పూరం—

రసం పటికి మా ౧ తు ౨౹ పుద్దమా ౧౨౹ సైంధవలవణం మా ౨౦౹ నిమ్మపండ్ల రసాన మర్దించి వాలుకాయంత్రాన రెండు జాములు వండేది.

గిరీశస్తు గిరౌ శేతే ఫణౌ శేతే జనార్దనః ।
రవిరంబరమధ్యే తు మత్స్యే మత్కుణశంకయా ॥

క. గంధకము కడ్డి నంటక, దొందంబుగ కుప్పెయందు దీపము భంగిన్
బంధురముగ కొడియొత్తిన, సిందూరము పాక మిదిగొ సిద్ధము ధాత్రిన్.

సీ. సరవిగా పాదరసంబు గంధకములు-రూఢిగా రెండు నేరులును బెట్టి
వెంజరం బొకతులము పేర్మితో సంధించి-గాజుకుప్పెను బోసి . . . .
. . . .
సింధురంబునకీరితిఁ జెప్పె నీల-కంఠకొట్టూరు వైశ్యసంఘంబు నెఱుఁగ.

టీక. తామ్రభస్మం, లోహభస్మం, నేపాళం, యింగిలీకరసం, వక వకపాలు గంధకం, వెలిగారం, నాభీ యింగిలీకం యివి ౫ దేసి పాళ్లు, హరిదళం, కర్పూరి ఆరు భాగాలు, మణిశిల 3 పాళ్లు యివి నిమ్మకాయలరసం వావిలిరసం చిత్రమూలం జిల్లేడుపాలు తులసి కాంకరాకురసం తామ్రపాత్రను వుంచి చీరమన్నులు యిచ్చి వాలుకాయంత్రాన దీపాగ్నిని రెండు జాములు వండి తీసి అడ్డుగయొత్తు అనుపానవిశేషాల యిచ్చేది. ఇందుకు మానే రోగాలు జీర్ణజ్వరాలు రాజయక్ష్మములు కఫవాతపైత్యగ్రహణులు మందాగ్నులు కాసశ్వాసలు యింకా అనేకరోగాలు మానును. ఇందుకు పథ్యం యిష్టాన్నభోజనాలు పెట్టించి పువ్వులు గంధం యువతిసంగమములు తాంబూలము వేయించేది. ఈ మందు రేపు మాపు యిచ్చేది. దీని పేరు ప్రళయాగ్నిరుద్రరసం.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు మెండు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు కాంతలక్షణము, పుటలక్షణము మున్నగునవి చెప్పఁబడినవి. కొన్ని శ్లోకరూపము లయినయౌషధయోగములును, గొన్ని యాంధ్రపద్యములయినవియుఁ గలవు.

No. 2422. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 12¼ × 1¼ inches. Pages, 67. Lines, 4 on a page. Character Telugu. Condition, good. Appearance, new. Mode of writing, fair but full of mistakes.

Complete.

Sanskrit verses relating to certain medicines such as Ānandabhairava, etc., are quoted in this, together with their Telugu meaning.

Beginning :

ఆనందభైరవం—

సౌభాగ్యం హింగుళం గంధం హరవీర్యం చ తాళకం।
తీక్ష్ణం తామ్రం నాగవంగం మర్దితం త్రిఫలాద్రవైః॥
పర్పట్యాశ్చ కషాయేణ డోలాయంత్రే దినత్రయం।
ఫణిపిత్తేన సౌభాగ్యం గుంజామాత్రం దినంపచేత్॥
తత్క్షణేన వినశ్యంతి శీతాంగం సన్నిపాతకే।
తత్క్ష (?) భుక్త్వా భవేత్సత్యం రసమానందభైరవమ్॥

End :

లోహమండూరాలకు—

లోహపురాపిడి శే ౧ అమరశిలగంధకం శే ౧ నవాసాగరం శే ౦/౦ యివ్విఅన్నీ ఖల్వాన వేసి రాసున్నపుత్రేటనీళ్లను ౪ జాములు మర్దించి పడియాలుచేసి మూకుట్లో బెట్టి యెండించి ఆపాళంగా పొయిమీద పెట్టి కిందగాఢాగ్నిచేస్తే ౪ ఘడియలకు బాలసూర్యునివలె సింధూరించును. ఇది పరమహంసక్రియ. మండూరానికిన్ని యిదే క్రమం.

తామ్రభస్మం శ్వేతానకు—

పెద్దవావిలాకుపసరున డబ్బుతడిపి పిప్పి చుట్టిబెట్టి పుటంవేస్తే స్వచ్ఛభస్మం తెల్లగానౌను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులు గలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.
ఇందానందభైరవి మొదలగు ఔషధయోగ శ్లోకములును, వాని టీకయుఁ గలదు.

No. 2423. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 6 × 1 and 8½ × 1½ inches. Pages, 18. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Begins on fol. 6*a*. The first five leaves contain some stanzas from Raṅgarāṭ-chandassu.

Complete.

Sanskrit verses taken from old works together with their meaning in Telugu are quoted in this. Most of them relate to the treatment of nose-bleeding and food poisoning.

Beginning :

శబ్దపరీక్ష—

తతశ్శబ్దగుణం వక్ష్యే సమశ్శబ్దసమీరణే|
హర్షోల్బణా చ వాక్పిత్తే శ్లేష్మరోగే చ హీనతః||
ద్వంద్వజా మిశ్రితా జ్ఞేయా భిషక్శాస్త్రవిశారదైః|

* * * *

వీర్యవృద్ధికి అవుషధం—

తెల్లవుప్పి తూర్పున వేళ్లు ఆవుపాలు పోసి రెండు జాములు మర్దించి ఆవుపాలనే కలుపుకొని త్రాగితేను అప్పొద్దున లేపనం కల్గును.

స్త్రీసేవా—

వసంతఋతువునను, శరదృతువునను మూన్నాళ్లో ఒకసారి స్త్రీ గూడవలెను. వర్షఋతువున పక్షాన గూడవలెను.

* * * *

నల్లులు మిశ్రంగనూరి నశ్యంపోయను ముక్కునకారే రక్తం మానును. మంచంనల్లులున్ను చనుబాలుపొయ్యను ముక్కునకారే రక్తం మానును. అజీర్ణమే మానును. వేరుబిడకల వెలిమిడిన్ని గరికవేళ్లరసమున్ను తలంటును ముక్కురక్తం మానును.

* * * *

పెట్టుమందుకు—

నిమ్మపండ్లరసం సోలెడు, గుత్తెనాకురసం అరసోలెడు కలుపుకొని పరగడుపున త్రాగినాను మందు విరుగును. మరిన్ని కడిమివేళ్లున్ను ఘాముగవేళ్లున్ను ముఞకవేళ్లున్ను త్రాగితేను మేకపాలున్ను రొట్టెవేసివంచి సోలెడు రసం పుచ్చుకొనేది. మరునాడు సోలెడు నేరెడుచెక్కరసం పుచ్చుకొనేది. మందు పూడిపడును. మరిన్ని నేరెడుపళ్లు తింటే పెట్టుమందు విరుగును.

End :

ఖండాద్రిలేహం—

లవంగాలు గ ౧ యెత్తు, యాలకులు గ ౧ యెత్తు, తాళీసపత్రి గ ౧ యెత్తు, దాల్చిన్నిచెక్క గ ౧ యెత్తు, సొంఠి గ ౧ యెత్తు, పిప్పళ్లు గ ౧ యెత్తు, మిరియాలు గ ౧ యెత్తు, జిలకర్ర గ ౧ యెత్తు, కరక్కాయలు గ ౧ యెత్తు, తాడికాయలు గ ౧ యెత్తు, వుసిరికెపప్పు గ ౧ యెత్తు, తుంగగడ్డలు గ ౧ యెత్తు దినన్సులు ౧౨.

తేనె శే ౪, అల్లం శే ౪, పంచదార శే ౪, ఆవునెయ్యి శే ౪.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది కాదు. తప్పులు చాలఁ గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు ప్రాచీనౌషధయోగ శ్లోకములు వాని టీకయుఁ గలవు. ముక్కుబెదురుమందు, పెట్టుమందు విరుగుడు వీనిని గురించియే పెక్కు యోగములు వ్రాయఁబడినవి.

గ్రంథాదిని 5 పత్రములయందు రంగరాట్ఛందములోని కొన్ని పద్యములును, గౌరీపంచాంగములోని కొన్ని భాగములును గలవు.

No. 2424. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $10\frac{5}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 23. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Complete.

Medicines for various diseases found in ancient medical works are described in this.

Beginning :

మతివిశేషాలకు సారస్వత ఘృతము—

శ్లో. సమూలం ధౌతమాదాయ బ్రాహ్మీం ప్రక్షాళ్య వారిణా।
ఉలూఖలేన సంపీడ్య రసం వస్త్రేణ గాళయేత్॥ ?
చతుర్గుణం రసే తస్మిన్ ఘృతప్రస్థం విపాచయేత్।
హరిద్రామలకం చైవ చంద్రనామా భయం తథా॥
ఏతేషాం పలికాన్ భాగాన్ శేషేణ పలికాన్ క్రమాత్।
పిప్పల్యాణి (?) విళంగాని సైంధవం శర్కరా వచా॥
జ్యోతిష్మత్యాః పంచఫలం తైలపక్వావతారయేత్॥
ఏతత్సర్వం సమాలోడ్య శనైర్మృద్వగ్నినా పచేత్।
తతః ప్రాశితమాత్రేణ వాగ్విశిష్టిర్విజాయతే॥
సప్తరాత్రప్రయోగేణ కిన్నరస్వరగీయతే।
అర్ధమాసప్రయోగేణ నరశ్శ్రుతిధరో భవేత్॥
మాసమేకం ప్రయోగేణ స్వయమేవ కవిర్భవేత్।
అష్టాదశాని కుష్ఠాని అర్శాంసి వివిధాని చ॥
పంచగుల్మాన్ ప్రమేహాంశ్చ కాసదం వివిధాని చ।
అప్రజానాం చ నారీణాం నరాణామల్పమేధసాం॥
సర్వమేతత్ప్రయోగేణ ప్రజాయేత వివర్ధనీ।
ఘృతం సారస్వతం నామ సరస్వత్యాచ నిర్మితమ్॥

* * * *

టీక. మండూకబ్రహ్మి సమూలమున్ను నీళ్లకడిగి రాతిరోలవేసి త్రొక్కి, క్రొత్తకోకలోవేసి పిడిచిన రసం నాలుగు మానికలున్ను ఆవునెయ్యి మానెడున్ను కూడా క్రొత్తకుండలో బోసి తైలపక్వం రానిచ్చి ఆ తర్వాత పసుపు, కరకతాడిప్రసిరికలు యివి పలిమెడేసిన్నీ, మరిన్నీ పిప్పళ్లు వాయువిళంగాలు సైంధవలవణం, పంచదార యివి పలిమెడేసిన్నీ జ్యోతిష్మతివిత్తులున్ను యింతపట్టున్ను చూర్ణాలుచేసి ఆ తైలంలో బోసి చిక్కగా గాంచి దించేదిన్ని ఘృతము నిత్యమున్ను అరచేతిగుంటెడు యేడు దినాలు సేవింపను కిన్నరస్వరసమానమైన కంఠస్వరమై కవితారచనగల్గియుండును. అర్ధమాసం సేవింపను దూరశ్రవణం సిద్ధించును. ఒక మాసం సేవింపను కవిత్వం చెప్పును. అష్టాదశకుష్ఠువులున్ను, అర్శస్సులున్ను పంచగుల్మాలున్ను మేహాలున్ను పంచకాసలున్ను మానును. స్త్రీలు సేవిస్తేను సంతానం గల్గును. సర్వవ్యాధులు నివారణమౌను. ఇది పరమహంసక్రియ. సిద్ధం. తప్పరాదు.

End :

హింగ్వాష్టకం—

హింగూగ్రగంధా బిడశొంఠిజాజీ-హరీతకీ పుష్కరమూలకోష్ఠమ్।
భాగోత్తరం చూర్ణిత మేతదిష్టం-హింగ్వాష్టకం గుల్మగదే గ్రహణ్యాం॥

* * * *

చంగల్వకోష్టు ౧ పుష్కరమూలం ౨ కరకకాయతోళ్లు ౩ జిలకఱ్ఱ ౪ శొంఠి ౫ బిడాలవణం ౬ వస ౭ ఇంగువ ౮ ఈ భాగ సంఖ్యల చూర్ణంచేసి ఇష్టమైనట్టు సేవించగాను గుల్మాలు గ్రహణిరోగాలు మానును.

(వి.వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు గలవు.

ప్రాచీన గ్రంథములలోఁ గలవి, లేనివికూడ నానావ్యాధుల నౌషధములిందుఁ గలవు.

No. 2425. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 15¼ × 1½ inches. Pages, 110. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, very bad and full of mistakes.

Incomplete.

Similar to the work described under D. No. 2408 ante.

Beginning :

. . . . . . రసో మార్గోష్ణవోపివా।
ఆమ్రాంతేజః ఫలేందో ర్వా (?) నాసికాస్రుతరక్తజిత్ ॥

టీక. దానిమ్మపుష్పరసానను, గరికివేళ్లరసానను నశ్యంచేస్తేను రక్తపైత్యం మానును మామిడి గింజనైనాను, నశ్యంచేస్తేను ముక్కున నెత్తురు గారేది మానును.

End :

శతావరీఘృతం :— ఈ రసం తూమెడు, ఆవునెయ్యి తూమెడు, ఆవుపాలు తూమెడు యీ మూడున్ను కుండలోఁ బోసి పొయిమీదబెట్టి, సన్నంగా మంటబెట్టి గరిటవేసి కలియబెట్టి యీకల్కద్రవ్యాలు . . . . . . కాకోళి, క్షీరకాకోళి, మేధ, మహామేధ, కారుపెసలు, కారుమినుములు, ఋషభకం, జీవకం, అతిమధురం, కలువగడ్డలు, ద్రాక్షపండ్లు, తవాక్షీరి యివి వక వక్కంటికి పలం చొ॥ కూర్చి ఆవుపాలు . . . . . . ఆనేతిలో కలిపి, మృదుపాకాన వండి, దించుకొని వడికట్టుకొని, యీ నెయ్యి రేపు, మాపు అరచేతిగుంటెడు పుచ్చుకొంటేను రక్తపైత్యాలున్ను శుక్లప్రమేహాలున్ను స్త్రీలకు భగందరాలున్ను మూర్ఛలున్ను శోణితవాయువులున్ను విసర్పులున్ను మానును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత చాల చెడ్డది. తప్పులు మెండు. శైథిల్యగ్రంథపాతములు చాలఁ గలవు.

ఇది డి. నెం 2408 గుఁన వర్ణింపఁబడిన గ్రంథమువంటిదే.

No. 2426. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 17½ × 1½ inches. Pages, 23. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Similar to the above.

Beginning :

పగడభస్మం—

పగడాలు సన్నంగా నూరి, జిల్లేడుపాలను తడిపి యెండబెట్టి మరునాడు తిరిగి, ఆపాలనే నిండా తడిపి మూసలో బెట్టి, చొమ్మిన (?) యేడు యెనిమిది పిడకలను పుటంవేసేది. పగడభస్మం అవును.

End :

మూలశంకకు—

రాసున్నం, ఇంగువ, చిన్నం, జిల్లేడు పాలనూరి అరికాళ్లు బట్టించి, మేక యెరువిపాగ వేసేది. శోలముఖి చెక్కపొడి పేడిపల్లరసాన కలిపి యిచ్చేది. ఆసనాన రావిచెక్కపొడి పెరుగులో నూరి

ఆసనానపట్టిస్తే 3 దినాలు పట్టిస్తే మొలలు వూడిపోయి మానును. జీడిగింజలు, నువ్వుపప్పు, చాయ పసుపు, పంచదార సమం చేసి రోటవేసిదంచి జీడిగింజలు పెచ్చులు తీసివేసి పోకంతవుండ గేపు మాపు పుచ్చుకునేది. ఇందుకు పథ్యం కందికట్టు వులవకట్టు ఆవునెయ్యి పాలున్ను.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

అనేకౌషధయోగములిందుగలవు.

No. 2427. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 15¾ × 1⅜ inches. Pages, 95. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 12*a*. The other work herein is 1*a*. Rasapradīpika.

Incomplete.

Similar to the above.

Beginning :

సూర్యావర్త రసం—

రసం ప. 1 గంధకం ప. 2 యీ రెండుతోయాలు కలుబందరసాన మర్దించి రాగిరేకులం బట్టించి యీ రేకులు మూకుటిలోం బెట్టి ఆమీద నొకమూకుడుమూసి మూకుడు కిందను పేడను మన్ను మెత్తి మెల్లనిమంటను వొకదినం పొయిమీదను వండేది. గాఢాగ్నిగామంటు పెట్టేది.

End :

దగ్గులకు—

వాకుడు పిందెలు, పూవులు, చిగుళ్లు, ఉప్పు, యివి నూరి, యిండుపుకాయలంతలు, మాత్రలు చేసి తవుటిని పొదిపి రెండు మూడు వుండలు ప్రొద్దునా సాయంత్రం యిచ్చేది. ఇందుకు పథ్యం పులుసు మజ్జిగలు, మానేది. ఇచ్ఛాపథ్యం.

ముట్టుశూలకు—

వేపచిగురు యిండుపుకాయంత వెన్నతో నూరి అయినా పొదిగి అయినా యిచ్చేది ఇందుకు పథ్యం మీతాదు. ఎంత నొప్పి అయినా మానును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథ పాతములు లేవు.

ఇందనేకౌషధయోగములు గలవు.

ఇందలి గ్రంథాంతరము 1*a* రసప్రదీపిక.

No. 2428. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 17 × 1¼ inches. Pages, 116. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, very bad and full of mistakes.

Begins on fol. 20*a*. The other work herein is 1*a* Rasapradīpika.

Complete.

Similar to the above.

Beginning :

వాయువులకు, వ్రణాలకు—

కొత్తకుండ రెండుకుంచాలు పట్టేదిగా తెచ్చి యిందులో నల్ల జీడిగింజలు మానెడు పోత్తి పోసేది. గుగ్గిలం నాల్గు టంకాల యెత్తు సాంబ్రాణి మూడు టంకాల యెత్తు బొమ్మ జెముడు రెండు శేర్లు యిందులో పోసి, వాసెనకట్టి యీ వాసెనమీద మంచి ఫిరంగిచెక్క వి. 1 టంకం రెండు డబ్బుల యెత్తు చూర్ణంచేసి వస్త్రఘాళితంచేసి, వాసెనమీద పోసి పైని మూకుడుమూసి చీరమన్నులు యిచ్చి, పొయిమీదవుంచి మూడు జాములు సన్న సెగను మంటచేసివుంచేది. ఈ క్రిందవున్న సారం యావత్తు ఫిరంగి చెక్కను పట్టేటట్టుగా మంటపెట్టేది. ఆవెన్క తీసి అర్చిదాచేది. ఇది అనుకూలం చొప్పున యిచ్చేది. ఇది వాయువులకు వ్రణాలకు శకరోగాలకు అన్నింటికి అక్కరకు వస్తుంది. ఇందుకు ఇచ్ఛాపథ్యం.

End :

శుద్ధిచేసినరసం 8 పలాలు, 2 పలాలు గంధకం యీ రెండు యేయించినది యెత్తుకొని రెండు పలాలు నురేకారంవేసి పొడిచేసి కుప్పెను పోసి ఆఱుజాములు వండేది. అది తనకుతా చల్లార కుండా నీళ్లు చల్లి తరువాత దించేది. ఇది జాతిలింగం.

(వి.వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

అనేకౌషధయోగము లిందుఁగలవు. ఇందలి గ్రంథాంతరము 1*a* రసప్రదీపిక.

No. 2429. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 17½ × 1⅜ inches. Pages, 137. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 23*a* of the ms. described under Sanskrit D. No. 13127.

Incomplete.

Sanskrit verses describing various medicines taken from ancient works are compiled in this. Many of these medicines are prepared with mercury as an ingredient.

Beginning :

రసోత్పత్తి స్థానాలు—

ధామాగ్నితప్తే దరదప్రదేశే తుషార శైలస్యశిలావకీర్ణం।
అనీయతే స్వాతపరం ప్రసిద్ధైరిదం హి సూతోద్భవనామనన్తి ॥

* * * *

గుల్మాలకు రక్తగుల్మాలకు—

సూరితం సూతతామ్రాభ్రం గంధకం మాక్షికం సమం।
మర్దయేచ్చిత్రకద్రావైర్య వత్సారయుతందినే।
త్రిగుంజం భక్షయేన్నిత్యం నాగవల్లీదళేన చ।
వాతగుల్మహరం ఖ్యాతం రసోయం శిఖిబాడబః॥

*   *   *   *

End :

ఊరబిండికి—

లశునం తిలపిష్టం చ గోభార్యా మత్స్యకొపకం।
వ్యాఘ్రపాదస్య విన్యస్తం గ్రామపిష్టస్య లక్షణం॥

టీక.—వెల్లుల్లి, తెలకపిండి, ఆవాలు, నల్లేరు, పులికడుగు.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ప్రాచీన వైద్య గ్రంథములందలి యౌషధయోగశ్లోకము లిందుఁగలవు. వాని యవతారికలు మాత్రము తెనుఁగుననున్నవి. రసౌషధయోగము లిందు విరివిగాఁ గలవు.

No. 2430. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $15\frac{5}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 64. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but contains mistakes.

Incomplete.

Similar to the work described under D. No. 2408 ante.

Beginning :

గుంటకలగరాకు రసం కుంచెడు, ఉసిరికకాయలరసఁ కుంచెడు, ఆవుపాలు కుంచెడు, నూనె కుంచెడు, కలకద్రవ్యాదులు-యష్టిమధుకం కటుకరోహిణి శ్రీగంధం కోష్టు దేవదారు సుగంధిపాల వేళ్లు తుంగముస్తలు యాలకులు ఆకుపత్రకం, నాగకేసరాలు, కలువదుంపలు చెంగనంపలు వట్టివేళ్లు. తామరదుంపలు, ఇవి ప్రత్యేకాలు నాలుగు మాళ్లెత్తులుగూడి చూర్ణంచేసి కలకపాకాన వేసి తైలపాకాన దించేది. ఈ చెప్పిన రోగాలు మానును.

తిక్తకోశాతకీ తైలం.

శ్లో. తిక్తకోశాతకీప్రస్థం అజాక్షీరం చ తత్సమమ్।
భృంగరాజరసప్రస్థం ఘృతం కుడుబసంయుతమ్॥
ఏరండతైలం కుడుబం పా? ర్థం తిలతైలకమ్।
(వితా)న్ మృద్వగ్నినా పక్వా్ నవవస్త్రేణ పేషయేత్॥
సర్వవాతం వినాశం చ పక్షవాతం చ సంధిజమ్।
శోఫం చ దక్కవాతం చ కుత్తవాతం చ శేషితః॥?

టీక. చేతిబీరసమూలమున్ను తొక్కితీసిన రసము కుంచెడు, మేకపాలు కుంచెడు, గుంటకలగరాకుఉపను కుంచెడు, నెయ్యి కుంచెడు, ఆమిదం కుంచెడు, నూనె అడ్డెడు, ఇవి అన్నిన్ని తైలం చిక్కవండేది. ఇందులో కలిపే కల్కద్రవ్యాదులు లవంగాలు, కటుకరోహిణి, యష్టిమధుకం,

శ్రీగంధం వట్టివేళ్లు కురివేళ్లు ఇవి చూర్ణంచేసి తైలంలోను కల్కపాకానవేసి తైలపాకానను దించేది. ఈ తైలం తలను అంటించుకున్నను, దేహమందు పట్టించుకున్నాను సకల వాతాలు మానును.

End :

> తాళకం పారగం సూతం వత్సనాభం సమం సమమ్।
> సర్వం భూనింబనీరేణ మర్దయేద్దోళ నేత్వతమ్॥
> వజ్రమూషాంత నిక్షిప్య విలేప్యా వస్త్రమృత్తికా।
> వాలుకాయంత్రకే పచ్యాద్ద్వియామం మందవహ్నినా॥
> సాంగశీతలముద్ధృత్య భాగపిత్తేన భావయేత్,
> గుంజామాత్రం ప్రదాతవ్యం సన్నిపాతాన్నిహన్తి చ॥
> లోకేంద్రరసనామోఽయం శంభునా పరికల్పితః।

టీక. హరిదళం ఇంగిలీకం నాభి ఇవి సమాంశాలు నేలవేంపాకురసాన మర్దనచేసి వజ్రమూషపెట్టి చీరమన్ను లిచ్చి వాలుకాయంత్రాన రెండు జాములువండి సాంగశీతలానబుచ్చి మేక చేందున మర్దించి గుంజామాత్రం అనుపానవిశేషాల యిస్తేను సన్నిపాతాలు మానును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములుగలవు.

ఔషధయోగములు పెక్కు లిందుగలవు. డి. నెం 2408 రున వర్ణితమైన గ్రంథము వంటిదే.

No. 2431. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $18\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 233. Lines, 5 or 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 42*a*. The other works herein are Vaidyaçintāmaṇi 1*a*. Cikitsāsārasaṅgrahamu 18*a*. Dūtādhyāyamu 39*a*.

Incomplete.

Contains Sanskrit verses taken from old medical works describing different kinds of medicines.

Beginning :

ఉత్తమాగ్నికుమారం—

పాదరసం నాభి రెండున్ను సమభాగాలు చిత్రమూలపురసాన దినం మర్దించి మూసలో బెట్టి వాలుకాయంత్రానదినం వండి తీసి త్రికటుకషాయాన మర్దించి భూమిపుటం వేసి పూటకు పాతికెత్తు చొ॥ యిస్తే దోషజ్వరాలు పురాణజ్వరాలు మానును.

విష్ణుచక్రరసం శ్వాసకాసలకు—

సింధూరం గోరోజనం చిత్రమూలం దంపరాష్ట్రం యివి సమాంశాలు అల్లపురసాన మర్దనచేసి సెనగగింజలంత తేనెతో యిస్తే శ్వాసకాసలు మానును.

* * * *

చెమటలకు—

పులవలు వేంపి చూర్ణం చేసి, నేలవేము కాల్చి చూర్ణంచేసి. అందులో కటుకరోహిణి చూర్ణం వస ఆవాలు చూర్ణాలు చేసి కలిపి దేహానపట్టిసే చెమట బెట్టుట మానును.

* * * *

వెఱ్ఱికుక్కకు—

నూనె లెస్సగా కాగగాను నిమ్మకాయంత వెంట్రుకల చుట్టవేసి మాడకాల్చి కలిపి ౫ దినములు మనిషికొలది యిస్తేను మానును. పత్యం చప్పిడి. తెలకపిండి తియ్యకూరలు ఆవునెయ్యి నీరు మజ్జిగ యిచ్చేది.

గోరుచుట్టుకు—

నిమ్మకాయ వుడికించి కట్టవచ్చును. తొండను కట్టవచ్చును. పాము కుబుసం కట్టవచ్చును. చిన్న వాళ్ల కింకిరి కట్టవచ్చును. దుష్టపాకు ఆముదాన వుడికించి కట్టవచ్చును. యిందుల వ్రణం పగులును. వెన్న వేంపాకు నూరి ఆముదాన పిసికి కట్టితేను వ్రణం మానును. అంతట నెయ్యిన్ని ఆముదమున్ను వుమ్మెత్తాకున్ను నూరి వుడికించి వేస్తేను, వ్రణం మానును. పథ్యం గెదరు (?) పుల్సు కారాదు.

పళ్ళ నొప్పికి—

ఉత్తరేణి ఆకు నలిపి పుక్కిట వుంస్తేను పండ్ల నొప్పి పోవును.

*   *   *   *

బట్టతలకు వెంట్రుకలు రావడానికి—

ఉసిరికపప్పు ఏనుగుదంతంమసి యీ రెండున్ను సమభాగాలు గుంటకలగరాకు రసాన మర్దించి లేపనంచేస్తే బట్టతలలు వెంద్రుకలు వచ్చును.

*   *   *   *

చీరతెవుల్కు—

ఉ. తంగెడువేరు చెక్కయు సుదారత నల్లని పత్తియాకునున్
సంగతి నుత్తరేణువరసంబును నొక్కొక ద్రవ్యమందులన్
సంగవిభూతిశర్కరయు సర్వమరీచముకూర్చి సేవచే
తం గడువేగమాను వసుధాస్థలి కాంతల చీర రోగముల్.

తే. తాటిరేకుల చూర్ణంబు తగిన పంచ
దార మిర్యంబుగూర్చుకు త్రాగినపుడె
లోలనేత్రల గర్భంబులోన నున్న
బలువిధంబుల తెల్లజీరలు దొలంగు.

*   *   *   *

రజస్వలకు—

• దాసనపువ్వులు నువ్వులు బెల్లం యివిన్ని ఆరునొకదినం పుచ్చుకుంటే రజస్వల అవును

E1

చేతికట్టు చి౹౹ ఆదిబచ్చకాన చి౹౹ రొయ్యపీతా చి౹౹ జున్ను చి౹౹ పావుదారు చి౹౹ గోరోజనం చి౹౹ సింధూరం దమ్మిడీ యెత్తు భాండవకర్పూరం దమ్మిడీ యెత్తు యీ దినస్సులు చిత్రమూలపు రసాన మర్దనచేసి యీ అవుషధం యిస్తేను గర్భవాయువ సంకటాలు మానును మహాకఠిన పథ్యం.

దొండదుంప రసం ౧ ౧ వెల్లుల్లిరసం ౧ ౧ యీ రెండు రసాలు వుడికించి యీ వుడికించిన రసం యిస్తేను గర్భవాయువులు మానును

వుల్లిరసంతోను యింగువ అరగతీసి కన్నుల కలికం వెయ్యను వెట్టతేనును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు గలవు.

ఇందనేకౌషధయోగములు గలవు. ప్రాచీన సంస్కృత వైద్యగ్రంథములయందలి శ్లోకములు కొన్ని గలవు. కొన్ని యోగములు చక్కని తెలుగు పద్యములయందును గలవు. రసవాదప్రక్రియను గూర్చిన కొన్ని యోగములందందు గలవు.

ఇందలి గ్రంథాంతరములు.—1*a* వైద్యచింతామణి, 18*a* చికిత్సాసార సంగ్రహము. 39*a* దూతాధ్యాయము.

No. 2432. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $14\frac{3}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 20. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

Similar to the work described under D. No. 2408.

Beginning :

పంపిన వేళ్ల చెక్క—తు.
పరిమ వేళ్ల చెక్క—తు.
నుక్కంది వేళ్లు—తు.
పరుపురొలగ వేళ్లు—తు.
ఆలగంటి వేళ్ల చెక్క—తు.
యినుకరాశి వేళ్ల చెక్క—తు.
పుట్టబోదురు సమూలం—తు.
పిల్లియాండ్రదుంపలు—తు.
యిటుముంగిదుంపలు—తు.
తెల్లజిల్లేడు వేళ్లచెక్క—తు.
దుష్టపువేళ్ల చెక్క—తు.
పాటివేళ్ల చెక్క—తు.
తెల్లయీసరగ వేళ్ల చెక్క—తు.
గుగ్గరపల్లేరు సమూలం—తు.
తిప్పతీగె వేళ్ల చెక్క—తు.
యిర్రిపాల వేళ్ల చెక్క—తు.
తెల్లగిడుగపు వేళ్ల చెక్క—తు.
బ్రహ్మదండి వేళ్లచెక్క—తు
వామిట వేళ్ల చెక్క—తు.
వాకుడు వేళ్ల చెక్క—తు.
వరగోగి వేళ్ల చెక్క—తు.
ఒంటుముడి—తు.
కాగితపు వేళ్ల చెక్క—తు.
వెరసి ౧౪.

సంటి చిన్నవాండ్లకు రక్తవిరోచనములు అయితే అవుషధం :—

గోరోచనం—చిన్నం
సిందూరం—చిన్నం.
ఆదిపచ్చి కానా—టం.
అక్కలకర్ర—కొంచం.
నల్లమందు—టం.
తంగేడు వేరుచెక్క—కొంచెమున్ను.
ఎలుసు వేరు చెక్క—కొంచెమున్ను.

ఇది నీళ్లను ముద్దనూరి, తెల్లనూరు పుల్లిపాయ నడుమను యీ ముద్ద వుంచి మన్ను మేగివుడికించి ఆ వెనుక నూరి మాత్రలు చేసి, పెసరగింజలంతలేసి చేసి రేపు ఒక మాత్ర మాపు ఒక మాత్ర యిస్తే కుదురును.

Eni :

తాచుపాము చర్మమున్ను మిరియాలున్ను నూనెతో మశిగా వేచి, నూరి యేడుదినాలు పట్టిస్తూన్నా నీళ్లుపోసుకోకుండా వుంటేను యీ రోగాలు కుదురును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత మంచిదిగాదు. తప్పులు చాలఁ గలవు. శైథిల్యము చాలఁగలదు. గ్రంథపాతములు లేవు.

ఇదియు డి. నెం 2408 రున వర్ణితమయిన గ్రంథము వంటిదే.

No. 2433. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 16⅛ × 1½ inches. Pages, 183. Lines, 5—8 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*, 38*b*, 108*a*, 150, 160 and 170. The other works herein are 39*a* Vaidyacintāmaṇi, 99*a* Ṣaḍrasanighaṇṭu, 151*a* Sahadēva Paśuśāstramu.

Incomplete.

Various medicines most of which are for the increase of vitality are described in this work.

Beginning :

సీ. నాకుడు సోడపత్రి వరగోగు నల్లుప్పి చిత్రియు దొగ్గలి చిత్రమూల
తెల్లుప్పి మునగయు ఎల్లగలిజేరును నేలమంలగయూ పారనిద్రగన్నె
గాడిదెగలపర కానుగ గలిజేరు అటికెమామిడి తూంటి యశ్వగంధి
ఎన్ను గుణంబులు పూహించి వైద్యులు బుద్ధిబలంబున పొందపఱచి
ఎండించి మూలముల్ ఖండించి రోలను నిడియు చూర్ణంబుగా నెత్తియదంచి
తీసియుబట్టను తేటగా గాలించి... ... ...మూర్ఖాః పాదమువను
ఉదయకాలంబున నుష్ణోదకము చేత నలుబది దినములు నరులుగొన్న
యనుబదివాయువులిరువది పైత్యముల్ సప్తదోషంబుల సంహరించు
వాతగుల్మశ్లేష్మవ్రణముల భోకార్శ్చస్ప్లీహోదరంబుల పీచమణచు
కాసశ్వాసలవాపు ఆసలు గుదియించు కడుపు రోగంబుల నుడుపుబలుపు
గలుగఁజేయును రోగగజసింహ ఐటూరు ఔషధమనగను అవని అమృత?
మనగఁ నొక్కటియేరు ఘనముగా ప్రత్యేక పాతాళ గరిడను వాతహరము
ఉదకంబుతో గంధమొప్పగాఁ దీసియు ప్రత్యేకమున సేవబలము సేయు
కందిపప్పును నూనెయు గారె కోడి మాంసములు మాని తక్కిన మాంసములును
కూరలును పులును నుజ్జిగనారిసంగములును గలవని చెప్పిరి యవని జనులు ?

* * * *

కురుపులకు మందు.—

కురుపుచితకకుంటేను మునగఆకు మైలతుత్థం, వస ఈ మూడు దినుసులు నూరి పట్టిస్తే చితుకును.

మానుమందు—

నూనె కాంచు నూరిపట్టిస్తే మానును.

* * * *

రాచపుంటికి— వేపాకు, నల్లనువ్వులు, పసుపు సైంధవలవణము సమముగా కలియనూరి పట్టించను మానును

Foll 38 b

End :

మఱ్ఱిపాల వత్తిపడిపి నొండబెట్టి వెలిగించి నీళ్లలో పడవేస్తే వెళ్లుచూపుంచును. నిమ్మకాయ ఆలో మాడెత్తు పాదరసంపోసి వాతమైనంపెట్టి అగ్గిలోపడవేస్తే మిట్టిపడును.

Foll 108

Beginning :

.........రాసేము శాయవచ్చును. యీా అవుషధం స్త్రీలు చూడకుండా వాచేది

Foll 150 b

End :

పెన్నేరు వేళ్లు ౮, వాముం ౯, బ్రహ్మదండి ౧౦, కరక్కాయలు ౧౧, యివి పొడిచేసి అర శేరెడు. గంజి తేటలో ౬ నెజల యెత్తుపొడిపోశి వడపోసుకొని తెల్లవారగట్ట తాగేది.

Foll 160

Beginning :

చెడురోగాలకు చికిత్స.—రసం గంధకం తాళకం, నేపాళం, వెలిగారం, త్రికటుకం, విషం, ఇవి సమాంశలు కలగరాకు రసాన కాంకరాకు రసాన అల్లపు రసాన ఇందులమర్దించి శనగగింజ తెత్తు వటకాలు అల్లపురసంలో యిస్తేను నాడేవచ్చిన జ్వరంమానును.

Foll 170

End :

సీ. ప్రత్యేకమునచూత (సూత) భస్మంబువామంబు, వెల్లుల్లిమహిషాక్షి తెల్లగాచు
నిష్కాముత్తెత్తు అన్నిటి యెత్తు బెల్లంబు, కలయ మర్దనచేసి కడకు దీసి
ఏడుదినంబులు ఎనయ కుద్వాలుగు, మాత్రలుగా జేసి రేపుమాపు
దిగ్రమింగి తొమ్మిదోదినము మజ్జనమాడ, మరియేమి ముట్టక కుండలంబు.
కంది కుప్పన్నమును రొట్టె కాక నీళ్లు, చప్పిడిగc జేసి బైటిసంచారమూడిగి
యున్న జనులకు రోగంబులుండ వెలఅచు.

(ఐ-వి.)—

అసమగ్రము. వ్రాంత యొక విధముగ నున్నది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు ఔషధయోగము లనేకములు సంస్కృత శ్లోకరూపములుగను, నాంధ్రపద్యరూపములుగను నున్నవి. వీర్యవృద్ధి స్త్రీద్రావణ స్త్రీవశీకరణ యోగములే ప్రచురముగ గలవు.

ఇందలి గ్రంథాంతరములు:—

39*a* to 98*a* వైద్యచింతామణి.

99*a* to 107*b* షడ్రస నిఘంటువు.

151*a* to 159*b* సహదేవ పశుశాస్త్రము.

No. 2434. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $5\frac{3}{4} \times 1$ inch. Pages, 18. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, very bad and full of mistakes.

Begins on fol. 14*a* of the Ms. described under D. No. 2379.

Incomplete.

Treatment for scorpion-sting, snake-bite, etc., is described in this.

Beginning :

తేలుమంత్రాలు—

సీతారామా వనవానుగొల్లం, సీతాకుమాయిలా రావునా ఫుచ్చిలా, శ్రీమహాదేవాంగు రాజ్ఞ.

తేలు యొక్క దిగకపుండేనా మిర్యపు గింజలు ఐదున్ను దుష్టపు ఆకులు మూడున్ను, చిదగ నడిచి యెడమభాగాన కుట్టితేను కుడిచెవులో బోసేది. కుడిభాగాన కుట్టితేను యెడమచెవులో బోసేది. తేలుదిగును.

End :

త్రికటుకం ముసుగవేరు కానుగవిత్తులు నూముపసుపు దూలగోంగిల విత్తులు పసుపు యివినూరి నీళ్లతో గల్పి త్రావించను యెలికె పాముల విషాలు నిశ్శేషమవును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత చాల చెడ్డది. తప్పులు చాలఁగలవు. శైథిల్య గ్రంథపాతములు చాలఁగలవు.

ఇందు పాము, తేలు, యెలుక మొదలగు విషజంతువుల విషముల విరుగుళ్లును, వానికి నలయు మంత్రములును చెప్పఁబడినవి.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2379 రున జూచునది.

No. 2435. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, paper. Size, 9 × 6⅞ inches. Pages, 14. Lines, 27 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

Similar to the work described under D. No. 2408 ante.

Beginning :

ఇది బ్రాహ్మడు చెప్పినది—

సారంగభస్మం—నుప్పికొమ్ములు ముక్కలుచేసి అది అవిసాకురసాన మూడు దినములు నానబెట్టి మూడోనాడు తీసి రెండు పుటాలు వేసితే తెల్లగా భస్మం అవును. మేహాన్కి శగరోగాల్కి మంచిది. స్త్రీలు సమర్త ఆడును. చన్నులు వచ్చును.

End :

తామ్రభస్మం, నేపాళగింజలు, ఆవుపాలతోనూరి అది రాగిదుడ్డుకు కవచంచేసి అది పుటం వేసేది. ఈలాగున ముప్పూటు వేసేది. కిలం హరించును. అది చెముడుచెక్క రసాన నేపాళ గింజలునూరి కవచంచేసి పుటం వేసేది. ఈలాగున మూడు పుటాలు వేసేది. అది భస్మంఅవును.

"సర్వధారి సం॥ చైత్ర॥ శు॥, ౫ గురువారం".

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది గాదు. తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

అనేకౌషధయోగము లిందుఁ గలవు.

ఇదియును డి. నెం 2408 రున వర్ణిత గ్రంథము వంటిదే.

No. 2436. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, paper. Size, 10 × 7¼ inches. Pages, 32. Lines, 26 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Sanskrit verses from Çintāmaṇi, Rasapradīpika and a few Telugu stanzas are compiled in this.

Beginning :

పువర్తి నరసింహులు చెప్పిన యోగం॥

జాతీఫలీ మాత్రలు—

లవంగాలు, తక్కోలప్పట్టు, జాపత్రి, జాజికాయలు, దాలిచిన్నిచెక్క, ఆకుపత్రకం, తాళీసపత్రకం, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, పొంగించిన వెలిగారం, కచోరాలు, వట్టివేళ్లు, జటామాంసి, నల్లమందు, సింధూరం, ఇవి అన్నీ చూర్ణంచేసి ఆవుపాలను మర్దించి, నానిన శనగ గింజలంత మాత్రలు చేసేది.

సీ. వినులోహములు పంచవిధములు శుద్ధ, లోహంబును భానులోహంబనఁగ
లోహాఖ్యమును విశ్వలోహంబనఁగ ధాతు, లోహంబనఁగ పంచలోహమనఁగ
శుద్ధలోహము వెండి శుభహేమతామ్రంబు, కర్కలోహంబు కాంతాయసములు
ధరపూతిలోహంబు తగరము సీసము, కడుమిశ్రలోహ మిత్తడియు కంచు
నైదుఁ గూడిన ధాతులోహంబటంచ్రము, లోకరంజనమగు నవలోహములకు
భేదములు శుద్ధులును గుణామోదములును, తెలియఁ జెప్పెద నాత్రేయ ధీవరేణ్య?

* * * *

కంచి నరసింహులు చెప్పిన పలాస్త్రి—

సఫేదా తు. ౨, మురుదారుచిన్ని తు. ౪, పాంతుత్థం తు. ౧, కర్పూరం తు. ౪, పాదరసం తు ౪, మైనం తు. ౨, కొబ్బరినూనె తు. ౮, యివి పలాస్త్రి చేసేక్రమం—నూనె కాంగుతూ వుండగా యీ చూర్ణం పోసి ఆవెన్క మైనంవేసి కల్పిదించి గుడ్డను రాచివేసేది. ఇది మాను పలాస్త్రి.

సీ పరకలు రెండును పాతికె పాతికె. ద్వయమద్దు గద్దుగ ద్వయమురూక
రూకలు పదిమాడ రూఢిమాడలుమూడు, తులములేరు (?) గూడె వెలయుపలము
పలములు నాలుగు బరువడిశేరగు నొనరంగశేరులై దొక్కవీశ

* * * *

వీశలవిరెండు చొక్కటానినదటంబు, నయిదటంబుల నాలుగు మణుగనంగ
పరగ మణుగులు పన్నెండుబారువగును.

* * * *

End :

గారడి విద్యలు—

కావిచిగుళ్లు నలిపి నిప్పుసల్ప పద్మను. కాలదు. మనుష్యులు అంతా, పశువులు మృగాలు వలె తలవేసి చూస్తే అగుపడగలందుకు—పుల్లింకపిట్టను పట్టి తెచ్చి మాడ్చి ఆవునేతితో నూరి నేత్రాల వుంచుకొని చూస్తే అన్ని మృగాలువలె వుండును

కనుకట్టు—

హంస పావురాయి పిట్టరెట్టానున్న యొఱ్ఱ ఆరటిదుంప యీ రెండునూరి ముద్దచేసి యెండ బెట్టి, కాసింతముద్ద పేడనీళ్లను కల్పి చల్లితే కనుకట్టు.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు చింతామణి రసప్రదీపిక మొదలగువానియందలి సంస్కృత శ్లోకయోగములును, ఆంధ్ర పద్య యోగములును చేకూర్పఁబడినవి. లోకవాడుక మందులును కొన్ని తెల్పఁబడినవి.

No. 2437. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $17\frac{3}{8} \times 1\frac{1}{3}$ inches. Pages, 50. Lines, 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, bad. Contains mistakes, Incomplete.

Similar to the work described under D. No. 2408 ante.

Beginning :

.... భూతి ఒకపాలు, నల్లమందు ఒకపాలు, పటికి ఒక పాలు, పుప్పుగల్లు ఆర పాలు యీ నాల్గు దినస్సులు కంచుముమీద బెట్టి....................నీళ్లతో తెస్సగా కడిగి కరాటములో బెట్టి కన్నులకు బెట్టితేను, నేత్రవాయువులు మానును.

* * * *

ముట్లు అయ్యేటందుకు—

పాత బెల్లం పావుసేరు తెచ్చి కలంజీలు పైసా యెత్తు, వుల్లెంగ విత్తనాలు పైసా యెత్తు యివి సమంగా కషాయంబెట్టి యేడు పూటలు పుచ్చుకుంటేను ముట్లు అవును. పత్యం చప్పిడి.

End :

పిప్పళ్లు, పిప్పలిమోడి, చవ్యం, చిత్రమూలం, యాలకులు, ఆకుపత్రి, దాచినీచెక్క, నాగకేసరాలు, లవంగాలు, వాముపుప్పొట్టు, జాజికాయలు, జాపత్రి, మిరియాలు, దేవదారు చెక్క, దుంపరాష్ట్రం, కోష్టు, వాయువిళంగాలు, గంటుభారంగి, తాళీసపత్రి, శొంఠి, చింతపువ్వువర్ణం, పరంగిచెక్క యిరువైతులాలు యీ చెప్పిన దినుస్సులు యిరువై తులాలు వస్త్రఘాళితంచేసి రేపు తులం, మాపు తులం తేనెతో గాని నేతితో గాని వుడుకునీళ్లతో గాని కలిపి యిష్టమైనట్టు పుచ్చుకునేది. గాలిదగులని యింట్లోవుండి పాలు నెయ్యితో అన్నం బుచ్చుకునేది. పులుసు వుప్పు వర్జ్యం ఈ చొప్పున యిరవై దినములు మందు యిరువై దినములు పైపథ్యం చేసినవారికి వాయువులు జ్వరాలు నవవున్న కుష్టువులు వ్రణాలు మానును. పైత్యంతోగూడిన శ్లేష్మాలు మానును. ఇది వ్రణదారు చూర్ణం.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది కాదు. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు చాల గలవు.

ఇదియు డి. నెం 2408 రున వర్ణింపఁబడిన గ్రంథమువంటిదే.

No. 2438. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 3. Lines, 5 on a page. Character Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Begins on fol. 10*a*. The other work herein is 1*a* Nāmaliṅgānu Śāsanamu,

Incomplete.

Medicines for gonorrhœa are described in this.

Beginning :

శగసంకటాలకు—

పిచ్చికారీచేసే విధం—

రసకర్పూరం దమ్మిడి యెత్తు, మైలతుత్థం దమ్మిడీ యెత్తు, పాలతుత్థం దమ్మిడీ యెత్తు, యింగిలీకం యాగాని యెత్తు, మంచినీలి మందు రెండు చిన్నాలు, పోకచెక్క కాల్చినమసి, యివి చూర్ణం చేసి నాలుగు డబ్బుల యెత్తు, నీళ్లతో కల్పి పాతికె యెత్తు కల్పి పిచ్చికారీచేసేది. ఎంత శఖసంకటమయినా కుదురును. ఇచ్ఛాపథ్యం.

End :

అలువా—

శొంఠి యెత్తు నె ౪, పిప్పళ్లు యెత్తు నె ౪, మిరియాలు యెత్తు నె ౪, అక్కలకర్ర యెత్తు నె |, వాయువిళంగాలు యెత్తు నె ౪, లవంగాలు నె ౪, శారపుచక్క నె |, విషముగోలు నె ౨, సాలామిశిరి నె ౩, కబాబుచిన్ని నె ౧౪, జాఘరాపువ్వు నె ౫, తెల్లతెగడ నె ౨౪, యాలకులు నె ౧, ఆకుపత్రకం నె ౩, అష్టసరం ౧౪, బోడరసం? నె ౧౪, ఇంగిలీకం నె ౧, గొబ్బిగింజలు నె ౮, జంగిఆరడా నె ౧, మరాటిమొగ్గలు నె ౨, చీనిపంచదార నె ౩.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులు గలవు, శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు సెగరోగమునకు సంబంధించిన ఔషధయోగములు కొన్ని చెప్పబడినవి.

ఇందలి గ్రంథాంతరము.—1a నామలింగానుశాసనము.

No. 2439. ఔషధయోగసంగ్రహము.

AUṢADHAYŌGASAṄGRAHAMU.

Substance, palm-leaf. Size, 16¾ × 1½ inches. Pages, 17. Lines, 7 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a* of the Ms. described under Sanskrit D. No. 13204.

Incomplete.

This gives the prescriptions mainly for the treatment of eye diseases. The treatment for dysentery is also described in this. The name of the author is not known.

Beginning :

కండ్ల నొప్పికి.—కశిమియాకు రసం శే ౧|, పిప్పళ్లు తు. ౦|, మిరియాలు తు. ౦| కూడా కలుపుకొని ౪ దినాలు త్రాగితే యెటువంటి నొప్పులైనా మానును. పత్యం ఆవపులుసు సూనె వర్జ్యం.

End :

మేక మజ్జిగకాంచి వడపోసి సైంధవలవణంవేసి పుక్కిటబెట్టి పుక్కలించి యూంచేది. రస దోషం చెక్కదోషం మానును. పుండ్లు పంటినొప్పులు మానును. పథ్యం చప్పిడి చేసేది. ఫిరంగి చెక్క డి కట్టించినందుకు? శానఃగాకు కోశి చూర్ణంచేసి సోలెడు చూర్ణానికి మిరియపుపొడి నెయి, కవిరి నెయి కలిపి ముంతలోపోసి కట్టించినప్పుడు రేపు నున్నంపట్టెడు, మాపునున్నం పట్టెడు నాల్గుపూటలు తినేది. పథ్యం విడిపించి మళ్లీ చెక్కతినిపించేది.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ముఖ్యముగా నేత్రరోగౌషధయోగములిందు జెప్పంబడినవి. అతిసారౌషధయోగములును గలవు. కర్తపేరిందుఁ గానరాదు.

No. 2440. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 12 × 1¼ inches. Pages, 66. Lines, 4—6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

Similar to the work described under D. No. 2408 ante.

Beginning :

బిడ్డగన్న నంజుకు—

జుట్టుపు వేరు, పొడపత్ర వేరు, ములువుస్తెవేరు .. ..చూర్ణం వస్త్రగాలితంచేసి నున్నవిడెడు యించుక మిరియపు పొడి వేడినీళ్ల కలుపుక త్రాగేది. ఆవు పంచితానగాని మేక పంచితానగాని త్రాగితే బిడ్డగన్న నంజుమానును.

ప్రమేహానకు—

అరటిపండు మూడు తునకలుచేసి నాటిలోను మూడు రొట్టల కానరాకుండపెట్టి దినాము న్ను మూడున్ను మింగించేది. ఏడు దినాలుతింటే ప్రమేహం మానును.

* * * *

బల్లికాటుకు—

ఉత్తరేణి వేరు సమూలం నూరి పూయును బల్లికాటు మానును.

End :

కన్నులు పొరలు గప్పినందుకు.

చత్వారికి—

నూపప్పులు ౨౦, భోజపూవులు ౫౦, మిరియపు గింజలు ౬, పిప్పళ్లు ౬ యివియంతా పట్కంన్ను కలితొనూరి తగుపులు చేసేది యెండించి కలినిరాచి కన్నులంబెట్టితేను మానును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత బాగుగలేదు. తప్పులుమెండు. శైథిల్యగ్రంథపాతములు మెండు.

ఇదియు డి. నెం 2408 రున వర్ణితమైన దానివంటిదే.

No. 2441. ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Substance, palm-leaf. Size, 13½ × 2¼ inches. Pages, 26. Lines, 10 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

Medicines described in different works are compiled in this.

Beginning :

మహాకుండల్యాదిలేహ్యం—

పుప్పివేరు ప. ౧౦౦, వాకుడు ప. ౫౦, సెవియం ప. ౫౦, తెగడ ప. ౧౦, దశమూలాలు ప. ౧౦ గెంటుబారంగి ప. ౨౦, పిప్పలిమూలాం ప. ౨, చిత్రమూలం ప. ౨, ఇంతవట్టున్ను కొట్టి చూర్ణంచేసి కుండలో వేసి నాల్గు తూముల నీళ్లుపోసి అందులోను సరళ దేవదారు యీ రెండున్ను నూరు పలాలు కొట్టివేసి అష్టభాగంగా కాచుకొని యిందులోను పాత బెల్లం నూరు పలాలు కొట్టివేసి పాకంపట్టి ఇందులో వేసే చూర్ణద్రవ్యాలు పిప్పళ్లు ౨౦ పలాలు, దీప్రదాక్ష ప. ౫, జాజికాయ జాపత్రి ఏలకులు, లవంగాలు జీలకర్ర ఓమం, యింగువ, త్రిఫలాలు, గెంటుభారంగి, కర్కాటకశృంగి యివి ఒక్కొక్కటి ప. ౪ మిరియాలు ప. ౪, శొంఠి ప. ౪, అతిమధురం ప. ౭ యింతమట్టుకు కొట్టి చూర్ణంచేసి పాకంపట్టి పాకంలో వేసి రెండు శేర్లు తేనె పోసి పక్వంగా లేహం చేసి దించుకునేది. ఈ లేహం పూటకు ౭ వరహాలు యెత్తు సేవించేది. దీనిగుణాలు కాస, శ్వాస, క్షయం, అగ్నిమాంద్యం, శూలవేకులు గ్రహణులు. బల్లలు సహాగుణమౌను.

End :

న్యాలతాటిగెడ్డలు, సన్నరాస్న, చూర్ణంచేసి తేనె .. .. శ్వాసందగ్గుమాన్ను. గెవ్వాకు పసరు పట్టెడు తాగిస్తే క్షయం పుబ్బసం, శ్వాసంమాన్ను. కరకాయలు శొంఠి, తుంగ ....

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులుగలవు. శైథిల్య గ్రంథపాతములు గలవు. ఈఁయాకుల సంఖ్య క్రమము చొప్పున లేదు. కావున విషయమును అందదుకులుగా నున్నది. ఇందుఁ బెక్కులు ఔషధయోగములు గలవు. ఇవియెల్ల నొక్క గ్రంథములోనివి గావు.

No. 2442. కాయచికిత్సలు.

KĀYACIKITSALU.

Substance, palm-leaf. Size, 17⅝ × 1¼ inches. Pages, 15. Lines, 6 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 58*a* of the Ms. D. No. 2458.

Incomplete.

A metrical work describing several valuable medicines. Vīra Kṛṣṇa is probably the name of the author.

Beginning :

క. శ్రీలలనా పరిణయ లీ, లాఁలితా కల్పకల్పలతికారుచిర
శ్రీలాలిత శుద్ధాంత ను, శీలజనా వనవిలోల శ్రీగోపాలా!

* * * *

సీ. గోపాలకులమున గుణశీవేకాఢ్యుడై, నారాయణుఁడు మహోదారుఁడగుచు
సర్వజ్ఞుడై సుదర్శనయతి ప్రవరుఁడై, సరసాత్మనులభుఁడై సత్వఘనుడు
తనపోషణముఁజేసి తల్లియై హితధైర్య, మతులిచ్చి తండ్రియై మహిమదాల్చి
వివిధవిద్యలొసంగి విజ్ఞానగురుఁడయి, దీర్ఘదైన్యము దీర్చ దేవుఁడైన
వాఁడు ధర్మసత్యవాత్సల్యశీలుఁడు, సూరిబృందవినుత శుభచరితుఁడు
తనకు సర్వసఖుఁడు దనరుసంపదలిచ్చు, ననియె వీరకృష్ణుఁడనఘుఁడిలను.

చం. సరసిజనాభ సేవకుఁడు సద్గురుపాత్రసుదర్శనేంద్రస
ద్గురుకరుణావలోకనుఁడు గోపుని బాలకుఁడద్భుతోల్లస
చ్చరితుఁడు వీరకృష్ణుఁడిల సాధుమనీషుతంబొనర్చుచున్
బరిమళరంగదేశ్వని శుభాశ్రయమూర్తిని బూని నెమ్మదిన్.

* * *

క. ఆయుర్వేదరహస్య, న్యాయములన్ మఱియు నుచితనానారచనో
పాయంబుల గోపాలుఁడు, కాయచికిత్సలను బద్యకావ్యము చేసెన్.

సీ. కలుషామయఘ్నంబు కనకసిందూరంబు ననుపాన సమ్మేళనక్రమంబు
పారదఫణిలింగ పాషాణసౌవీర గంధకాద్యౌషధ బంధవిధులు
గుల్మకుష్ఠవ్రణ గూఢవిసర్పాది దుర్నివారవ్యాధి దోషగతులు
వేదనార్తులఁదీర్చు వివిధచికిత్సలు ధాతువర్ధన గర్భధారణములు
మఱియు ధన్వంతరీరితమతము లెల్ల విమలమతులకు జగతిని విశదమలరఁ
దెలియఁజెప్పెద ననుగోపి దేవికొడుకు వీరరాఘవకృష్ణుండు విష్ణురతుఁడు.

మత్తకోకిలము—

మంత్రవాదరహస్యముల్ బహుమర్మవిద్యలు జాలముల్
తాంత్రికంబులనేకముల్మఱి తత్వనిర్ణయముల్మహా
యంత్రకల్పన సాధనల్విజయ ప్రధాననిదానముల్
తంత్రసత్తమమానుదర్శన దాసగోప కృతిం దగున్.

End :

తెల్ల పుల్లిగడ్డలు ఉదయాన్నే లేవకముందు పక్కను వుంచుకుని ౪౧ దినములు తింటే తెల్ల కుష్ఠులు హరించును. వెఱ్ఱులకు జీలకఱ్ఱ నిమ్మపండ్లరసాన నానవేసి ఆరనిచ్చి నూరి నీళ్లలోకల్పి లోపలికి యిచ్చి ముసిముసియాకు పసురు శిరస్సున మర్దనాచేసేది. పదియేను దినములకు సకలమైన వెఱ్ఱులు హరించును.

(వి-వి.) —

అసమగ్రము. ఆదినుండి కొంతభాగమేకలదు. వ్రాఁతమంచిది. తప్పులుగలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పద్యరచనమిది. ప్రశస్తమైన యౌషధయోగములు కొన్ని యిందుఁగలవు. గ్రంథకర్త పేరు సరిగా నెఱుఁగరాదు. వీరకృష్ణుడనునది కర్తపేరైనను గావచ్చును. ఇందలి గ్రంథాంతరమును డి. నెం 2458 లున జూచునది.

No. 2443. గదనిగ్రహము (సటీకము).

GADANIGRAHAMU (SAṬĪKAMU).

Substance, palm-leaf. Size, $13\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 608. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

This contains the Gadanigraha of Sōḍhala together with a Telugu commentary which is not quite correct. It contains also medicines described in other works.

Beginning :

నానాతంత్రవిహీననాం భిషజామల్పమేధసాం।
సుఖం విజ్ఞాతుమాతంకమయమేవ భవిష్యతి॥

నానాతంత్ర = నానాశాస్త్రముల యొక్క తెలివిని విహీనానాం = హీనవైద్యులైన భిషజాం = అవైద్యులు అల్ప = అల్పమైన, మేధాసాం = బుద్ధిగలవాళ్లయిన సుఖం = సౌఖ్యమును, విజ్ఞాతు = ఈశాస్త్రం తెలియక, ఆతంకం = వ్యాధిఅను భయము, అయమేవ = ఇదియే, ఆవైద్యులకు భవిష్యతి = కాంగలదు.

నిదానం పూర్వరూపాణి రూపాణ్యు పచయస్తథా।
సంప్రాప్తిశ్చేతి విజ్ఞానం రోగాణాం పంచధా స్మృతమ్॥

నిదానం = రోగలక్షణాలు, పూర్వరూపాణి = మునుపటి రూపాలున్ను, రూపాణి = అప్పుడు కానవచ్చే రూపాలున్ను, ఉపశయః = అవృద్ధింబొందుటను సంప్రాప్తిః = ఆరోగము ప్రాప్తించిన విధమున్ను ఇతి = ఈ చెప్పిన ప్రకారము విజ్ఞానం = తెలియవలెను, రోగాణాం = రోగముల యొక్క పంచధా = అయిదు ప్రకారాలున్ను స్మృతం = జెప్పెను.

End :

అల్లం చిన్న తునుకలుగాకోసి, వేంచి రోలవేసి కుమ్మేది. మిరియాలు ర మాడల యెత్తు, పిప్పళ్లు ర మాడల యెత్తు...పిప్పలి ముప్పది మాడల యెత్తు ఉసిరికపప్పు, మంచిగంధం యష్టిమధుకం, లవంగాలు పత్రకం, యాలకులు, లవంగపుచెక్క, యిప్పపువ్వు.

* * * * *

నేలవుసిరికె, రెడ్డివారి నానబాలున్ను పాలగలుపుకు త్రాగను గర్భం నిల్చును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు చాలఁగలవు.

సోఢలకృతమగు గదనిగ్రహమను వైద్యగ్రంథము తెలుఁగు టీకతోనున్నది. ఆటీక సరియైనది కాదు. ఇంకను వేర్వేరు తీరుల యౌషధ యోగములుఁ గొన్ని యిందుఁగలవు.

No. 2444. చికిత్సాసారసంగ్రహము (సటీకము).

CIKITSĀSĀRA SAṄGRAHAMU (SAṬĪKAMU).

Substance, palm-leaf. Size, $12\frac{3}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 426. Lines, 5—8 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

This contains Sanskrit verses taken from different works together with a commentary in simple popular Telugu language.

Beginning :

హరినీల దళశ్యామం హరిద్రా వర్ణవాససమ్।
హరింధ్యాయేత్యేతి......... ...స్థితం॥

టీక॥ యింద్రనీలదళంవలె ......శ్యామువర్ణం గలవాని పీతాంబరం గట్టుకొన్నవానిని వర్ష భూమన్న ...గొన్నవానిని శ్రీహరిని యెల్లప్పుడున్ను ధ్యానముచేతును.

సారమేవ సముద్ధృత్య చికిత్సిత మహోదధేః।
క్రియతే బాలబోధార్థం చికిత్సా సారసంగ్రహః॥

టీక॥ చికిత్స అనే సముద్రంవల్ల సారం పుచ్చుకొని బాలులకు తెలిసేటట్టుగాను చికిత్సా సార సంగ్రహం చెప్పంబడెను.

End :

విషముష్టితైలం.

శ్లో॥. విషతరుఫలమజ్జా ప్రస్థయుగ్మేన శిగ్రు స్వరసలికుచవారి ప్రస్థమేకైకశశ్చ
కనకవరణచిత్రా పత్రనిర్గుండికా స్నుక్ సురసతురగగంధా వైజయంతీరసస్య॥
పృథగితి పరికల్ప్య ప్రస్థభాగేన సర్వం విషతరుఫలమజ్జాతుల్య తైలేన యుక్తం
స్వరసమపి చ చించా పీలుశైలేయకార్ద్ర ప్రభవమపి చ సర్పిః క్షీరపత్రోత్థతైలం॥
సకలమపి మిళిత్వా తైలతుల్యే విపక్వం ....కుష్ఠసింధూత్థయుక్తం
దహనమిసికణానాం చందనైలాలవంగ నతనఖశిఖిరాస్నా వాలుకానాం విపక్వం॥

దహతి సకలవాతాన్ ఘోరరూపానసాధ్యాన్ ప్రతిదినమనులేపా ద్వ్యత్యయుక్తస్య జంతోః ?

టీక. మునిణిపండ్లరసం నం। జిల్లేడురసం నం। మునగరసం నం। నిమ్మపండ్లరసం నం 1 వుమ్మెత్తాకురసం నం। ఉలిమిరియాకు రసం నం। ఆముదపాకు రసం నం। వావిలాకు రసం నం। చెముడురసం నం। తులశిఆకురసం నం। పెన్నేరు రసం నం। తక్కిటఆకురసం నం। .

. . . .

కల్కద్రవ్యాలు। వెల్లుల్లి। దేవదారు। యష్టిమధుకం। చెంగల్వకోష్టు। సైంధవలవణం। చిత్రమూలం। సదాపవిత్తులు। పిప్పళ్లు। మంచిగంధం। యాలకులు। లవంగాలు। గంధ్యతగరం। నఖంచిప్పలు, నెమూరశిఖి। దుంపరాస్న యివి ఒక్కొక్కటి పావుశేరు లెక్కను చూర్ణంచేసి తైలంలోను కలిపి తైలపక్వాన వండేది. ఈ తైలం లోపలికిన్ని అభ్యంగనంశాయంగాను యెనభైనాలుగు వాయువులున్ను మానును. ఆవపులును వుప్పు స్త్రీగోష్టివర్జ్యం.

(వి-వి.)—

అసమగ్రము వ్రాంతకన్నడమోడిగనున్నది. తప్పులు గలవు. శిథిలతమము. గ్రంథపాతములు మెండు.

ఇది సంస్కృతము డి. 13142 నెంబరున వర్ణించిన గ్రంథమే. ఇది సంస్కృత చికిత్సా గ్రంథములనన్నియు నవలోడించి బాలబోధార్థము సులభముగను సంగ్రహముగను చెప్పఁబడిన గ్రంథము. దీనికి తెలుగు టీకయుఁ జక్కని వ్యవహార భాషలో గంథకర్త్రభిప్రాయాను యాయిగ నున్నది.

No. 2445. చికిత్సాసారసంగ్రహము (సటీకము).

CIKITSĀSĀRASAṄGRAHAMU (SAṬĪKAMU).

Substance, palm-leaf. Size, 18⅜ × 1⅜ inches. Pages, 42. Lines, 5 or 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Begins on fol. 18*a* of the Sanskrit Ms. described under D. No. 13096.

Incomplete.

Same work as that described under No. 13143 of Sanskrit Descriptive Catalogue.

Similar to the above.

Beginning :

వ్యాయామతీక్ష్ణరూక్షాధ్య మద్యమత్స్యాదిసేవనాత్
అజీర్ణాతివిగా (?) శ్చమూత్రకృచ్ఛ్రం సదా భవేత్॥
మూత్రం వేగాన్ముహుర్ముక్తం భవేదల్పాల్పముత్కటం
మేఢ్రమధ్యే వేదనం చ కుక్షౌ గుల్మవికారకృత్
మూత్రకృచ్ఛ్రమిదం జ్ఞేయం వాతజం వైద్యపుంగవైః॥

టీక. వ్యాయామంవల్లను । తీక్షమైన కారాలవల్లను । కల్లువల్లను మత్స్యాలవల్లను । యీ వస్తువులు పుచ్చుకోవడం వల్లను । అజీర్ణాలవల్ల మూత్రకృచ్ఛ్రాలు పుట్టుతున్నవని యెఱింగేది.

End :

మూలికాగ్రాహ్యదిన నక్షత్రాలు---

పుష్యార్కే గురుపుష్యే చ ? సుముహూర్తే దివాదినే
కృతోపవాసః పూర్వేద్యు స్నాత్వా శుక్లాంబరశ్శుచిః॥
పూజయిత్వాశ్వినీం మౌనం ప్రాఙ్ముఖోదఙ్ముఖో భవేత్
మూలికోత్పాటనం కుర్యాత్ బలిం దద్యాత్సురక్షితం॥
కృష్ణపక్షే చతుర్దశ్యాం భానుభౌమార్యవాసరే
పుష్యే పునర్వసౌ హస్తే మూలే రేవతిచాశ్వినీ॥
అనూరాయాం తు రవౌ పౌర్ణే మూలికోత్పాటనం శుభం॥

ఇతి శ్రీ చికిత్సాసారసంగ్రహే జ్వరచికిత్సాయాం జ్వరనివారణ బంధనమూలికాపహరణ ధారణ ధూపబలిస్సమాప్తః॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములంతగాలేవు.

ఇది సంస్కృతము డి. నెం 13143 రున వర్ణితమైనదే.

ముఖపత్రపుఁగుడియంచున నీక్రింది వ్రాఁతగలదు :—

"మర్ల వెంకయ్య ప్రతి"

ఇందలి గ్రంథాంతరములను సంస్కృతము డి. నెం 13096 రునఁ జూచునది.

No. 2446. దూతాధ్యాయము.

DŪTĀDHYĀYAMU.

Substance, palm-leaf. Size, $18\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 6. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 39*a* of the Sanskrit Ms. described under D. No. 13096.

Incomplete.

Similar to the work described under No. 13149 of Sanskrit Descriptive Catalogue

(వి-వి.)—

అసమగ్రము. వ్రాతమంచిది తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఇది. డి. నెం 13149 రున వర్ణితమయిన గ్రంథమువంటిదే.

ఇందలి గ్రంథాంతరములను సంస్కృతము డి. నెం 13096 రును జూచునది.

No. 2447. ప్రయోగరత్నావళి టీక.

PRAYŌGARATNĀVAḶI ṬĪKA.

Substance, palm-leaf. Size, 15 × 1¼ inches. Pages, 11. Lines, 7 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

This is a Telugu commentary on Prayōgaratnāvaḷi by Śrīkaṇṭha Śivapaṇḍita. It describes the medicinal properties of different drugs. The name of the commentator is not known.

Beginnin;:

ఇతి శ్రీ పరమశైవాచార్య శ్రీకంఠ శివపండిత విరచితాయాం ప్రయోగరత్నావళ్యాం కాతు కాధికారశ్చతుర్థః.

రత్న స్వర్ణాదిలోహానాం కర్పూరాగరుకుంకుమైః
సహకస్తూరికాదీనాం గుణదోషానుపాదితం॥

టీక. రత్నాలు। సువర్ణ మొదలైన లోహాలు। కర్పూరం। అగరు। కుంకుమకేసరం। కస్తూరి మొదలైన యొక్క? ద్రవ్యాలగుణాలు పరిపాటితో చెప్పేము.

End :

నిర్గంధమలినం రూక్షం కృష్ణం కిష్ణాం (?) జలూకవత్
దృఢలబ్ధం దళంపిష్టం బాహ్లీకం దశ ధాత్యజేత్॥

గంధంలేకుంట కఠినమైనను రూక్షమైంది నలుపైంది జలగవలె మెత్తనైనను దృఢమై యెరుక పడునటువంటి రేకులంగల్గినను లబ్ధమైనను యిట్టియింగుః విడిచేది ఇతి నిజరూపకం.

(వి-వి.)—

అసమగ్రము. మొదట కొన్ని పత్రములు పోయినవి. వ్రాత యొకమాదిరిగనున్నది. కాని నిర్దుష్టముగాదు. శైథిల్య గ్రంథపాతములులేవు.

ఇది పరమశైవాచార్య శ్రీకంఠ శివపండిత రచితమగు ప్రయోగ రత్నావళికిటీక. ఇందు వస్తువుల స్వభావములును వాని మంచి చెడ్డలును వర్ణింపబడియున్నవి. ఈ టీకాకారుని పేరిందు గానరాదు.

No. 2448. ప్రసంగ రత్నాకరము.

PRASAṄGARATNĀKARAMU.

Substance, palm-leaf. Size, 16 × 1⅓ inches. Pages, 17. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good, but full of mistakes.

Complete.

This is a collection of stanzas bearing on medicine, compiled by one Hējību-Rāmanna.

Beginning :

నమామి దేవదేవేశం శంకరం శూలపాణినం ।
ఉత్పత్తిస్థితిసంహార కారకం లోకకారణం ॥
నమామి ధన్వంతరిమాదిదేవం
సురాసురైర్వందిత పాదపద్మం ।
లోకే జరారుగ్భయ మృత్యునాశం
దాతారమీశం వివిధౌషధీనాం ॥
చండాలో రజకశ్చైవ కిరాతో క్షౌరకస్తథా।
దేవార్చకస్తు భైషజ్యం వర్జయేత్పంచమస్తథా॥

సాలియు తగకారసాలియు । మాలయు తంబళియు నంబి మంగలిచాకిౕ
మేలుగ వైద్యము నేర్చిన । పోలరు నిలువంగ యముని పోడికలగయౕ ?

సీ. పరికింపగావలె బహుభాషగల్గిన పండితేంద్రులగూడి భవ్యమునను
తాపసరసవాద గోపకిరాతుల సిద్ధదేశాంతుల చేతదెలిసి
అనుభవసిద్ధుల మునుల గ్రంథజ్ఞుల పౌరాణికులచేత ప్రౌఢిదెలసి
మారుదేశకులను మహిభాషచరులను రసికులవైద్య శాస్త్రములుగాంచి
చతురుడగుచు వైద్య శాస్త్రంబు జలనిధి నెడలుపచటిలోతు నెతకిచూచి
అరసితెలిసిచూచి అనువుగా తలపోసి నేయువాడు వైద్యశేఖరుండు.
క్రోధి సంవత్సర ఆషాఢ బహు ౧౧ గురువారం హెజీబు రామన్న వ్రాసెను.

* * * * *

శయనభాగ నిర్ణయః ।

ప్రాక్ఛిరశ్శయనే విద్యా ఆయుర్వృద్ధిశ్చ దక్షిణే ।
పశ్చిమే ప్రబలాచింతా మృత్యువేపి తథోత్తరే ॥

* * * * *

ఆషాఢ బ॥ ౧౨ శుక్రవారం హెజీబురామన్న వ్రాసెను.

గీ. పూర్ణచంద్రునిజూడు పుయ్యనెయ్యరికాల పల్లుచాల్రదోము పాలుద్రాగు
పొన్నగంటిచిత్రి చాలగా (?) భక్షించు చేదరాసివినిన చెడదుదృష్టి ॥

* * * * *

శుష్కమత్స్యాః స్త్రియో వృద్ధాః బాలార్కస్తరుణం దధి ।
రాత్రౌ శాకం రతిః ప్రాతః సద్యోబలహరాణి షట్ ॥

* * * * *

అవుషధాలు వుంచే బరిణెల నిర్ణయం.

ఉత్తమం వంశనాళం చ మధ్యమం కరిశృంగకం ।
అధమం మహిషీశృంగం నిర్వీర్యం దారుకాదిభిః ॥
అభ్యంగో వాతనాశాయ పైత్యనాశాయ భోజనం ।
వ్యాయామో వ్యాధినాశాయ శ్లేష్మనాశాయ సంగమం ॥
స్నానం చ పిత్తనాశాయ వాయునాశాయ మర్దనం ।
వ్యాయామః కఫనాశాయ జ్వరనాశాయ లంఘనం ॥
ఆషాఢ బ॥ ౧౩ శనివారం హెజీబురామన్న వ్రాసెను.

End

ఔషధ జీర్ణకాలాలు.

ఔషధంఘటికాజీర్ణం చూర్ణంతు ఘటికాద్వయం ।
లేహ్యం త్రిఘటికాజీర్ణం తద్వద్ఘృతరసాయనం॥
చతుర్థ ఘటికాక్వాథం పంచ శీతకషాయకం ।
యామమేకం తు లోహానాం పాషాణానాంతథైవతు ॥
రసాస్సప్తఘటేజీర్ణే సంపశ్యేతే పంచమేఘటే ।
షష్టమే స్వరసేజీర్ణే అన్నంయామద్వయే పిబ ॥
షష్టింవింశద్ఘటేజీర్ణే క్షీరాన్నం ద్వాదశం చ తత్ ।
చతుర్దశే చ దధ్యన్నం తక్రాన్నం చ త్రయోదశ॥
అష్టాదశే చ పలలం ఘృతాన్నం యామయుక్తకం ।
ఏతద్ధివ్యాదినాంప్రోక్తం జీర్ణసంఖ్యాయథాక్రమం ॥

ఒక్కవ్యాధికి దశవిధచికిత్సలు.

రసం రసాయనం లేహ్యం గుళికాఘృతతైలకం
కల్కం చూర్ణం కషాయం చ అంజనం దశధా భిషక్ ॥

శ్రోధినామ సం॥ ఆషాఢ బ॥ ౧౪ ఆదివారంవరకు హాజీబు రామన్న వ్రాసెను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాతమంచిది. తప్పులున్నవి, శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు హాజీబు రామన్నయను నతఁడు అప్పుడప్పుడు వ్రాసుకొనిన వైద్యప్రసంగోచిత శ్లోకములును పద్యములును గలవు.

No. 2449. బసవరాజీయము (సటీకము).

BASAVARĀJĪYAMU (SAṬĪKAMU).

Substance, palm-leaf. Size, 15⅝ × 1¼ inches. Pages, 67. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair and not free from mistakes.

Incomplete.

Similar to the work described under No. 13347 of Sanskrit D.C. Vol. 23.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

ఇది సంస్కృతము డి. నెం 13347 రున వర్ణితమయినదానింబోలినదే.

No. 2450. బాలగ్రహచికిత్స.

BĀLAGRAHAÇIKITSA.

Substance, palm-leaf. Size, 8¾ × 1⅛ inches. Pages, 20. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Complete.

The treatment for troubles that generally affect children below 12 years is explained in this. The treatment of women when pregnant is also explained herein.

Beginning :

శ్లోకః॥ బాలరక్షాం ప్రవక్ష్యామి అంగపార్థనరక్షణం।
ప్రజానాం చ హితార్థాయ ప్రీతా భవతు దేవతా॥

గర్భశూలలకు॥

మొదటినెల గర్భశూలలకు మందు. పద్మకం, వట్టివేళ్లు, ఇవి సమాంశాలు నీళ్లతోనూరి, పాలతోటి త్రాగితే శూలమానును.

రెండోనెల శూలకు॥ పల్లేరు సమూలమున్ను నేలతంగేడువేరు, కల్లుప్పుసమం నూరి త్రాగేది.

మూడోనెల శూలకు॥ తక్కోలపుట్లు, పద్మకం సమాంశాలు నీళ్లతోనూరి పాలతో త్రాగేది.

నాలుగోనెల శూలకు॥ పల్లేరు, చెంగల్వలు, సమూలమున్ను, తక్కోలం, చందనం సమం నీళ్ల నూరి త్రాగేది.

అయిదోనెలశూలకు॥ యీ నాల్గునెలల శూలమందులున్ను వేరేవేరే వరుసను త్రాగితే శూల మాని గర్భం నిలుచును.

ఆరోనెల శూలకు॥ పిప్పళ్లు, పుచ్చకాయపూల్లు, కలువపుంపులు, నాగకేసరాలు సమం నీళ్లతో నూరి పాలతో త్రాగేది.

యేడోనెల శూలకు॥ నెలగవేరు, నాము, రస ఖండచక్కెర, వరిబియ్యం సమాంశాలు నీళ్ల తోనూరి పాలతో త్రాగేది.

యెనిమిదోనెల శూలకు॥ గజపిప్పళ్లు, మూదీఫలపుసల్లు సమం నీళ్లనూరి పాలతో త్రాగేది.

తొమ్మిదోనెల॥ శిశువు జన్మించును.

బాల చికిత్సలు॥ బాలలకు మొదటిదినానను వాసవియను దేవత సోకును. మీదుచూచును నోరు వణకును, చనుగుడువడం మానును. ఇందుకు బలి విధానము నూరేసు ఆకున్ను, తగరమున్ను సమం మధ్యాహ్నమప్పుడు పూర ఉత్తరాన బోసేది.

*   *   *   *   *

మొదటి నెల బాలకు మానినియను దేవత సోకును. అందుకు వెంకి వచ్చును, కక్కును, బాడి అవును, యేడ్చును. యిందుకు బలి తెల్లని వంటకం: పాయసం మధువు పిండి, తామరపుష్పావళి నేచేసి మధ్యాహ్నమప్పుడు బలిపూరి తూర్పునబోసేది. పంచపల్వాల నీరార్చేది.

*   *   *   *   *

మొదటియేట బాలకు కామినియను దేవత సోకును. అందుకు వెంకివచ్చును, కక్కును, పలు గొరుకును, కడుపు వాడును, యేడ్చును, యిందుకు బలి, తెల్లని వంటకం, తెల్ల ఆవుపాల పాయసం, తెల్లని పుష్పాలు, గంధాక్షత ధూపదీపాలతో మూడోజామున పూరి ఉత్తరాన బోసేది. పంచ పల్వాల నీరార్చేది.

*   *   *   *   *

పన్నెండోయేట బాలకు దేవరయను దేవత సోకును, అందుకు వొడలు డస్సును, యీనె యెలుంగు పెద్ద నవ్వునవ్వును. యిందుకు బలి, పచ్చని వంటకము, యేడు అట్లు, యేడు యెర్రని పువ్వులు, గంధాక్షత ధూపదీపాలతో మధ్యాహ్నంవేళ ఆబాలకు బడిశి పూరివెలుపట పారబోసేది. పంచపల్వాల నీరార్చేది, ఇది బాల చికిత్సలు, యీ క్రమములచేస్తే బాలవ్యాధులు మానును.

End :

పంచపల్వ నిర్ణయం :—పంచపల్వాలన్నవి మామిడిరొట్ట, మద్దిరొట్ట, జువ్విరొట్ట, మర్రిరొట్ట, రావిరొట్ట, మరిన్ని జిల్లేడాకు, ఉమ్మెత్తాకు, గుంటగలగరాకు, గలిజేరాకు, దూర్వాలు యివిన్ని పంచ పల్వాలకు సరివచ్చును. యీ క్రియల లెస్సఅవును ... పంచపల్వాలు లేకుంటే యేదినున్నుల రొట్ట అయినా అయిదు దినున్నుల రొట్టలుగూర్చి పంచపల్వాలనవచ్చును. ఇవి శుభం, మంగళ మహా శ్రీశ్రీ జేయును.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు పసిపాపలకు పండ్రెండేండ్లవరకు సోకు గ్రహముల నిదానమును తచ్చికిత్సయు నానుపూర్వ్యగ వివరింపబడినది. తదుపోద్ఘాతముగ ముందు గర్భిణులకు ప్రసవ పర్యంతము గలుగు గర్భశూలలును వానిని వారించు విధమును వర్ణింపబడినది.

No. 2451. బాలగ్రహచికిత్స.

BĀLAGRAHAÇIKITSA.

Substance, palm-leaf. Size, 5¾ × 1 inch. Pages, 23. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, very bad and containing mistakes.

Begins on fol. 1*a*. The other works herein are 13*a*. Auṣadhayōgamulu 23*a* Śakunaviṣayamu.

Incomplete.

Similar to the above.

Beginning :

. . . . . . సమయాలం తకోలచందనం సమం నీళ్ల నూరి త్రాగేది . . . . .
. . . . శూలకు యీ నాల్గునెల శూలలు మందులు . . . .
త్రాగితే శూలమానిగర్భం నిలు . . . . పిప్పళ్లు ఉచ్చింతపండు కలు
వదు. . . . .

End :

పన్నెండోయేట బాలకు బయిరవ అను దేవత సోంకును, చిక్కును, వేంకివచ్చును. వెడవెడ నవ్వును, యిందుకుబలి, తెల్లనివంటకం, యెర్రని వంటకం, పప్పు, అట్లు యేడున్ను, నల్లపువ్వులు యేడున్ను..............డు. తోయాలతోను బడివిడిశి ఊరివెలపలబోసేది. పంచపల్యాల నీరార్చేది. గుణమౌను. బాలచికిత్సలు యీ క్రమానచేస్తేను. బాలల వ్యాధులు మానును.

(వి-వి)—

అసమగ్రము. వ్రాత మంచిది గాదు. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు చాలఁ గలవు.

ఇందలి గ్రంథాంతరములు—ఇది డి. నెం. 2450 గున వర్ణితమయిన గ్రంథము వంటిదే.

13-*a*. ఔషధ యోగములు. 23-*a*. శకునవిషయము.

No. 2452. బాహటసారాదికము.

BĀHAṬASĀRĀDIKAMU.

Substance, palm-leaf. Size, 15¾ × 1⅛ inches. Pages, 104. Lines, 4 or 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

The first few leaves contain portions from Bāhaṭaśāstrasāra by Sūrayakavi son of Gaṅganārya, and from Vaidyakalpataru by Mallāripaṇḍita. The remaining leaves contain a description of various medicines.

Beginning :

వైద్యుండు స్వస్థా స్వస్థా ? నత్యతారిష్టాయుర్జ్ఞానమందు కుశలుండై యుండవలయు. మఱి వాయుస్సత్వ ప్రకృతీంద్రియ జ్ఞాన స్వభావ విపర్యాస చాతంజేసి ? యుండి మనుష్యాలోచన సుచునోదుర్షనో జ్ఞానంబు తెలియఁగవలయు

* * * * *

జ్వరమువిడిచే లక్షణము.

బాహటం—

దేహలఘువ్యథగతాక్రమ [దేహోలఘుర్వ్యపగతక్లమ] మోహతాపః
పాణౌ [కో] ముఖే కరచరణముఖేసఖష్ణవ [కరణసౌష్ఠవ] మవ్యథత్వమ్ ?
శ్వేదక్షుత [స్వేదఃక్షవః] ప్రకృతియోగి మనోవ్యప్తాన్న ? [మనోఽన్నలిప్సా]
కండూశ్చమూర్ధ్ని చ విగతజ్వర లక్షణాని ॥

తెలుఁగు—

పూర్వమూదుచెమట బుభుక్షుయోగము ?
పాకమై క్రమమోహ తాపములు లేమి
దేహము చులుకనై తలతీంటుగొనిన
జ్వరమువిడిచిన చందంబు వైద్యసూర్య.

మాలినివృత్తము.

సవినయగుణ ధుర్యా శాస్త్ర సంతోషతర్యా
దివిజశిఖరి ధైర్యా దివ్యదౌదార్య చర్యా
భవనిరతసపర్యా బాంధవాంభోజ సూర్యా
కవిగురు నుతచర్యా గంగవైద్యేంద్ర సూర్యా !

Colophon :

ఇది సకల కవివరస్తుత్య సంగీతసాహిత్య పరమపవిత్ర చారిత్ర భార్గవగోత్ర గంగనార్యపుత్ర వైద్యగజాంకుశ ఖండ.....నమహిమాంచిత గుణమణిమండన సమస్త వసుధా తలప్రశస్తవైద్య పరాహృద్య విద్యానవద్య ఖద్యఖిద్యోతమాన చాతుర్య సూరయప్రణీతంబైన బాహటా శాస్త్ర సారంబునందు సర్వరోగ నిదానంబును జ్వర నిదానంబు నన్నది దశమాశ్వాసం ॥

క. శ్రీ కరగుణ నిధిపండిత లోక . . . కమలతరుణ .. ..లోచన మహితా
లోకేశ సతతకృత ? కాకోదర ధరసపర్య గంగావర్యా॥
ప్రజ్ఞౌన్నత్య సుమేరు శృంగనిలయః స్వర్ణాధికాంతిస్ఫుర
స్సూక్తాగుచ్ఛయమ ప్రవాదరుచిర శ్లోకాభిరభ్రంలిహః ।
తుష్టిం వస్తునుతా మభీష్టఫలదస్సద్వైద్య కల్పద్రుమః
గ్రంథోఽయం రససంహితా నఘుఫలోయమ్మంజరీ రాజతే ॥
ఆసీత్పరాశరోత్పన్నో వేదవ్యాస ఇవాపరః ।
పదవాక్య ప్రమాణజ్ఞో లఘువల్లభ పండితః ॥
ఛందోలంకార కావ్యేషు రూపకేషు దశస్వపి ।
కృతంశారదయాయత్ర కృతపట్టాభిషేచనమ్ ॥ ?
తత్సూనురమరేశాఖ్య నసర్వాగమపారగః । ?

భజతాం యత్పదాంభోజం కరస్థాస్సర్వసిద్ధయః ।
కవివైద్యత్రినేత్రస్య త్రినేత్రసమతేజసః ॥
అణిమాదిగుణాయస్య సకటాక్షం సముపాసతే । ?
తత్ప్రసాదావశేషః కలావైదుష్య సంపదః ।?
శ్రీమతః కేశవాచార్య స్సుతో వల్లవ పండితః ॥ ?
సజయతి సత్కవి వైద్యో మల్లారిః పండితస్సుధియామ్ ।
యస్యాపి కవితా సరసా నిర్విచికిత్సా .... ?
వైద్యకల్పతరు స్సోయం గ్రంథస్తేనాథ కారితః ॥

* * * *

యష్ట్యశ్వగంధా చ విదారిగోక్షురైః
వారం హిమాపాశ్చ శతావరీ చ ।
గుప్తాఫలం చామలకం చ శాల్మలీ
నిర్యాసమేతత్సమ శర్కరాన్వితమ్ ॥
నిష్కత్రయం దినముఖే మధునా చ లేహ్యం
రాత్రౌ పిబేత్ క్షీరయుతం చ తద్వత్ ।
మాసార్ధమాత్రేణ సహస్రయోషితాం
దినేదినే భోగసమృద్ధిమాన్ భవేత్ ॥
శరీరపుష్టిం బలవర్ణవర్ధనం చ
వేగేనవాయు స్స్వరకిన్నరత్వమ్ ।
సగృధ్ర చక్షుశ్శ్రవణే వరాహో
బృహస్పతేశ్చాపి సమానబుద్ధిమాన్ ॥

End :

చెవిలో చీముకు—

వేంపాకురసం తేనె చెవిలో పోసేది. చీము మానును. చెవిలో నొప్పికి ఇంగువ పావు తులం, పసుపు పావు తులం, నూనె తులం 4, లవంగాలు 2 యివి కాచి చెవిలో పోస్తే నొప్పి మానును.

కడుపునొప్పికి—

రేలపప్పు తులం ౮, ఇంగి అరడాలు తులం ౮, ధనియాలు తులం ౧, చింతపండు తులం ౧, ఉశిరిక పప్పు తులం ౧ యివి నూరి యివి మోతాదుగాయిస్తే కడుపునొప్పి మానును.

ములాము—

ఆముదం, పొగాకు, గుగ్గిలం, మయిలతుత్థం, కాంకర ఆకు, యివి పొడికల్పి ములాము చేసేది. ఇందున మాను, కోఁతా ఉన్నది.

దగ్గితే రొమ్ము వెంట రక్తంపడేదానికి—

దుప్పి కొమ్ము మాడిచిన మసి అనుపాన విశేషాల యిచ్చేది.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిదేకాని తప్పులు చాలఁగలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇందు దొలుతఁ గొంతభాగము వాహటశాస్త్రసారము గలదు. సంస్కృత శ్లోకములు తెలుగు పద్యములుగా నది దశమాధ్యాయ భాగమున్నది. అటుపై వైద్యకల్పతరువను సంస్కృత వైద్య గ్రంథము నారంభభాగమున్నది. అది మల్లారి పండిత ప్రణీతమట. మిగత గ్రంథమునెల్ల నౌషధయోగములే. ఇందుఁ జెప్పఁబడిన రెండు గ్రంథములు నానుపూర్వి లేక తప్పులతో నల్పభాగమాత్రము లున్నవి. తొలుతటి వాహటశాస్త్రసారము గంగనార్య పుత్రుఁడగు సూరయకవి రచియించినగ యట.

No. 2453. రసప్రదీపిక.

RASAPRADĪPIKA.

Substance, palm-leaf. Size, 15¾ × 1⅝ inches. Pages, 22. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 1*a* of the Ms. described under No. 2427.

Incomplete.

This is a Telugu rendering of the same work in Sanskrit. It describes the medicinal properties of mercury, etc. The author is Muḍumbi Veṅkaṭācārya, son of Muḍumbi Vēdāntā cārya and a student of Bhaṭṭaru Narasimhācārya.

Beginning :

సీ. శ్రీ లాస్యగేహు వేదశైల రఘునాథ-పాదారవిందముల్ ప్రణుతి జేసి
భూరేశ శ్రీభాష్యకారకురుకా ధీశ్వ-రాదిమార్యుల నాత్మనభినుతించి
యశ్వినీదేవతాభ్యర్చనఁగావించి-ధన్వంతరుని ప్రసాదంబు వడసి
భాహటాదులనెల్లఁ బ్రస్తుతిగావించి-కలశసంభవు పాదములు దలంచి
గీ. యాదివైద్యులనెల్ల జోహారుచేసి-మునులనెల్లను బ్రార్థించి మ్రొక్కి దలఁచి
యాంజనేయులఁ బూజించి యాంధ్రభాషఁ-గవితఁజెప్పెద వైద్య యోగంబులెల్ల!
క. ధరనాది బ్రహ్మసోదర-బిరుదాంకుఁడు నుదకరాడ్గభీరుఁడు ఘనుఁడై,
పరగిన మద్గురుభట్టరు-నరసింహాచార్యవర్యునకు సేవింతుర్.
క. శ్రీవత్సగోత్రుఁడాది మ-శ్రీ వైష్ణవ పాదపద్మ సేవారతుఁడర్
శ్రీ వెంకటాభిధానుఁడ-శ్రీ వెలయ ముడుంబియనఁగఁ జెలఁగినవాఁడర్.
శా. శారీరంబు నిఘంటుద్రవ్య గుణముర్ సంఖ్యానిధానంబునౌ
దారంబైన రసప్రదీపికయు సూత్రస్థానముర్ ధాత్రిలో
సారంబైన చికిత్స సంగ్రహము భైషజ్యంబుబాహాటమిం
పారంజూచితి వేదశైల పతిపాదాబ్జంబులే ప్రాపుగర్.
తే. తెలిసినట్లుగ సూతప్రదీపికయును-తెనుఁగుగావింతు సుజనులు వినుతి సేయఁ
బారదోత్పత్తిపాషాణ సంక్తిసర్వ-రత్నలోహాదుల ప్రకరణంబులెల్ల.
వ అనుచు నీప్రకారంబున నశ్వినులు ధన్వంతరికిం జెప్పిన తెలుంగున నగస్త్యుం డాత్రేయుని కిట్లనియె.

Colophon :

ఇది శ్రీమద్వైద్యవినోద శ్రీవత్స గోత్రానుమోద వేదాంతాచార్య పుత్ర లక్ష్మీనృసింహ ప్రసాద లబ్ధకవితాచాతుర్యముడుంబి వేంకటాచార్య ప్రణీతంబైన రసప్రదీపికయను వైద్యశాస్త్రంబునందు ....ప్రథమాశ్వాసము.

End :

సీ. వినుగంధకము నాల్గువిధములౌ శ్వేతాది-వర్ణభేదములచే వసుధలోన
శ్వేతంబు బలపంపు రీతినుండును లోహ మారణంబులకెల్లఁ గారణంబు
రక్తవర్ణంబతి రక్తధాతు .. ..

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి ద్వితీయాశ్వాసమునఁ గొంతదాఁకఁ గలదు. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

రసప్రదీపికయను సంస్కృత గ్రంథమునకిది తెల్గుసేత. శ్రీవత్సగోత్రుఁడును ముడుంబి వేదాంతాచార్యుల పుత్రుఁడును, భట్టరు నరసింహాచార్యుల శిష్యుడును నగుముడుంబి వేంకటాచార్యుఁడు దీనికిఁగర్త. ఇందుపాదరసోత్పత్తి, సత్ప్రకార శుద్ధ్యాదివిషయములు చెప్పఁబడినవి.

ఇందలి గ్రంథాంతరమును డి. నెం 2427 రున జూచునది.

No. 2454. రసప్రదీపిక.

RASAPRADĪPIKA.

Substance, palm-leaf. Size, 16¼ × 1⅜ inches. Pages, 26. Lines, 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 1*a* of the Ms. described under No. 2428.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి ద్వితీయాశ్వాసమునఁ గొంత దాఁకఁ గలదు. వ్రాఁత మంచిది గాదు. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు గలవు.

ఇది పూర్వవర్ణితమే.

గ్రంథాంతమున 7 ఆకులలో వైద్యచింతామణ్యారంభ భాగము, గోపికాగీత టీక, కొన్ని ఔషధ యోగములును గలవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం. 2428 రున జూచునది.

No. 2455. రసప్రదీపిక.

RASAPRADĪPIKA.

Substance, palm-leaf. Size, 14¼ × 1¼ inches. Pages, 30. Lines, 4 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 1*a* of the Ms. described under No. 2416.

Contains only the first āśvāsa.

Incomplete.

Same work as that described under R. No. 175.

(వి-వి.)—

అసమగ్రము వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నెం. 175 రున వర్ణితమయినగ్రంథమే. ప్రథమాశ్వాసము మాత్రము గలదు. ఆశ్వాసాంతమున నీక్రింది వ్రాఁతగలదు—

"ఈరసప్రదీపిక రెడ్డి చదువుకునేది. ఇది యెవరికి దొరికినా యివ్వవలెను. యివ్వక అపహరించవలెను అనికొనిరా కాశీలో గోహత్యచేసిన పాపమును జందుదురు. యిది సిద్ధంగా నమ్ముకునేది."

ఇందలి గ్రంథాంతరమును డి. నెం. 2416 రున జూచునది.

No. 2456. రసప్రదీపిక.

RASAPRADĪPIKA.

Substance, palm-leaf. Size, 9¼ × 1⅛ inches. Pages, 29. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 10*a* of the Ms. described under D. No. 13221 of Sanskrit Descriptive Catalogue, Vol. XXIII.

Incomplete.

Wants beginning.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత కన్నడమోడిగనున్నది. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇదియును ఆర్. నెం. 175 రున వర్ణితమైనదే. మొదలులేదు. చివర కొన్ని యౌషధ యోగములు విడిగా వ్రాయబడినవి.

ఇందలి గ్రంథాంతరమును సంస్కృతము. డి. నెం. 13221 రున జూడునది.

No. 2457. వస్తుగుణ పద్యములు

VASTUGUṆAPADYAMULU.

Substance, palm-leaf. Size, 13½ × 1⅝ inches. Pages, 7. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

This contains a few stanzas describing the medicinal properties of different articles of food.

Beginning :

క. జ్వరవాత శ్లేష్మంబులు-హరియించును నుష్ణకారి యతిపైత్యంబుల్
పురుషత్వము గొంచెంబగు-వరశక్తియు లేదు గొఱ్ఱెవంటక మధిపా !

గీ. వాతపైత్యాదిరోగ నివారణంబు-దేహకాంతియు నిత్యముత్సాహపదము
వీర్యవృద్ధియు నధిక వివేకగుణము-లిచ్చు వరివంటకంబుల నెన్నఁదరము,

End :

క. వాతశ్లేష్మశ్వాసో-ద్భూతజ్వరకంఠ రోగములు గుల్మంబుల్
జాతగుణాలలు శోభలు-భూతలమున నణఁచు నల్లమున సతతంబున్.

క. నీరుల్లిగడ్డ వాచవి-సారంబగు రక్తపైత్య జాడ్యములణఁగున్
జేరులశాస గురుత్వం-బారూఢిగ వీర్యవృద్ధియగు వాతంబున్ ?

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

అన్నాద్యాహార పదార్థముల గుణములఁ దెలుపు పద్యములు కొన్ని యిందుఁ గలవు. గ్రంథకర్త పేరెఱుఁగరాదు.

No. 2458. వైద్యచింతామణి.

VAIDYACINTĀMAṆI.

Substance, palm-leaf. Size, 17¾ × 1½ inches. Pages, 113. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 1*a*. The other work herein is 58*a*. Kāyacikitsa—D. No. 2442.

Complete.

This is a Telugu rendering of the work with the same title in Sanskrit by Indrakaṇṭi Vallabhārya. The author for the Telugu version is Dhēnuvakoṇḍa Kēśavakavi.

Beginning :

సీ. శ్రీ జనకాత్మజాంచిత భవ్యతరవక్షుఁ-బాకారి ముఖ్యదిక్పాలపక్షుఁ
గౌశికమఖతోషుఁ గౌస్తుభమణిభూషు-మహితనిర్జరపోషు మంజుభాషు
సకలలోకాధీశు సజ్జనాఘవినాశు-రవికోటి సంకాశు రవికులేశు
ఘోరదైత్యవిదూరు నీరధిగంభీరు-నగధీరు శ్రీభద్ర నగవిహారు.

గీ. దీనసంతానుఁ బన్నగాధికశయాను-భవ్యచారిత్రుఁ బన్నగాభరణమిత్రు
రమ్యసత్కరుణాసాంద్రు రామచంద్రుఁ-జేరి ప్రణుతింతు మదభీష్టసిద్ధికొఱకు.

* * * * *

తే. అశ్వినులఁ బూజగావించి యాదిమునుల-వినుతిచేసియు ధన్వంతరిని దలంచి
ధరభిషగ్వర్గమెంతో సంతసమునొంద-వైద్యశాస్త్రంబు తెలిగింతు వర్ణితముగ

* * * * *

క. చింతామణియను గ్రంథము-వింతగఁ దెలుఁగు నరచింతు విద్వజ్జనముల్
సంతసము నొంద జగతిని-సంతతము భిషజ్ఞరాజసంఘము మెచ్చన్

క. ధీరుఁడను సుజనహితుఁడను-శూరుండగు ధేనుకొండ జోగికిసుతుఁడన్
గారవమునఁ గేశవుఁడను-పేరనలరినాఁడ సుకవిపృథు సత్కరుణన్.

* * * * *

క. రామునకు దుష్టదనుజవి-రామునకాశ్రిత మనోభిరామునకుఁబరం
ధామునకు దివ్యతారక-నామోద్దామునకు భద్రనగధామునకున్.

వ. సమర్పితంబు గానా రచియింపంబూనిన వైద్య చింతామణి తెనుంగు ముందు యింద్రకంటి వల్లభనార్యుండు చెప్పిన తెఱంగున నీ గ్రంథంబు చతుర్థాశ్వాసంబులు చేసి ప్రథమంబున అష్టస్థాన పరీక్షయు చతుర్విధ జీర్ణలక్షణంబులును, సప్తజ్వర లక్షణంబులును, ఆహిక జ్వరలక్షణంబులును, సప్తధాతు జ్వరలక్షణంబులును, త్రయోదశసన్నిపాత సాధ్యాసాధ్య దినప్రమాణ లక్షణంబులును, సప్తదోష లక్షణంబులును, పంచాతిసార లక్షణంబులును, జ్వర సాధ్యాసాధ్య లక్షణంబులును జ్వర దిన చర్యయు జ్వరలంఘన ప్రమాణంబులును, తద్విశేషంబులునుం జెప్పెద.

ద్వితీయంబున రసశుద్ధి భస్మసిందూరగుణంబులును, మహారసోపరససాధారణ రసశుద్ధులును, దశలోహశుద్ధి భస్మసిందూరగుణంబులును, నవరత్నశోధనంబును, తచ్ఛుద్ధిభస్మ సిందూరంబు లెఱింగించెద. తృతీయంబున దశవిధ కుమారంబులును త్రయోదశభైరవంబులును, షష్టిరసౌషధంబులును జెప్పెద.

చతుర్థంబున నస్యంబులును, అంజనంబులును, ధూమంబులును, గండూషంబులును, అతిసారౌషధంబులును, రోగానుపానంబులును, కషాయంబులును, మఱియు ధన్వంతరి ధ్యానంబునుం జెప్పెద.

తే. సర్వ రోగంబులకునెల్ల జగతిలోనఁ జూడవలయును వైద్యులు నాడిరూప
స్పర్శ మలమూత్రములు జిహ్వా శబ్దనేత్రములును నివియష్టస్థానములనఁగఁబరఁగు.

End :

ధూపమంత్రము. ఓం అమృతేశ్వర భైరవాయ నమః—భంభః.

* * * * *

సారసాత్త్వవంశసోమ సజ్జనాఘనాశనా-నీరజాక్ష నిగ్గణైక నిత్యశోభనప్రదా
ఘోరరావణాసురారిక్రూరదుష్టనిగ్రహా-వారిజాసనాదివంద్య వారిజామనోహరా.

Colophon :

ఇది శ్రీరామచంద్ర చరణారవింద ధ్యానహృదయప్రదీపిక సకల సుకవిజనవిధేయ ధేనువకొండ జోగనామాత్యపుత్ర భిషక్ఛాస్త్రప్రవీణ కేశవనామధేయ ప్రణీతంబైన వైద్యచింతామణియందు సర్వంబును జతుర్థాశ్వాసము.

గ్రంథాంతమందీ వ్రాఁతకలదు :—

" తారణనామ సంవత్సర ఫాల్గున బహుళ 30 శనివారం సర్వ యీ తెనుఁగు చింతామణి అనే వైద్యశాస్త్రంమూజేటి సర్వేశలింగం ఖాసాను వ్రానుకొనెను. "

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

సంస్కృతమున యింద్రకంటి వల్లభార్యుడు రచించిన వైద్య చింతామణియను వైద్య గ్రంథమున కిది నాల్గాశ్వాసముల తెల్గుసేత. ఇందు రోగనిదాన తదౌషధయోగములు గలవు. ధేనువుకొండ కేశవకవి దీనికిఁ గర్త.

ఇందలి గ్రంథాంతరము—58-a కాయ చికిత్స.

No. 2459. వైద్యచింతామణి.

VAIDYACINTĀMAṆI.

Substance, palm-leaf. Size, 16½ × 1½ inches. Pages, 119. Lines, 5 to 8 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 39 of the Ms. described under D. No. 2433.

Incomplete.

Contains the first adhyāya in Vaidyacintāmaṇi up to the portion which deals with the treatment for diarrhoea. The prescriptions for other diseases are taken by the scribe from different portions.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత యొకవిధముగ నున్నది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు వైద్యచింతామణియందలి ప్రథమాధ్యాయము అతిసార చికిత్సవఱకు నానుపూర్విగ గలదు. కడమయోగములు ఇతరభాగములనుండి లేఖకుఁడు చిత్తము వచ్చినట్లు సంగ్రహించి వ్రాసినట్లు తోచును.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2433 చూ చూచునది.

No. 2460. వైద్యచింతామణి (సటీకము).

VAIDYACINTĀMAṆI (SAṬĪKAMU).

Substance, palm-leaf. Size, 10¼ × 1¼ inches. Pages, 280. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not bad but not free from mistakes.

Begins on fol. 1*a* the other work herein is 141*a* Auṣadhayōgamulu.
Incomplete.

Same work as that described under No. 13095 of the Sanskrit Descriptive Catalogue.

Beginning :

శ్రీనాథం పార్వతీనాథం లక్ష్మీనాథం సరస్వతీం
దుర్గాం వటుకహేరంబం సతతం చ నమామ్యహం ॥
శ్రీ వత్సగోత్ర తిలకం జగద్వైద్య పితామహం ।
అమరేశ్వరభట్టస్య ప్రియసూనుం గుణోన్నతం ॥
వల్లభేంద్రార్య రచితం జనానాం హితకారణం ।
వైద్య చింతామణి ర్నామ భైషజ్య గ్రంథముత్తమం ॥
నిదానం ద్రవ్య శుద్ధిం చ రసయోగ కషాయకాన్ ।
వక్ష్యతే వైద్యలాభాయ వితత్సర్వం సవిస్తరం॥
యయోర్మధ్యే పురా వక్ష్యే నిదానం శాస్త్రసమ్మతం ।

అష్టస్థాన పరీక్షా.—

ఆదౌ సమస్తరోగేషు అష్టస్థానం పరీక్షయేత్ ।
నాడీ స్పర్శం చ రూపం చ శబ్ద నేత్రే పురీషకం ॥
మూత్రవర్ణం చ జిహ్వాం చ వితాన్ ద్రష్టవ్యాన్ భిషగ్వరైః ॥

టీక. ఆదౌ సమస్తరోగేషు = మొదల సమస్తరోగాలయందున్ను, అష్టస్థానం పరీక్షయేత్ = ఎనిమిది స్థానాలు చూచేది. ఏవేవి అంటేను నాడి = నాడిన్ని, స్పర్శ = దేహమున్ను, రూప = స్వరూపమున్ను, శబ్ద = మాటలున్ను, నేత్ర = కన్నులున్ను, పురీష = మలమున్ను, మూత్ర = మూత్రమున్ను, జిహ్వా = నాలికెయున్ను, వితాన్ = యింతపట్లున్ను, భిషగ్వరైః = వైద్యులైనవారిచేతను, ద్రష్టవ్యాన్ = చూడదగినవి.

End :

అమ్లపైత్యానికి లీలావిలాసరసం సర్వైదను.

శుద్ధసూతం సమం గంధం మృతతామ్రాభ్రమాక్షికం
రసోలీలా విలాసోఽయం అమ్లపిత్తం నియచ్ఛతి ॥

టీక. శుద్ధిచేసిన పాదరసం ౧ పాలు, తామ్రభస్మం ౧ పాలు, అభ్రకం ౧ పాలు, యేమాక్షికం ౧ పాలు. ఇవి అన్నిన్ని ఖల్వానబెట్టి కరకతాడి ఫుసిరికెల కషాయాన ఒక జాము మర్దన చేసి మాత్రలు చేసి యెండబెట్టి, మూకుళ్లలోబెట్టి శీలమన్నులు యిచ్చి ఒక లఘుపుటం వేశేది. ఆటుతరువాత ఆ ఔషధం ఖల్వానబెట్టి కరకతాడి ఫుసిరికల కషాయానను, 25 రోజులు మర్దన చేసేది. ఆటుతరువాత గుంటకలిగెరాకురసాన అయిదు రోజులు మర్దనాచేసేది. మాత్ర చి॥ ౧॥ చొప్పున చేసి యెండబెట్టి రోగికి చి॥ ౨॥ చొప్పున యిచ్చేది. అమ్లపైత్యం మానును.

(వి-వి.)—

అసమగ్రము. ప్రాంత యొకతీరున నున్నది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.
ఇది సంస్కృతము డి. నెం 13095 రున వర్ణింపబడిన గ్రంథమే.
ఇందీ గ్రంథాంతరము గలదు—141-a ఔషధయోగములు.

No. 2461. వైద్యచింతామణి (సటీకము).

VAIDYACINTĀMAṆI (SAṬĪKAMU).

Substance, palm-leaf. Size, 15⅞ × 1¼ inches. Pages, 27. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other work herein is 16*a* Vaidyacintāmaṇi.

Incomplete.

Contains the first three adhyāyas. Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇదియును సంస్కృతము డి. నెం 13095 రున వర్ణింపబడినదే.

ఇందు మొదటి మూడధ్యాయములు సమగ్రముగ నున్నవి.

నాలుగవదియగు క్షయ నిదానమునకు మారుగ నేవియో కొన్ని యౌషధయోగములు వ్రాయఁబడినవి.

ఇందలి గ్రంథాంతరము—

16-a. వైద్య చింతామణి.

No. 2462. వైద్యచింతామణి (సటీకము).

VAIDYACINTĀMAṆI (WITH MEANING).

Substance, palm-leaf. Size, 18⅜ × 1⅜ inches. Pages, 33. Lines, 5 or 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other works herein are 18*a* Cikitsāsārasañgrahamu 39*a* Dūtādhyāyamu, 42*a* Auṣadhayōgamulu.

Incomplete.

Same work as that described under D. No. 2460 *ante*.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత యొకవిధముగ నున్నది. తప్పులు గలవు. శైథిల్యము గలదు గ్రంథపాతములు లేవు.

ఇది డి. నెం 2460 రున వర్ణితమయినదే.

ఇందలి గ్రంథాంతరములు—

18-a. చికిత్సాసార సంగ్రహము, 39-a. దూతాధ్యాయము, 42-a. ఔషధయోగములు.

No. 2463. వైద్యనిఘంటువు.

VAIDYANIGHAṆṬUVU.

Substance, paper. Size, 13¼ × 8 inches. Pages, 109. Lines, 29 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 48(*a*) of the Ms. described under D. No. 783.

Complete.

This is a dictionary of drugs giving Telugu equivalents for Sanskrit names.

Beginning :

అర్కలతా = యిరువుడు = నురువుడు

అర్కపుష్పిక = కోలపాల = పాల

అర్కపర్ణి = జిల్లేడు

అర్కపుష్పి = అంబాళం

అంగారవల్లి = చిరుతేకు కానుగ

అంగారవల్లి = గురుంజా = భారంగి

అంగధరణి =

అంగ్రగజమూల

End :

క్షీరవిదారి = నేలగుమ్మడి

క్షుద్రామ్లికా = పులిచించిలం

క్షుద్రాగ్నిమంథా = తక్కిల

క్షుద్విబాధక = భూతాంకుశం

క్షురక = పల్లేరు

క్షుద్రామ్లా = కొండమామిడి

క్షుద్రా = వ్రాకుడు

క్షుద్రోత్పలం = కాకికల్వ

క్షురా = పీచర

క్షేత్రధూతి = కర్పూరముల్క

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. ఇది యొక్కొక్క పుటమీద రెండేసి బంతులుగా వ్రాయఁబడినది. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు వర్ణానుక్రమముగా సంస్కృతమున నౌషధుల పేళ్లును, తెనుఁగున వానికి నర్థమును, వివరింపఁబడినవి.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 783 రున జూచునది.

No. 2464. వైద్యనిఘంటువు.

VAIDYANIGHAṆṬUVU.

Substance, palm-leaf. Size, 20 × 1¼ inches. Pages, 72. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 1*a* of the Ms. described under No. 2405.

Complete.

Similar to the above. The alphabetical order is slightly different in this. It begins with the letter 'Ka' and after completing 'Kṣa' words beginning with , are given. The names of birds and beasts are also given in this.

Beginning :

కండూష = దూలగోవిల

కండూకరి = పిన్నదూలగోవిల

కర్ణపూర = అశోకం

కణా = పిప్పలి

కర్ణికార = గోంగు

కతక = చిల్ల

కవికారణి = వాంగలికం

కటుక = కటుకరోహిణి

కరరుహ = నఖం

కరవీర = మణిశిల

* * * *

క్షోసల = అగిసె.

క్షారి = అగిసె.

క్షౌద్ర = తేనె.

క్షీరమోరట = చేఁగొణిది.
క్షురక = పల్లేరు.
అకారాది.
అంకోల = ఊడుగ.
అగస్త్రి = అగిసె.
అశ్వగంధ = పెన్నేరు.

End :

తూడా = పోక.
మృశ = మదిరం.
ఆమ్లిక = పులివింద తక్కోలాలునున్న.
లికుచ = నిమ్మపండు.
త్రిఫల = మారేడు.
అపరనిఘంటుః స్సమాప్తః

(వి-ఐ.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు చాలగలవు. శైథిల్యము చాలగలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు మొదట కకారాది క్షకారాంతముగా సంస్కృతమున నోషధుల పేర్లును, తెనుఁగున వాని యర్థమును వ్రాయఁబడినది.

పిదప నకారాదిగా నోషధుల పేర్లేకాక, పశుపక్షుల పేర్లును కొంతవరకు వ్రాయఁబడి పిదప నక్షరముల యానుపూర్వి తప్పింపఁబడినది.

ఇందలి గ్రంథాంతరమును డి. నెం 2405 ఐన జూచునది.

No. 2465. వైద్యవిషయములు.

VAIDYAVIṢAYAMULU.

Substance, palm-leaf. Size, 15½ × 1½ inches. Pages, 34. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and free from mistakes.

Begins on fol. 20 *a* of the Ms. described under D. No. 2411.

Incomplete.

Similar to the work described under D. No. 2427 *ante*.

Beginning :

సింధూరభూషణం.

అభ్రకం రససిందూరం గంధకం టంకణం సమం
ధత్తూర రససమ్మిశ్రం మాసమాత్రంతు సేవయేత్ ॥
మధునా సేవయేత్ప్రాతః కుష్ఠాష్టదశ కామిలాః।
వింశతి శ్లేష్మరోగాశ్చ చత్వారింశతి పైత్యకాన్ ॥
అశీతివాత రోగాశ్చహంతి . . . . శతత్రయం.

End :

కడుపు నొప్పికి బంటు గందు చిక్కుడు కాయ
కంటినొప్పికి బంటు అరటికాయ.

గొంతు నొప్పికి బంటు గొప్పమామిడికాయ

* * *

శైత్యములకును దోషకాసకు జెట్టబంటు
తిటగజ్జికి వంకాయ మేటిబంటు
దగ్గులకు బంటు సొరకాయ తప్పళంబు
ఉత్తమం గురువారం చ మధ్యమా భృగు భాస్కరౌ ।
శన్యంగారకౌ మృత్యూ నవైద్యం బుధసోమయోః॥.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు కొంచెము.
ఇది డి. నెం 2427 రున వర్ణితమయిన గ్రంథమును బోలినదే.

No. 2466. వైద్యవిషయము.

VAIDYAVIṢAYAMU.

Substance, palm-leaf. Size, 15 × 1⅛ inches. Pages, 172. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

This is a collection of prescriptions for various diseases, such as piles, etc. The names of works on medicine and the means for finding out hidden treasures are given in this.

Beginning :

బసవరాజీయే చతుర్దశ ప్రకరణమ్
అర్శోరోగ నిదానమ్.

* * * * *

మూలశంకకు—

కుచ్చెళ్లదుంపలు తవ్వేదు. నల్లబొబ్బర్లు, సోలెడు ఈ రెండు దినుసులు మానెడు మంచి నీళ్లలో వేసి మూడు గిద్దలుగాను కాంచి ఆ కషాయం అయిదు దినాలు తాగి బొబ్బర్లు తినేది. ఆ దుంపలు నలియగొట్టి ఆసనానకు కట్టితేను మొలలు ఊడిపడును.

బొబ్బిలికాపు చెప్పినక్రియలు—

చింతాకు మెత్తగా నూరి బిళ్లచేసి ఆ బిళ్ల మూడు రోజులు రోజూ కట్టేది. పుంపు వేన్నీళ్లతో కడిగేది. ఆ వెన్క కట్టేది. వేపాకు నీళ్లతో పుడికించి కట్టేది. ఇది మూడు కట్లు కట్టేది.

నేపాళం చెట్టు మొదటిపాలు మాదినిపట్టి పట్టించేది.

End :

లక్ష్మీవారం రోజున నేతితో తిలకం పెట్టేది. ఈ తిలకం పెట్టినందువల్ల జనవశీకరం అవును.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

బసవరాజీయములోని యర్శోరోగప్రకరణమును, ఇంకను అర్శోరోగమునకు చిల్లర వైద్యములును, కొన్ని క్రవ్యాదరసాద్యౌషధముల యోగములును పదునైదు రకముల విషప్రతివిషముల నిఘంటువులును వైద్యశాస్త్రగ్రంథముల పేళ్లును, నిక్షేపములను గుర్తించు నంజనయోగములును, ఇంక ననేకౌషధయోగములు నిందు గలవు. ఎవరో ఉపయుక్త వైద్యాంశసంగ్రహముగా వినిని వ్రాసికొన్నారు.

No. 2467. వైద్యవిషయములు.

VAIDYAVIṢAYAMULU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{2} \times 1\frac{5}{8}$ inches. Pages, 80. Lines, 7 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

The symptoms and the treatment of various diseases are described in this.

Beginning :

మూత్రాఘాతనిదానం.

వ్యాయామ తీక్ష్ణరూక్షాధ్య మద్యమాంసాది సేవనాత్ ।
అజీర్ణా దతివేగాచ్చ మూత్రకృచ్ఛ్రోఽష్టధా భవేత్ ॥
పీడాస్యా న్మూత్రవేళాయాం కష్టాన్మూత్ర యతే బహు।
మేఢ్రవక్షో వేదనా చ కృచ్ఛ్రాదాపాతతో భవేత్ ॥

End :

అశ్వగంధి చూర్ణం.

లవంగాలు x ఎత్తు, నాగకేసరాలు xx ౭ యెత్తు, యాలకులు xx 4 యెత్తు, మిరియాలు xx 4 యెత్తు, పిప్పళ్లు xx 16 యెత్తు, శుంఠి xx 32 యెత్తు, శర్కర సమభాగమున్ను, పెన్నేరు గడ్డ xx 6 ౩ యెత్తు ఈ మందులు చూర్ణంచేసి శర్కర కలిపి వేన్నీళ్లతో పుచ్చుకోనేది. ఇందున మానే రోగాలు పురాణ జ్వరాలు, అగ్నిమాంద్యాలు, క్షయాలు, దగ్గు, ఉబ్బసాలు, పైత్యాలు, అరోచకాలు మానును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

వ్యాధి లక్షణములు ఔషధయోగములు, ఇందు గలవు. అందు కొన్ని ప్రసిద్ధ వైద్యగ్రంథముల లోనివి. కొన్ని వాడుకవి.

No. 2438. వైద్యసారము (నవనాథ సిద్ధప్రదీపిక).

VAIDYASĀRAMU (NAVANĀTHA SIDDHAPRADĪPIKA).

Substance, paper. Size, $12\frac{1}{2} \times 8$ inches. Pages, 83. Lines, 39 or 40 on a page. Character Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

This work is said to have been written on the lines of the "Siddhakriyas" written by Navanātha Siddhas. The author is Irlapāṭi pēraya. The work has been dedicated to Srī Rāma worshipped at Bhadrādri. For details see extracts given below.

Beginning :

శా. శ్రీకంఠుండమరేంద్రవందితుఁడు మా చిత్తేశుఁ డీశానుఁడున్
వైకుంఠుండు ఖగేంద్రవాహనుఁడు శ్రీవత్సస్థలాధారుఁడున్
లోకేశుండు హిరణ్యగర్భుఁడు దయాలోలుండు భాసాధవుం
డేకాలంబును నాకు నిత్తురుదయన్ ఇష్టార్థముల్ వేడుకన్.

క. హరితసగోత్రాన్వయుఁడను - ధరనాపస్తంబకులజ ధార్మికుఁడను శ్రీ
హరిపాద సేవనిరతుఁడ - బిరుదాంకుఁడ నిర్లపాటి భీమయ సుతుఁడన్.

క. పేరయ యను నామంబున - ధారుణి సత్కవుల కరుణఁ దనరినవాఁడన్
నారూఢి జనక శిక్షా - చారుఁడ శ్రీరాము కరుణఁ జెందినవాఁడన్

సీ. పుడమి నే నొకనాడు పుణ్యభూములు జూడ - వెడలుచు కాళహస్తి లింగమునకు ?
మ్రొక్కి నే నతనికి ముదమంది తిరుమల - వెంకటనాథుని వేడ్కఁ జూచి
సాష్టాంగములు జేసి సరగఁ గంచికి నేగి - శివ విష్ణువుల పాద జలజములకు
శరణములు గావించి శ్రీరంగధాముని - సేవించి పర్వత శిఖరిఁ జూచి
పుణ్యతీర్థాల స్నానముల్ పాసఁగఁ జేసి - గౌతమినిఁ దేలి కలుషముల్ గడకుఁ దోలి
పట్టిసపు వీరభద్రునిఁ బరగఁ గొలిచి - పరఁగఁ గనుఁగొని భద్రాద్రి పట్టణమున.

క. భద్రాచల శ్రీరాముని - నద్రిజనుతుఁ దలచి నేను నర్థనిశందున్
నిద్రించు వేళఁ గలలోఁ - జిద్రూపకుఁ డొక్క రాజసింహుఁడు సతియున్.

క. తిరుమణి శ్రీచూర్ణంబునుఁ - గరుణన్నాకొసఁగి పల్కెఁ గడు మధురముగా
నరులీ కలికాలంబున - దురితము లగ్గలము సేయు దోషత్వమునన్.

క. నానాముఖముల వ్యాధులు - మానవులకుఁ జెందుగాన మంత్రౌషధముల్
గానను సంస్కృతమగుటను - దానిం దెనుగున రచింపు ధర్మార్థముగన్.

* * * * *

తే. జానకీనాథుఁ డందురు జనులు నన్ను - ననికి భద్రాద్రి సుజనుల హృదయములను
బాయ కేనిత్తు ధర్మార్థఫలసుఖములు - భీతివలవదు నీకిఁకఁ బ్రీతిపుట్టె.

* * * * *

క. తప్పులు గల్గిన నామది - కొప్పులుగాఁ జేసికొందునా కుఱ్ఱఁడ నీ
విప్పుడ చెప్పు మటంచును - నప్పుడ దృశ్యంబు నొందెనట మేల్కంటిన్.

* * * * *

వ. అని తలంచి వైద్య గ్రంథంబను మహార్ణవంబు శోధించి పిప్పి విదల్చి సారంబుగైకొని కావ్యంబు రచియింపంబూని నాదువంశం బభివర్ణించెద.

* * * * *

తే. అట్టి హరితసగోత్రాబ్ధి నావహిల్లె - మహితచంద్రుండు మల్లనామాత్యమౌళి
మనుపఁగుదియింప నేర్పైన మంత్రియగుచు - నలరె గజపతి సింహాసనంబునకును.

క. దట్టీలు పాలకీలను - గట్టిగ నే మంత్రియందె గజపతిచేతన్
బట్టిసపు వీరభద్రుఁడు నెట్టుగ నే మంత్రియందె నిలిచె ధరిత్రిన్.

సీ. కర్ణాట కోరంగి కృష్ణనృపాలకు, దక్షిణ బాహువైతనరినాఁడు
బెబ్బులిమార్గంన గబ్బియైకట్టిన, వక్షస్థలము చీరివైచినాఁడు
నిరతాన్న దానంబు నెమ్మిభూసురులకుఁ, బ్రియమున నవ్వారిఁ బెట్టినాఁడు
కుండినీపురమునఁ గొమరొప్పగానుండి, యర్థులదారిద్ర్యమణఁచినాఁడు.
సప్తసంతానములు పెక్కు సలిపినాఁడు, హరితగోత్రుండు రాయసమాన్వయుండు
సకలవిద్యాప్రవీణుండు సత్యవాది, మంత్రిమాత్రుండె మల్లనామాత్య మౌళి॥

క. ఆమల్లనకును దనయులు, భీమన నీలాద్రివైరి భీకరమూర్తుల్
శ్రీమంతుఁడు సింహాద్రియు, భూమిం దైత్రాములనఁగఁ బుట్టిరి లీలన్.

క. పాలడుగుపట్టణంబున, వాలాయముఁగ రణికంబు వలెనసి ప్రీతిన్
లీలన్స్వక్రియమునకును, బోలంగా భీమమంత్రి పుచ్చుకవాసెన్.

క. భీమనకును నల్లాంబకుఁ, గామితమందారులనఁగఁ గలిగిరి పుత్రుల్
ప్రేమఁ జినవీర్నమల్లన, శ్రీమంతుఁడు వీరమంత్రి చినమల్లనయున్

మత్తకోకిల—

కొండవీటికిఁ బశ్చిమంబునఁ గోపిగ్రామపురంబునన్
మండితంబగు నిర్లపాడను మహింబగీకెపురంబునన్
మెండుగానతికరణికంబులు . . . . . . విక్రయక్రయమునన్
బండితుఁడు చినవీరనార్యుఁడు భద్రముగఁ జేకొనియెనన్

సీ. అట్టివీరనమంత్రికర్ధాంగిలక్ష్మైన, సావిత్రికెనవచ్చు సర్వమాంబ
యామెధూవరులకు నలరఁబుట్టిరి సుతుల్, వీరప్ప భీమన్న వీరమంత్రి
వెంగటు జన్మించె లింగనామాత్యుండు, వీరిలోఁ బెద్దగు వీరమంత్రి
దుర్గాధిపత్యముల్ దొరకొని పాలించె, వైరినృపాలురవర్గములఁ జె
నీతితో ధర్మమేప్రొద్దునెఱయఁజేసె, యర్థులకునర్థములు చాలనర్థినిచ్చు
కాలుపవ్వక హలికులఁగరుణనేలి, మహితగుణశాలి వీరయామాత్యమౌళి.

వ. తదనుజుండు.

. . . .

సీ. . . . .
పరగమణికేశ్వరంబను పట్టణమున, కోటకరణీకమేమంత్రి గొన్నవాడు
అనఁగఁజెలువొందె రాయసమాన్యయకునఁ, పృథివీసుర రాజు వీరయ భీమరాజు।

వ. అట్టివదాన్యుండు.

క. పోరురికేసనచెల్లెలి, నారుధిగఁ బెండ్లియాడి నందనకెందున్
ఆరుంధతియనిలోకము, సారెకుఁ గొనియాడ మిగుల సద్ధర్మములన్॥

తే. అత్రియనసూయమాడ్కిననలరుచంద్రు, రోహిణీదేవి పోలికరూఢికెక్కి
భీమరాజేంద్రుఁడురువమ్మ పృథ్విలోన, జలజనాభుని శ్రీరీతిఁ జెలగుచుండ॥

క. అట్టివధూజనములకుం, బుట్టిరి సుకుమారవరులు పుణ్యాలియుపురున్
పట్టయగునన్నవీరన, నట్టన చినవీరమంత్రి నీతిపరుండై.

* * * * *

తే. అన్నగారని జనులెల్ల సన్నుతింప, జగతి నందఱికన్నయై వెలఁగినాఁడు
కార్యఖడ్గప్రవీణుండు ఘనయశుండు, నమితగుణశాలి బలధీరుఁడన్నగారు॥

ఉ. రాజసభాంతరంబులను రట్టడియై మృదువాక్యపద్ధతిన్
రాజుదగంగనాఁడు మణిరత్నవిభూషణవస్త్రజాలమేల్
రాజుదగంగనందుకొను రాయసమాన్యయవార్ధిచంద్రుఁడీ
పూజితుఁడన్నవీరనకుఁబోలఁగ మంత్రులు సాటివత్తురే.
మఱియును.

తే. బలిమిచే రామకృష్ణులపాటియనఁగ, ధైర్యమున భీమపార్థుల దిట్టయనఁగ
తేజమున సూర్యచంద్రుల తీరనంగ, ధరణి నిరువురుఁ బ్రబలిరి ధన్యులగుచు॥

క. వీరలకుఁ జిన్నతమ్ముఁడు, గారవమునఁ బెరిగినాఁడ ఘనుఁడనలోకుల్
పేరయయనునామంబున, ధారుణిసత్కీర్తితోడఁ దనరినవాఁడన్॥

* * * * *

తే. అలర నాకును మేనల్లుఁడైనయట్టి, విమతభంజనుపుఱిజాల వీరనార్యు
దోడుగాఁగను శ్రీరామదురితహారి, కర్థఁ బ్రణమిల్లి నాకోర్కె సిద్ధిగాను॥

తే. సుకవిజనములకెల్లను సొరిది మ్రొక్కి, కుకవిశునకంబు జిహ్వను(ల)గోల(గొజ్జు) మొత్తి
కొంత తెనుఁగుగ వైద్యంబుఁ గూర్చువాఁడ, వరుస శ్రీరాముఁడిచ్చిన వాక్యములను॥

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నే రచియింపఁబూనిన నవనాథ సిద్ధక్రియలంగల వైద్యసారంబను ప్రబంధంబున ద్రవ్యశుద్ధిరసయోగ కషాయంబులును తైలలేహ్యఘృతచూర్ణంబులును, నస్యధూపలేపిత భిషజ్యక్రమంబులెఱింగి చేయఁవలయుంగావున రోగంబుల నామంబులెఱింగించి పిదపనిదానంబు వివరించెదనది యెట్టిదనిన.

End :

తే. పరగఁజిల్లి చెట్టుబంకయు గేలకి, పాడియు వేడి నీళ్లపోసి త్రాగ
హిక్క తెల్లమాను గ్రక్కున శౌరియంగ, సర్ధరాత్రి ధైర్యమహిత శౌర్య॥

క. దండమయా రఘునందన, దండమయా ఘోరవీరదానవహరణా
దండమయా సీతాపతి, దండమయా రామభద్ర దశరథతనయా॥

గ్రంథాంతమందీవ్రాఁతగలదు :—

" సర్వధారి సం॥ నిజ ఆషాఢ బ ౮ సోమవారం మాజేటి సర్వేశలింగం. స్వహస్తలిఖితము. పులిచేరిలో వ్రాసినది."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు గలవు.

నవనాథసిద్ధులు రచించిన సిద్ధక్రియలననుసరించి యీ గ్రంథము రచింపఁబడెనట. ఇర్లపాటి పేరయ దీనికిఁ గర్త. ఈ గ్రంథము భద్రాద్రిరామాంకితము. విశేషములకు దాహృత గ్రంథభాగములఁ గాంచునది.

No. 2469. వైద్యసారము.

VAIDYASĀRAMU.

Substance, paper. Size, 7¾ × 6¼ inches. Pages, 7. Lines, 28 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 16*b*. The other works herein are 1*a*, Śataślōki, 20*a*, Śikhinarasimha Śatakamu.

Incomplete.

This appears to be a Telugu version of the Sanskrit work. The portion contained in this deals with finding out the nature of the disease from the characteristics, etc., of messenger who brings the news of illness. The author is Aruṇācalapaṇḍita also known as Rāmacandra.

Beginning :

దూతప్రశ్నలు.

క. శ్రీమదపీతకుచాంబా, వామశరీరార్ధమిచ్చు వరదసదానీ
ప్రేమయుకరుణాపాంగ, సోమకుముదయ చేయుమాకు శోణగిరీశా॥

క. వరరామచంద్రనందనుఁ, డరుణాచలపండితాఖ్యుఁడనఁ ధరిత్రిన్
వరవైద్యశాస్త్రసారము విరచించెద పద్యఘాటివిబుధులు మెచ్చన్॥

* * * * *

క. వినిపింతుదూతలక్షణ, మును తేటగవైద్యవరులు మోదముజెందన్
జనులకు సాధ్యమసాధ్యము, కనుపించును మొదటదానికనుఁగొనవలయున్॥

సీ. వైద్యసందర్శనావసరమాడెడు వేళ, శుభముగాఁగొలువుకూర్చున్న వేళ
కరపద్మములుమోము కాళ్లుకడిగెడు వేళ, పుష్పగంధాదులు పూయు వేళ
ముదముతో వైద్యునిముందరకరుదెంచి, వక్కలాకులు తట్టువద్దనుంచి

. . . .

మనకు ధన్వంత్రి యితఁడంచు మనసునుంచి చెప్పవలెనయ్య తద్రోగిచేష్టలపుడు
మూలిపై వ్రాలివచ్చు తద్రోగవిభుఁడు, సకలమర్యాద వీక్షించి జడియునపుడు॥

End :

నక్షత్రగండ దినంబులు.

* * * * *

సీ. రంజిల్లునటుయనూరాధ తొమ్మిదిచాళ్లు, శరసంఖ్య రవిసంఖ్య జ్యేష్ఠకును
ఒనరుమూలకు నిరువదొక్కఁడైనవిధైన

. . . .

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులు చాలగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు మాత విషయములు మాత్రము చెప్పఁబడినవి. ఇదిమాతాధ్యాయమను సంస్కృతగ్రంథమునకు తెలుఁగు సేతయయియుండును. దీనికిఁగర్త యరుణాచలపండితుఁడు. ఈతని పేరు రామచంద్రుడు. ఈ గ్రంథము అరుణాచలము (తిరువణ్ణామలై) నవెలసిన అపీతకుచాంబా శోణగిరీశుల కంకితమీఁబడినది.

ఇందలి గ్రంథాంతరములు—1 a శతశ్లోకి. 20 a శిఖినరసింహ శతకము.

No. 2470. వైద్యసారము.

VAIDYASĀRAMU.

Substance, palm-leaf. Size, $17\frac{3}{8} \times 1\frac{5}{8}$ inches. Pages, 103. Lines, 6 or 7 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as that described under D. No. 2468.

This contains several different readings.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతతిన్ననిది. తప్పులు చాలఁగలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వవర్ణితమే కాని యిందుఁజాలఁ బాఠభేదములు గలవు. ఇందలి పాఠములే కొంత మేలైనవి. గ్రంథాంతమున రెండు పుటలలో నశ్వశాస్త్రమందలి పద్యములు గలవు.

No. 2471. వైద్యసారము.

VAIDYASĀRAMU.

Substance, paper. Size, $9\frac{3}{8} \times 6\frac{1}{2}$ inches. Pages, 22. Lines, 28 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 220*a* of the Ms. described under Sanskrit D. No. 13110.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాతచిన్నదిది. తప్పులున్నవి. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.
పూర్వమువోలె.
ఇందలి గ్రంథాంతరములను సంస్కృతము డి. నెం 13110 రున జూచునది.

No. 2472. వైద్యహాస్యము.

VAIDYAHĀSYAMU.

Substance, palm-leaf. Size, $12\frac{3}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 20. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good, but not free from mistakes.

Incomplete.

A satire which ridicules certain prescriptions.

Beginning :

క. మగవానికెడమహస్తము మగువకు కుడిచెయ్యి నాడిమర్మము తెలుఁగన్
దగురోగనిర్ణయంబున, వగవంబని, లేదు యెంతవారికినైనన్॥

క. వాతంబధికంబైనను, నూతంగలనీరు దెచ్చి నూరుఘటంబుల్
సాతతముగజలమార్చిన, వాతంబులు గొట్టు దొడ్డవార్తలు బుట్టున్.

*   *   *   *   *

గీ. అర్థసేరు సీసమురంగఁ దెప్పించి, కరిగెలోను చమురు కాఁగఁబోసి
చెముడువాని బిలిచి చెవులోను బోసితే, గూబగాలి చెముడు గుదురుచుండు.

*   *   *   *   *

గీ. విష్ణుక్రాంతఁదెచ్చి విడునకముమ్మాయు, తైలంబులోఁగవ్రతావె నేసి
పైత్యరోగంబులు ప్రభవించుచెప్పుడు, వాంతులుడుగు దేహభ్రాంతులుడుగు॥

సీ. దాహంబునకు బంటు దాడిమామిడికాయ, మేహంబునకుబంటు మిరపకాయ
వాతంబునకుబంటు లేతగుమ్మడికాయ, శ్లేష్మంబునకుబంటు చిక్కుడుకాయ
పైత్యంబునకు బంటు పచ్చిబొబ్బరికాయ, శైత్యంబునకు బంటు చింతకాయ
రోగంబునకుబంటు తీగెబచ్చలికాయ, యారోగ్యములకెల్ల నరటికాయ

గీ. శ్వాసలకుబంటు పందిరి దోసకాయ, కండతీటకు బంటుదూలగొండికాయ
జిహ్వారోగంబులకు బంటుచెమ్మకాయ, విషములకు బంటుతొలకరి ముషిణికాయ.

*   *   *   *   *

గీ. పాటిమన్ను దెచ్చిపదిలంబుగాదాల్చి, పసరులన్నిగల్పి రసమునిల్పి
ఘటములందు నూరుపుటముల వేయింప, లోహమండూరమున లేహమగును ?

*   *   *   *   *

గీ. పాతయిటుకదెచ్చి బాగుగానూరించి, తైలంబుతోటి మర్దనయొనర్చి
గుప్పెలోనబెట్టి కుతకుతనుడికింప, మందులందు ముందు సిందురంబు.

క. నడిగల వాతజ్వరమును, నిడిగల పకగడ్డ పారనేటుగకాల్చన్
కడుపుపయి నేడువాతలు, తడపకను బెట్టినపుడెవబ్బరలుడుగున్ ?

End :

సీ. వస్తంచి వెప్పెద చూర్ణంబులన్నియు, నిర్ణయంబుగ శాస్త్రరీతిఁదెలియ
ధరణిపై ప్రఖ్యాతి తాళీసచూర్ణంబు, స్ఫురితమాహాయపచ చూర్ణములును ?

తరువాతఁజెప్పెద వరుస తవక్షీరి, చూర్ణంబు కార్పాస చూర్ణములను
వెల్లివెలసిన వజ్రవల్లి చూర్ణంబును, మొల్లమైనట్టి యా తెల్లతెగడ
గీ. మొదలుగాగల చూర్ణాలకుదురుసరిచి, యుండునెప్పుడు తండోపతండములను
ఘనులకొకవేళ నక్కరగలిగె నేని, కలవు ఔషధములు పెక్కు క్రమముతోడ.

(వి-వి.)—

అసమగ్రము. ప్రాంతమంచిదే. తప్పులు గలవు శైథిల్య గ్రంథపాతములు లేవు.
వైద్యపరిహాసములగు పద్యములిందు గలవు.

No. 2473. శతశ్లోకి.

ŚATAŚLŌKI.

Substance, paper. Size, $7\frac{3}{4} \times 6\frac{1}{3}$ inches. Pages, 32. Lines, 25 to 27 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a* of the Ms. described under No. 2469.

Complete.

This is a Telugu rendering of the Sanskrit work. It is dedicated to Pungavalli Tāyār of Pañcakṛṣṇapura. The name of the author is not known.

Beginning :

క. శ్రీరామానుజపదపద్మారాధన నిరతచరితుఁడా చార్యకృపన్
పేరుగల శతశ్లోకము, తీరుగఁదెనిగించువాడుఁదెలివికొలందిన్

* * * *

సన్యాసరోగహరం—

మ. తలఁగోకించుట గోళ్లనూది మొనలన్ దాకించుటల్ నస్యమున్
కలికంబున్ పొగవేసి తుమ్మెడఁ చేఁగర్పించి కర్ణంబులో
సిలవెల్లుల్లియు సైంధవాది ఫలమిర్యాల్ శొంఠి పిప్పళ్లతో
ఁలు సన్యాసపురోగ గర్వమణగున్ భావింప పద్మావతీ.

* * * *

అండవృద్ధిహారం.—

ఉత్సాహము—

బోడతరంబు నూనె ఆముదంబు బుడ్డకాకరన్
గడలు చిత్రమూలకంబు గలిజేరాకు వజయునన్
బడలుగచ్చ పప్పిందుప్పు పాపటంగు వెల్లులిన్
అడలునండవృద్ధి రోగమణఁచు చేకొనందియున్.

End :

సీ. బాహటశాస్త్రాన పారగుండగుముని, శతశ్లోకము నూరు జెప్పె మును ?
ఆనూరు శ్లోకంబులన్నిటి కన్నిగా, తెలుఁగున జనులకు తేటపడగ
వృత్త సీసగీత ఉత్సాహ దండక, కవిరాజ విరాజిత కందములను
మత్తకోకిలయను వృత్తాది రూపుల, పద్యములు రచించి పంచకృష్ణ
పురనివాసినియైన పుంగవల్లి తాయి, చరణయుగళముల సమర్పణంబు
జేసినాడనిదియు జగతియందా చంద్ర, తారకముగ రాజ తనయ[illegible]ను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొక విధముగనున్నది. తప్పులు చాలఁగలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు. లేవు.

ఇది సంస్కృత శతశ్లోకికి ఆంధ్రానువాదము. ఇది పంచకృష్ణపుర నివాసిని యగు పుంగవిల్లి రాయాారు కంకితము చేయఁబడినది. అనువాదకుఁడెవఁడో యెఱుఁగరాదు.

గ్రంథాంతమునఁ నీ క్రింది వ్రాఁత గలదు :—

"విరోధి సం॥ చైత్ర. బ ౧ ఆదివారం రోజున యీ శతశ్లోకాలు తెనుగు పద్యాలు సూరున్ను. వ్రాసిని."

ఇందలి గ్రంథాంతరములను. డి. నెం 2469 రున జూచునది.

No. 2474. శాలిహోత్రీయము.

SĀLIHŌTRĪYAMU.

Substance, paper. Size, $10\frac{1}{4} \times 7\frac{1}{2}$ inches. Pages, 25. Lines, 16 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 111*b* of the Ms. described under D. No. 1655.

Incomplete.

This contains portions from Śālihōtrīyamu by Nāraya and Hayalakṣaṇavilāsa by Manumañcibhaṭṭu.

Beginning :

క. శ్రీరమణీ ముఖపద్మ, స్మేరస్మిత మధుర పాను సేవాసి పునః
చారుభ్రమర విహార, స్ఫారుఁడు కృతి పతికి నిత్య సంపదలొసఁగున్.

క. చతురముగ నొనరనాలుగు, వితతముగా నశ్వములకు వెలసిన ధ్రువకముల్
మతిఁదలఁప వినుము మేలా............భువనములకఁ బట్టముగట్టన్.

* * * *

క. కాకస్వరంబు గార్దభ, సూకరభేదాదులయిన సుజనుఁడు గలుగన్
ప్రాకటముగ శ్వభేదము, గోకర్ణుఁడ తెలిసి వానిఁగొను మశ్వంబున్

* * * *

క. దశకంబు లశ్వపతికిని శశినిభ యొడలయ్యె నేని జనుఁ వర్జింపన్
వసు భేశు లెక్క నొల్లరు, అశుభంబని హీనమతులు నరిబలభేదీ.

(ఇటుమీద హయలక్షణ విలాసపద్యములు కలవు.)

వ. మఱియు అశ్వప్రశంసయు నానార్థ లక్షణంబును నక్షత్రక్షేత్ర విభాగంబును వయోలక్షణంబును, గ్రంథలక్షణంబును పుండ్ర లక్షణంబును ఛాయాలక్షణంబును గవీశ్వర లక్షణంబును, జికిత్సయు కవికవ గోప్రాకారంబును క్రమంబునఁ జెప్పెద మఱియు నశ్వప్రశంస యెట్టిదనిన?

End :

క. మానానూన స్వాంతా, మానవతీ మాన హంసమాన జయంతా
మానితజయ రేవంతా, నానావిధహయ కళాధి నరవేదాంతా.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

నారయరచితమగు శాలిహోత్రీయమును మనుమంచిభట్టు ప్రణీతమగు హయలక్షణ విలాసము నిందుఁగొంతకొంత కలసియున్నవి.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1655 రున జూచునది.

No. 2475. సహదేవపశుశాస్త్రము.

SAHADĒVAPAŚUŚĀSTRAMU.

Substance, palm-leaf. Size, $13\frac{1}{2} \times 1\frac{1}{8}$ inches. Pages, 17. Lines, 6 to 7 on a page. Character, good. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 1*a* of the Ms. described under D. No. 2419.

Complete.

Same work as that described under R. No. 248.

Beginning :

క. శ్రీయును కీర్తియు నిత్యం, బాయంబున గలుగు పుణ్యపురుడగు నీన్
జాయంగలవడు (?) నీకృతి, పాయక చదివినను విన్నభానము గొన్నన్.

* * * *

End :

నరసుతకీర్తి పాలకుడు నారయమంత్రి తెనుంగు నేసెనీ
సురభుల కిష్టవైద్యమును సొంపెసలారగ నెల్లదిక్కులన్
బరగుచునిలన్ సుధాకరుడు భానుడు మేరువు సాగరంబులున్
ధరణియు పర్వతంబులును తారకలుంగల యంత కాలమున్.

(వి-వి.)—

సమగ్రము. వ్రాతమంచిది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథ పాతములు లేవు.
ఇది ఆర్ నెం 248 రున వర్ణితమయిన గ్రంథము వంటిదే.
గ్రంథాంతమున నీక్రిందిది వ్రాతగలదు.
"కాళయుక్తినామ సంవత్సర చైత్రశుద్ధ ౧౫ శనివారాన పశువైద్యం సహదేవుకృతం వ్రాస్తిని."
ఇందలి గ్రంథాంతరము—10 a ఔషధయోగములు

No. 2476. సహదేవపశుశాస్త్రము.

SAHADĒVAPAŚUŚĀSTRAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 4. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 20*a* of the Ms. described under D. No. 1624.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాతమంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.
పూర్వముపోలె.
ఇందలి గ్రంథాంతరమును డి నెం 1624 రున జూచునది.

No. 2477. సహదేవపశుశాస్త్రము.

SAHADĒVAPAŚUŚĀSTRAMU.

Substance, palm-leaf. Size, $13\frac{5}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 34. Lines, 5 on a page. Character Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాతమంచిదే. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు.
పూర్వముపోలె.

No. 2478. సహదేవ పశుశాస్త్రము.

SAHADĒVAPAŚUŚĀSTRAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{8} \times 1\frac{1}{2}$ inches. Pages, 18. Lines, 5 to 8 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 151 of the Ms. described under D. No. 2433.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.
పూర్వమువలె.
ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2433 రున జూచునది.

No. 2479. హయలక్షణ విలాసము.

HAYALAKṢAṆAVILĀSAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{2} \times 1\frac{1}{2}$ inches. Pages, 28. Lines, 8 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a* of the Ms. described under No. 2400.

Incomplete.

Similar to the work described under R. No. 105. There are five chapters in this work. But they are all incomplete and the stanzas are not written in proper order.

Beginning :

క. శ్రీరమణీముఖ పద్మ, స్మేరస్మిత మధురహాస సేవానిపుణో
దార భ్రమర విహార స్ఫారుండగు కృతిపతికి నిత్యసంపదలొసగున్.

చ. అనఘుండు శాలిహోత్రుడు హయంబులకున్నను జెప్పినట్టి య
య్యనుపమ లక్షణంబులు వయఃపరిమాణము రోమజంబులున్
తెనుంగున నెల్లవారలకు తేటపడన్ రచియింతు సత్కృతుల్
వినికొనియాడగా సుగుణవిశ్రుతకన్నయ మేదినీశ్వరా.

* * * * *

[illegible]. లాలిత పుష్పగంధములు లావగు భోజనగంధ వస్తుశ
శ్యాలము నగ్రపూజితురగంబులకిచ్చి త్రిసంధ్యలం గరా
స్ఫాలన చేసినం దలచు ఖండనఘాతములం జారులక్షిద
న్నేలినవానికిత్తునని యొప్పుడు జిత్తమునం దురంగముల్.

End :

గీ. శుక్తియొనగొండె సుడియొక్కనొండెను, కంఠతలమునందు గానబడిన
అత్తురంగరత్న మత్యుత్తమము దాని, నెక్కువాడు రిపుల గ్రొక్కువాడు.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతము చాలగలవు.
ఇది ఆర్. నెం 105 రున వర్ణితమయిన గ్రంథముంబోలినదే.

ఇందాశ్వాసము లైదును క్రమమున వ్రాయబడలేదు. ఏయాశ్వాసమును సమగ్రముగాలేదు. పరస్పరాశ్వాసపద్యములు సంకీర్ణములై సందర్భశూన్యములుగను ననన్వితములుగను వ్రాయఁబడినవి పంచమాశ్వాసము తుద ప్రథమాశ్వాసము పద్యములు కొన్ని గానవచ్చి గ్రంథము సమాప్తినందుచున్నది.

ఇందలి గ్రంథాంతరమును డి. నెం 2400 రున జూచునది.

No. 2480. హయలక్షణవిలాసము.

HAYALAKṢAṆAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 16¾ × 1¼ inches. Pages, 48. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Similar to the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతయొక తరబడిగానున్నది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు గలవు. ఇది డి. నెం 2479 రున పరీక్షితమయిన దానింబోలినదే.

No. 2481. హయలక్షణవిలాసము.

HAYALAKṢAṆAVILĀSAMU.

Substance, paper. Size, 13¾ × 8 inches. Pages, 61. Lines, 28 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Begins on fol. 105 of the Ms. described under D. No. 532.

Complete.

On the treatment of horses as explained in different works, on the same subject, such as Aśvaśāstra of Manumañcibhaṭṭu, Śālihōtrīya, etc.

Beginning :

క. శ్రీరామం లక్ష్మీనుతపద్మ? స్మేరస్మిత ముఖరసాను సేవాశిఖిగా
దారభ్రమరవిహార, స్ఫారుఁడు కృతిపతికి నిత్య సంపదలొసఁగున్.

* * * * *

End :

.... ఇన్నివిధాలకషాయాలున్న ఋషిప్రోక్తాలు—కళ్యాణకారికలోని గ్రంథం—

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు చాలఁగలవు.

అశ్వవైద్యమునకు సంబంధించినవి, అనేకౌషధయోగములుగలవు. మనుమంచిభట్టునశ్వశాస్త్రములోనివి, గన్నభూపాలుని కంకితముగు శాలిహోత్రీయములోనివి, ఇంకనితరమయిన గ్రంథభాగము లిందుగలవు.

ఇందలి గ్రంథాంతరమును డి. నెం 532 రున జూచునది.

AGENTS FOR THE SALE OF MADRAS GOVERNMENT PUBLICATIONS

IN INDIA

BANWARI LAL JAIN, 1719, Motikarta, Agra.
CHANDRAKANT CHIMANLAL VARA, Booksellers, Ahmedabad.
M. G. BAKSHI, Akola.
KITABISTAN, Publishers, Allahabad.
NEW BOOK COMPANY, Booksellers, etc., "Kitab Mahal," 188-90, Hornby Road, Bombay.
D. B. TARAPOREVALA SONS & CO., Bombay.
THACKER & CO. (LTD.), Bombay.
N. S. WAGLE, Circulating Agent and Bookseller, 6, Tribhuvan Road, Girgaon. Bombay.
THE BOOK COMPANY, Calcutta.
BUTTERWORTH & CO. (LTD.), 6, Hastings Street, Calcutta.
R. CAMBRAY & CO., Calcutta.
LAW BOOK SOCIETY, Publishers and Printers, 65/3, Harrson Road, Calcutta.
THACKER, SPINK & CO., 3, Esplanade East, Calcutta.
K. KRISHNA AYYAR BROTHERS, Booksellers, Publishers, etc., The Round, Trichur (Cochin State).
The Manager, THE HYDERABAD BOOK DEPOT, Hyderabad (Deccan).
The Secretary, OSMANIA UNIVERSITY STUDENTS' CO-OPERATIVE BOOK DEPOT, Lallaguda P.O., Hyderabad (Deccan).
SOUTHERN INDIAN AGRICULTURAL STORES, Jullundur.
The Director, "THE FRENCH INDIA GAZETTE," Karaikal.
M. R. APPADURAI, Bookseller, 57-A, Anderson Street, Esplanade, Madras.
THE CHRISTIAN LITERATURE SOCIETY FOR INDIA, Post Box No. 501, Park Town, Madras.
CITY BOOK COMPANY, Post Box No. 283, Madras.
C. COOMARASWAMI NAYUDU AND SONS, 27 and 35, Chinnathambi Street, Madras.
HIGGINBOTHAMS (LTD.), Mount Road, Madras.
THE SWADESAMITRAN, LTD., Mount Road, Madras.
MACMILLAN & CO., LTD., Mount Road, Madras.
G. A. NATESAN & CO., Madras.
V. RAMASWAMI SASTRULU & SONS, 292, Esplanade, Madras.
P. VARADACHARI & CO., Booksellers, 8, Lingha Chetti Street, Madras.
Agent, THE SOUTH INDIA SAIVA-SIDDHANTA WORKS PUBLISHING SOCIETY, LTD., 6, Coral Merchant Street, Madras.
VENKATRAMA & CO., Educational Publishers and Booksellers, Esplanade, George-town, Madras.
THE LITTLE FLOWER COMPANY, Educational Publishers and Booksellers, 56, Thambu Chetti Street, Georgetown, Madras, E.
V. PERUMAL CHETTI & SONS, 5, Stringers Street, Georgetown, Madras.
MOHAMED ALI HUSAIN, Educational Publsher and Proprietor, "Madina Press," Triplicane P.O., Madras.
T. KANAKAYYA, Retired Police Officer and Press Correspondent, Buckinghampet, Bezwada (Madras).
THE DECCAN PUBLISHING HOUSE, Huzur Road, Calicut (Madras).
The NATIONAL BOOKSTALL, Cannanore (Madras).
THE EDUCATIONAL SUPPLIES CO., 142-A, Ponnurangam Street, R.S. Puram, Coimbatore (Madras).
Secretary, RAJAJI STATIONERY DEPOT, Devakottai (Madras).
SRINIVAS & CO., Town High School Road, Kumbakonam, Madras.
E. M. GOPALAKRISHNA KONE, Pudumantapam, Madura (Madras).
K. BHOJA RAO & CO., Booksellers, Kodialbail, Mangalore (Madras).
M. SESHACHALAM & CO., Proprietors, The Hindu Press, Masulipatam (Madras).
B. VENKATARAMAN, Correspondent, Permanent Fund Buildings, Neela South Street, Negapatam (Madras).
D. SRI KRISHNAMURTI, Editor of "Grama Paripalana," Ongole (Madras).
THE HINDUSTAN PUBLISHING CO., LTD., Rajahmundry (Madras).
THE MODERN STORES, Salem (Madras).
The Proprietor, THE HOUSE OF KNOWLEDGE, Booksellers and Publishers, Palli-agraharam P.O., Tanjore (Madras).
SIVAGAMI PUBLISHING HOUSE, Booksellers and Publishers, Srivaikuntam, Tirunelveli (Madras).
S. KRISHNASWAMI & CO., Teppakulam Post, Tiruchirappalli Fort (Madras).
L. VAIDYANATHA AYYAR, Law Bookseller, Teppakulam P.O., Tiruchirappalli (Madras).
V. S. VASAN & BROS., Booksellers, and Stationers, Tirunelveli (Madras).
A. VENKATASUBBAN, Law Bookseller, Vellore (Madras).
BHAWNANI & SONS, Booksellers, etc., Connaught Place, New Delhi.
The Manager, THE INTERNATIONAL BOOK SERVICE, Booksellers, Publishers, News Agents and Stationers, Poona 4.
P. N. SWAMINATHA SIVAN & CO., Commission Agents, Booksellers, etc., Pudukkottai State. (Branches also at Karaikudi, Devakottai and Tiruchirappalli.)
The Proprietor, THE PUNJAB SANSKRIT BOOK DEPOT, Saidmitha Street, Lahore (Punjab).
MOHANLAL DOSSABHAI SHAH, Books Agent, etc., Rajkot.
B. S. MATHUR & CO., Chattur Vilas, Paota Civil Lines, Jodhpur (Rajputana).
THE BOOKLOVERS' RESORT, Booksellers and News Agents, Taikad, Trivandrum.

NOTICE.

Official publications may be obtained in the United Kingdom either direct from the office of the High Commissioner for India, India House, Aldwych, London, W.C. 2, or through any bookseller.